


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18+24+40 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 6.00 | సంపుటి: 10 సంచిక: 150

ఆదివారం 20-8-2017

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | CHENNAI | DELHI | BANGALORE | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

SUNDAY Special



మామయ్యకు ప్రామిస్

- ఫ్యామిలీలో



నేడు లంకతో తొలి వన్డే

- స్పోర్ట్స్‌లో



శనివారం ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా ఖతౌలి వద్ద ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో ధ్వంసమైన బోగీలు

పట్టాలు తప్పిన ఉత్కళ్

యూపీలోని ముజఫర్‌నగర్ వద్ద ఘోర రైలు ప్రమాదం

23 మంది దుర్మరణం.. 60 మందికి పైగా గాయాలు

- పూరీ నుంచి హరిద్వార్ వెళ్తుండగా ఖతౌలి వద్ద పట్టాలు తప్పిన 14 బోగీలు
- శనివారం సాయంత్రం 5.45 గంటల సమయంలో దుర్ఘటన
- రైల్వే ట్రాక్ పక్కనే ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లిన ఓ బోగీ
- కొనసాగుతున్న సహాయక చర్యలు.. విచారణకు ఆదేశించిన రైల్వే శాఖ
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ, సోనియాగాంధీ, యూపీ సీఎం తదితరులు
- ప్రమాదానికి మానవతప్పిదమే కారణమన్న ఉత్తరప్రదేశ్ సర్కారు
- లైను మరమ్మతుల సంగతి డ్రైవర్‌కు సూచించకపోవడం వల్లేనని అనుమానం

11లో

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్ పురస్కారం



- 2017కుగాను ఎంపిక చేసిన భారత ఆహార, వ్యవసాయ మండలి
- వ్యవసాయదారుల జీవితాల్లో మార్పునకు కృషి చేస్తున్నందుకే..
- ఎం.ఎస్. స్వామినాథన్ ఆధ్వర్యంలోని కమిటీ సిఫారసుతో ఎంపిక
- సెప్టెంబర్ 5న ఢిల్లీలో పురస్కార ప్రదానం
- ముఖ్యమంత్రికి గవర్నర్, మంత్రుల అభినందన

- 6లో

జోరుగా వానలు

- పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు.. పొంగుతున్న వాగులు, వంకలు
- ఏటూరు నాగారంలో అత్యధికంగా 9 సెం.మీ.
- రానున్న 4 రోజులూ వర్షాలు: వాతావరణ శాఖ

- వివరాలు 2లో

పారిశ్రామికాభివృద్ధిలో మనమే నంబర్ వన్

- హైదరాబాద్‌లో శరవేగంగా ఏరోస్పేస్ రంగం అభివృద్ధి: కేటీఆర్
- ఆదిబట్ల–నాదర్‌గుల్ పారిశ్రామికవాడలో 'న్యూకాన్' యూనిట్ ప్రారంభం

- వివరాలు 5లో

నేడు హైదరాబాద్ మారథాన్

- పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభం.. బాలయోగి స్టేడియం వద్ద ముగింపు
- 20 వేల మందికి పైగా రన్నర్స్ పాల్గొనే అవకాశం
- ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

- వివరాలు 18లో

షట్లర్స్ ఫ్యాక్టరీ..

- చాంపియన్ల కార్ఖానా.. పుల్లెల గోపీచంద్ అకాడమీ
- అన్ని స్థాయిల్లో విజేతలుగా నిలుస్తున్న ఆటగాళ్ల

- ఫోకస్ (10)లో

ఊక్లా రూపొందించిన 122 దేశాల స్పీడ్‌టెస్ట్ సూచీ ప్రకారం, అత్యంత వేగవంతమైన మొబైల్ ఇంటర్‌నెట్ ఉన్న దేశం నార్వే. తర్వాతి స్థానాల్లో



నెదర్లాండ్స్, హంగేరీ ఉన్నాయి. ఇండియా స్థానం 112.

వీడు గొప్ప ఆటగాడ్రా 'బుజ్జి'



బాల్యంలో మనలో చాలామంది దాగుడు మూతల ఆట ఆడే ఉంటాం. ఎవరికీ దొరక్కుండా ఆటలో మనమే గెలవాలని భలే గమ్మత్తయిన ప్రదేశాలను ఎంచుకుని మరీ దాక్కునే వాళ్లం.. అయినా చివరికి ఎలాగోలా దొరికిపోయే వాళ్లం. అయితే ఉక్రెయిన్‌లోని ఏడేళ్ల బుజ్జిగాడు ఓ రోజు దాగుడుమూతలు ఆట ఆడుతున్నాడు. ఎవరూ ఊహించలేని, ఎవరికీ కనబడని ప్రదేశంలో దాక్కొని తానే గెలవాలని అనుకున్నాడు. దాక్కునే చోటు కోసం చూస్తుండగా పక్కనే ఉన్న వాషింగ్ మెషీన్ బుడతడి కంటికి కనబడింది. ఇదేదో బాగుందే ఎవరికీ కనబడకుండా ఉండొచ్చని వెంటనే దానిలోకి దూరేశాడు. దానిలో దాక్కున్న కొద్దిసేపు బాగానే ఉన్నా.. ఆ తర్వాతే అర్థమైంది మనోడికి ఈ ప్రదేశం ఏదో తేడాగా ఉందే అని. తక్షణమే దానిలోంచి బయట పడాలని ఎంత ప్రయత్నించినా కుదరకపోవడంతో పెద్దగా అరవడం మొదలు పెట్టాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు బయటకు తీసేందుకు ప్రయత్నించినా వారి వల్ల కాలేదు. ఎమర్జెన్సీ సర్వీస్‌కి ఫోన్ చేయగా.. నలుగురు పోలీసులు వచ్చి పిల్లాడిని బయటకు తీసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఇక్కడే వారికి ఒక ఐడియా వచ్చింది. వెంటనే సన్‌ఫ్లవర్ నూనెను వాషింగ్ మెషీన్‌లో గుమ్మరించారు. నూనె బాలుడి శరీరానికి అంటుకోవడంతో కాసేపటికి తనంతట తానే బయటకు జారిపడ్డాడు. దీంతో బాలుడి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

భారత్‌లో విదేశీ పర్యాటకం

జులై 2017

వచ్చిన పర్యాటకులు (జులై): 2015 – 6.28; 2016 – 7.34 (▲16.9%); 2017 – 7.88 (▲7.4%)

ఈ దేశాల నుంచి అత్యధిక పర్యాటకులు	
బంగ్లాదేశ్	20.12%
అమెరికా	16.26%
బ్రిటన్	10.88%
ఫ్రాన్స్	3.01%
మలేసియా	2.81%
కెనడా	2.66%
శ్రీలంక	2.56%
చైనా	2.32%
ఒమన్	2.27%
జర్మనీ	2.21%

టాప్-10 సందర్శక మార్గాలు	
ఢిల్లీ విమానాశ్రయం	25.95%
ముంబై విమానాశ్రయం	16.63%
హరిదాస్‌పూర్ ల్యాండ్ చెక్‌పోస్టు	10.92%
చెన్నై విమానాశ్రయం	9.09%
బెంగళూరు విమానాశ్రయం	6.78%
కొచ్చిన్ విమానాశ్రయం	5.39%
శంషాబాద్ విమానాశ్రయం	5.07%
కోల్‌కతా విమానాశ్రయం	4.23%
గేడ్ రైల్ ల్యాండ్ చెక్‌పోస్టు	2.78%
త్రివేండ్రం విమానాశ్రయం	1.81%

ఈ-వీసాపై వస్తున్న పర్యాటకులు

వచ్చిన పర్యాటకులు: 2016 – 0.68; 2017 – 1.19 (▲75%)

ఈ దేశాల నుంచి అత్యధిక పర్యాటకులు	
బ్రిటన్	12.9%
అమెరికా	12.0%
యూఏఈ	7.2%
ఫ్రాన్స్	6.4%
ఒమన్	6.1%
చైనా	5.4%
స్పెయిన్	4.3%
దక్షిణ కొరియా	3.9%
జర్మనీ	3.1%
ఆస్ట్రేలియా	3.1%

టాప్-10 సందర్శక మార్గాలు	
ఢిల్లీ విమానాశ్రయం	41.0%
ముంబై విమానాశ్రయం	20.6%
చెన్నై విమానాశ్రయం	9.5%
బెంగళూరు విమానాశ్రయం	7.8%
కొచ్చిన్ విమానాశ్రయం	6.6%
శంషాబాద్ విమానాశ్రయం	5.1%
కోల్‌కతా విమానాశ్రయం	2.2%
అహ్మదాబాద్	1.4%
త్రివేండ్రం విమానాశ్రయం	1.4%
కాలికట్ విమానాశ్రయం	1.2%



నెలాఖరులోగా ఈఓడీబీ సంస్కరణలు పూర్తి చేయాలి

ప్రభుత్వ శాఖలకు సీఎస్ ఎస్పీ సింగ్ ఆదేశం



సాక్షి, హైదరాబాద్: ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (ఈఓడీబీ) సంస్కరణల లక్ష్యాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అన్ని ప్రభుత్వ శాఖలను ఆదేశించారు. కేంద్ర పరిశ్రమల శాఖ నిర్దేశించిన 372 సంస్కరణల్లో ఇప్పటికే 315 సంస్కరణలను అమల్లోకి తెచ్చామని, మిగిలిన 57 సంస్కరణలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈఓడీబీ సంస్కరణల పురోగతిపై శనివారం ఆయన అన్ని శాఖల అధిపతులతో సమీక్ష జరిపారు. 78 సంస్కరణల అమలు తీరుపై కేంద్రం మార్గదర్శకాలను పంపిందని, వీటి ఆధారంగా పరిశ్రమల నుంచి సమాచారం తెప్పించుకుని విశ్లేషించనుందని తెలిపారు. సంస్కరణల ద్వారా అమల్లోకి తెచ్చిన ఆన్‌లైన్ సేవలు, ఇతర సదుపాయాల వినియోగంపై పరిశ్రమలకు సరైన అవగాహన కల్పించాలని ప్రభుత్వ శాఖలను ఆదేశించారు. రెవెన్యూ, న్యాయ శాఖకు సంబంధించిన సంస్కరణల అమలు క్లిష్టమైన అంశాలని, వీటిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు.

సచివాలయానికి సీఐ పదోన్నతుల రగడ

సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో తమకు పదోన్నతుల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, బంగారు తెలంగాణలోనైనా న్యాయం జరుగుతుందని ఆశ పడ్డ తమకు నిరాశే ఎదురవుతోందని 1989–91 బ్యాచ్ సీఐ (సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు)లు వాపోయారు. శనివారం సచివాలయానికి ఆ బ్యాచ్ సీఐలు మూకుమ్మడిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ ఐదో జోన్‌లో డీఎస్పీలుగా పదోన్నతులు ఇవ్వాలని కోరారు. పదోన్నతుల ఫైలు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి వద్ద ఉండటంతో సాయంత్రం వరకు అక్కడే వేచిచూశారు. అనంతరం సీఐలతో హోంమంత్రి, రాజీవ్ త్రివేది, రాజీవ్ శర్మలు రాత్రి 7 గంటల వరకు చర్చలు జరిపారు. ఈ నెల 31లోపు ప్రమోషన్ల విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని, అప్పటి వరకు ఎలాంటి ఆలోచనలు చేయొద్దని వారు సూచించారు. దీని వల్ల ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు వస్తాయని సీఐలకు హామీ ఇవ్వడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాల కారణంగా రాయిగూడెం - పంచోత్కులపల్లి మధ్యలో తెగిన రోడ్డు



భద్రాద్రి జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న పెదవాగు

జోరుగా వానలు

పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

సాక్షి, హైదరాబాద్/నెట్‌వర్క్:

రాష్ట్రంలో అనేక చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం పలు జిల్లాలు తడిసిముద్దయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఏటూరు నాగారంలో అత్యధికంగా 9 సెం.మీ. వర్షం కురిసింది. ఖమ్మం, నిజామాబాద్, వరంగల్ రూరల్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాల్లో విస్తారంగా వానలు కురిశాయి. పలుచోట్ల వాగులు, వంకలు పొంగుతున్నాయి. పంట పొలాలు నీట మునిగాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న నాలుగు రోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని, ఆ తర్వాత మూడ్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

హైదరాబాద్‌లో మోస్తరుగా..

హైదరాబాద్‌లో శనివారం పలుచోట్ల మోస్తరు వర్షం పడింది. పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ఉప్పల్, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కోఠి, నాంపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ఖైరతాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. శనివారం రాత్రి వరకు పటాన్‌చెరు, బీహెచ్‌ఈఎల్ తదితర ప్రాంతాల్లో 1.68 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

నిండుకుండలా తాలిపేరు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడ్రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు చేరుతోంది. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 74 మీటర్లు కాగా శనివారం నాటికి 71.70 మీటర్లకు చేరుకుంది. అధికారులు 11 గేట్లను (12 అడుగుల మేర) ఎత్తి 42,150 క్యూసెక్కుల చొప్పున వరద నీటిని దిగువకు వదులుతున్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా శనివారం నాటికి 406.20 అడుగులకు చేరింది. చర్ల, అశ్వారావుపేట, పాల్వంచ తదితర మండలాల్లో వాగులు పొంగిపొర్లాయి. 30 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దుమ్ముగూడెం మండలం పర్ణశాలలో సీతమ్మవారి విగ్రహం నీట మునిగింది. ఖమ్మంతోపాటు సత్తుపల్లి, పాలేరు, మధిర నియోజకవర్గాల్లో జోరువాన కురిసింది. సత్తుపల్లి నియోజకవర్గంలోని బేతుపల్లి పెద్ద చెరువు అలుగు పారుతోంది. తామరచెరువు నిండి గాడిదలవాగు వద్ద వరద రోడ్డుపై ప్రవహించడంతో సత్తుపల్లి–కాకర్లపల్లి వైపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లోనూ మోస్తరు వర్షం కురిసింది. కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని దుర్గం గ్రామ పంచాయతీ పరిధిలో లొంకతండాకు చెందిన తేజావత్ దేవిసింగ్(35) వాగులో గల్లంతయ్యాడు. గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభించలేదు. నిజామాబాద్ జిల్లాలో జిల్లా వ్యాప్తంగా సుమారు 7 నుంచి 8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. జిల్లా కేంద్రంలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు మునిగాయి. రోడ్లు, రైల్వే స్టేషన్‌లో మోకాలెత్తు నీళ్లు నిలిచాయి. మంచిర్యాల జిల్లాలో పలు గనుల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. ఓసీపీలో చేరిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తోడేస్తున్నారు.



భూపాలపల్లి జిల్లాలో వర్షం కారణంగా కూలిపోయిన రామప్ప ఆలయం ప్రహరీ గోడ

ఎక్కడెంత వర్షపాతం?

గత 24 గంటల్లో కోయిడాలో 8 సెం.మీ., వెంకటాపురం, ముల్కలపల్లిలలో 6 సెంటీమీటర్లు, సత్తుపల్లి, గోవిందరావుపేట, వెంకటాపూర్, మణుగూరు, నల్లబెల్లిలలో 5 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. అశ్వారావుపేట, బోనకల్, పినపాక, బూర్గంపాడు, ములుగు, భూపాలపల్లి, భద్రాచలం, దుమ్ముగూడెం, కొణిజర్ల, ఖానాపూర్, తల్లాడల్లో 4 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. అశ్వాపురం, జూలూరుపాడు, మధిర, గుండాల, చంద్రుగొండ, బయ్యారం, కూసుమంచి తదితర ప్రాంతాల్లో 3 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది.

అయినా 15 శాతం లోటు

రాష్ట్రంలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నా అనేక ప్రాంతాల్లో లోటు వర్షపాతమే నమోదవుతోంది. జూన్ ఒకటో తేదీ నుంచి శనివారం వరకు రాష్ట్రంలో 513.9 మిల్లీమీటర్ల (ఎంఎం) వర్షం కురవాల్సి ఉండగా.. 434.8 ఎంఎంలే నమోదైంది. మొత్తంగా 15 శాతం లోటు వర్షపాతం రికార్డు అయింది. పాత జిల్లాల ప్రకారం చూస్తే ఆదిలాబాద్ జిల్లాలో 32, నిజామాబాద్‌లో 31, కరీంనగర్‌లో 22, మహబూబ్‌నగర్, మెదక్‌ల్లో 21, రంగారెడ్డిలో 18 శాతం చొప్పున లోటు వర్షపాతం నమోదైంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మెట్ట పంటలు మాత్రమే గట్టెక్కుతాయని అధికారులు చెబుతున్నారు.

వరంగల్, భూపాలపల్లిలో జోరుగా వర్షాలు

వరంగల్ రూరల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లోని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పంటపొలాలు నీట మునిగాయి. దుగ్గొండి మండలంలో ఏడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పరకాలలోని చలివాగు మత్తడి పోస్తోంది. నల్లబెల్లి మండలం కొండాపురంలో 15 ఇళ్లు కూలిపోయాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలంలోని రామప్ప దేవాలయం ప్రహరీ గోడ శనివారం కూలిపోయింది. మంగపేట మండలంలోని మల్లూరు వాగు ప్రాజెక్టు ఎడమ కాల్వకు గండి పడింది. గోవిందరావుపేట–పస్రా మధ్య ఒర్రె ఉధృతంగా ప్రవహించడంతో నాలుగు గంటలపాటు రాకపోకలు నిలిచాయి. ములుగు మండలం పంచోత్కులపల్లి– రాయినిగూడెం మధ్య బీటీరోడ్డు కొట్టుకుపోయింది. దీంతో 11 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం, గార్ల చెరువులు అలుగుపోస్తున్నాయి. పాకాల కాల్వ ఉధృతంగా ప్రవహిస్తోంది.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా
ఏడుగురు ఎంపిక



సాక్షి, హైదరాబాద్: 2016 సంవత్సరానికి గాను రాష్ట్రానికి చెందిన ఏడుగురు ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. శనివారం ఈ మేరకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ నుంచి రాష్ట్ర పాఠశాల విద్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి సమాచారం అందింది. ప్రాథమిక పాఠశాల నుంచి నలుగురు, ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు ఈ అవార్డుకు ఎంపిక అయ్యారు.

టీచర్	పాఠశాల	జిల్లా
వీ కిషన్	ఎంపీపీఎస్ పాత యల్లాపూర్	నిర్మల్
కుక్కముడి జనార్దన్	పీఎస్ శివన్నగూడ	నల్లగొండ
మంతటి నారాయణ	యూపీఎల్ పల్కపల్లి	నాగర్‌కర్నూల్
నానుగొండ విజయలక్ష్మి	ఎంపీపీఎస్ కులాస్‌పూర్	నిజామాబాద్
గుండేటి యోగేశ్వర్	జెడ్పీహెచ్‌ఎస్, మంచిర్యాల	మంచిర్యాల
కందుకూరి సురేందర్	జెడ్పీహెచ్‌ఎస్, జగిత్యాల	జగిత్యాల
పొట్ట రామారావు	జెడ్పీహెచ్‌ఎస్, ఏన్కూర్	ఖమ్మం

ఏసీఎస్‌వోలను డీసీఎస్‌వోలుగా
అప్‌గ్రేడ్ చేయాలి

సీవీ ఆనంద్‌కు టీజీవోల సంఘం విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: పౌరసరఫరాల శాఖలో ఏసీఎస్‌వోలుగా పనిచేస్తున్న అధికారులను డీసీఎస్‌వోలుగా అప్‌గ్రేడ్ చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం ఆ శాఖ కమిషనర్ సీవీ ఆనంద్‌కు విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం వద్ద సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న డిప్యూటీ తహసీల్దార్లకు పదోన్నతులు కల్పించాలని సంఘం కోరింది. కమిషనర్ సీవీ ఆనంద్‌కు కేంద్ర, తెలంగాణ ప్రభుత్వాల నుంచి పురస్కారాలు లభించిన నేపథ్యంలో శనివారం ఆయన్ను కలసిన టీజీవోల సంఘం నేతలు అభినందనలు తెలిపారు. అప్‌గ్రేడ్ అంశం పరిశీలనలో ఉందని కమిషనర్ వారికి వివరించారు. టీజీవో నగర అధ్యక్షుడు ఎంబీ కృష్ణయాదవ్, ఉపాధ్యక్షుడు ఎండీ అబ్దుల్ ఖదీర్, మరో ఆరుగురు ప్రతినిధులు ఆయన్ను కలసిన వారిలో ఉన్నారు.

రాజధానిలో బీసీ భవన్ ఏర్పాటు

జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్



హైదరాబాద్: రాష్ట్రంలో 50 శాతానికిపైగా ఉన్న బీసీల సంక్షేమం, అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించడానికిగాను హైదరాబాద్‌లో 10 ఎకరాల స్థలంలో బీసీ భవన్ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఇక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో బీసీలకు నిలువ నీడ కూడా లేదన్నారు. ఒక శాతం కూడా లేని బ్రాహ్మణులకు సీఎం కేసీఆర్ బ్రాహ్మణ సదన్ ప్రకటించారని, 3% ఉన్న రెడ్డి సామాజిక వర్గం కోసం 17 ఎకరాల్లో రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న భవన్‌కు ఈ నెల 22న సీఎం శంకుస్థాపన చేయనున్నారన్నారు. బీసీ భవన్ ఏర్పాటు చేయాలని మూడేళ్లుగా బీసీలు కోరుతున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. వెంటనే బీసీ భవన్‌కు భూమి కేటాయించి రూ. వంద కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నెలలోగా బీసీ భవన్‌పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించి బీసీల సత్తా చాటుతామన్నారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జాజుల లింగం తదితరులు పాల్గొన్నారు.

రాయచూర్‌లో ఆగ్రోస్ చైర్మన్ పర్యటన

సాక్షి, హైదరాబాద్: కర్ణాటకలోని రాయచూర్ వ్యవసాయ వర్సిటీని ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు శనివారం సందర్శించారు. రైతులకు ఉపయోగపడే ఆధునిక యంత్రాలను పరిశీలించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలో తాను పరిశీలించిన అంశాలపై సీఎం కేసీఆర్‌కు త్వరలోనే నివేదిక ఇస్తానన్నారు. సన్న, చిన్నకారు రైతులకు ఆధునిక యంత్రాలు అందిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందే అవకాశం ఉందని తెలిపారు.



తన సహాయకురాలితో స్కూటీపై వెళుతున్న కిరణ్‌బేడీ

రాత్రిపూట స్కూటీపై గవర్నర్

పుదుచ్చేరి: రాత్రి సమయంలో మహిళలకు ఏ విధమైన రక్షణ ఉందో పరిశీలించటానికి పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ ఓ సాహసం చేశారు. శుక్రవారం రాత్రి సహాయకురాలితో కలిసి ఆమె స్కూటీపై కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో తిరిగారు. తననెవరూ గుర్తుపట్టకుండా బేడీ శాలువా కప్పుకున్నారు. 'పుదుచ్చేరిలో రాత్రిపూట మహిళలు సురక్షితమే..అయినప్పటికీ భద్రతను మరింత మెరుగుపరుస్తాం' అని బేడీ ట్వీటర్‌లో తెలిపారు. ప్రజలకు సమస్యలేమైనా ఉంటే పీసీఆర్ లేదా 100కు ఫోన్ చేయాలని సూచించారు. కిరణ్‌బేడీ చర్యను పలువురు నెటిజన్లు ప్రశంసించారు. అయితే స్కూటీని నడుపుతున్న మహిళతో పాటు బేడీ కూడా హెల్మెట్ ధరించకపోవడంపై తీవ్ర విమర్శలు చెలరేగాయి. దీంతో రాత్రిపూట తాము నిస్సహాయంగా కనిపించడంతో పాటు ఆ సమయంలో స్కూటీ నడిపే సగటు మహిళ పరిస్థితి ఏంటో తెలుసుకోవడానికే హెల్మెట్ ధరించలేదని బేడీ వివరణ ఇచ్చారు.

ఇదంజగత్



...నంద్యాలకు పోకుండా ఇక్కడకు ఎందుకొచ్చావయ్యా!

సమస్యా.. 181కు ఫోన్ కొట్టండి!

మహిళల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ప్రారంభించిన మంత్రి తుమ్మల

- 24 గంటలూ అందుబాటులో
- హెల్ప్‌లైన్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచన



శనివారం సచివాలయంలో ఉమెన్ హెల్ప్‌లైన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. చిత్రంలో గుండు సుధారాణి తదితరులు

సాక్షి, హైదరాబాద్: 'రాష్ట్రంలో మహిళ ఒంటరి కాదు.. వారికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఎలాంటి సమస్య వచ్చినా... ఏదైనా సలహా కావాలన్నా వెంటనే 181 నంబర్‌కు ఫోన్ కొట్టండి. వెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపుతాం' అని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉమెన్ హెల్ప్‌లైన్-181 నంబ ర్‌ను శనివారం ఆయన సచివాలయంలో లాంఛ నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుమ్మల మాట్లా డుతూ.. వేధింపులు, దాడులకు గురైన మహిళలు ఇక కన్నీరు పెట్టుకోవద్దని, హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేస్తే తదుపరి చర్యలు రాష్ట్ర ప్రభుత్వమే చూసుకుంటుందని హామీ ఇచ్చారు.

ఏడాది పొడవునా..

ఈ హెల్ప్‌లైన్ ఏడాది పొడుగునా రాత్రింబవళ్లూ పనిచేస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. సమస్యలకు పరిష్కారంతో పాటు సంక్షేమ కార్య క్రమాల వివరాలను సైతం ఫోన్ చేసి తెలుసుకో వచ్చన్నారు. ఈ హెల్ప్‌లైన్ నంబర్‌పై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు తుమ్మల సూచించారు. అన్ని కార్యాలయాలు, పబ్లిక్ స్థలాల్లో పోస్టర్లు ఏర్పాటు చేసి చైతన్యపర్చా లన్నారు. హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసిన మహిళలకు సఖీ కేంద్రాలు, అంబులెన్స్, ఆస్పత్రులు, పోలీ స్‌స్టేషన్ల ద్వారా సేవలందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆపదలో ఉన్నవారికి తాత్కాలిక వసతి కూడా కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో మహిళలు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లేలా సీఎం ప్రత్యేక శ్రద్ధతో పలు చర్యలు తీసుకున్నారని, ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పుల సంఖ్య భారీగా పెరిగిందని, అదేవిధంగా ఓపీ కూడా పెరిగిందని వివరిం చారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్ కిట్లులాంటి పథకా లను అమలు చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వా నిదేనన్నారు. గృహహింస, పనిచేసే చోట వేధిం పులు, లైంగిక వేధింపులు, వరకట్నపు వేధిం పులు, ఆడపిల్లల అమ్మకం, రవాణాను నిరోధిం చడమే లక్ష్యంగా హెల్ప్‌లైన్ పనిచేస్తుందన్నారు. అనంతరం మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళల రక్షణ కు ఏర్పాటు చేసిన షీటీమ్స్ అద్భుత ఫలితాలు ఇస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి జగదీశ్వర్, డైరెక్టర్ విజయేందిర తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ బైపీసీ స్ట్రీమ్ సీట్ల కేటాయింపు

సాక్షి, హైదరాబాద్: టీఎస్ ఎంసెట్-2017 బైపీసీ స్ట్రీమ్ సీట్ల అలాట్‌మెంట్ ప్రక్రియ ముగిసింది. వివరాలను https://tseamcetb.nic.in వెబ్‌సైట్‌లో అందు బాటులో పెట్టినట్లు కన్వీనర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 125 కాలేజీల్లో వందశాతం సీట్లు భర్తీ అయ్యాయని పేర్కొ న్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు.

మినీ పాకిస్తాన్‌గా హైదరాబాద్: వీహెచ్‌పీ

సాక్షి, హైదరాబాద్: దేశంలో ఎక్కడ బాంబు దాడులు జరిగినా హైదరాబా ద్‌కు సంబంధాలుంటున్నాయని, మజ్లిస్ పార్టీ నగరాన్ని మినీ పాకిస్తాన్‌గా మారుస్తోందని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ)అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి సురేంద్రకుమార్ జైన్ విమర్శించారు. భజరంగ్‌దళ్ జాతీయ కార్యవర్గ రెండో రోజు సమావేశాలు శనివారం హైదరాబాద్‌లో జరిగాయి. సురేంద్రకుమార్ మాట్లాడుతూ మజ్లిస్ అధినేతలు ఒవైసీ సోదరుల వల్ల హైదరాబాద్ మినీ పాకిస్తాన్‌గా మారుతోందని విమర్శించారు. భారతదే శాన్ని హిందూదేశంగా మార్చే బాధ్యత భజరంగ్‌దళ్ కార్యకర్తలదేనన్నారు. మహిళలను అవమానించే విధంగా ఉన్న మత సంప్రదాయాలు దేశానికి పనికిరావన్నారు. మనవరాలి వయసున్న వారిని కూడా పెళ్లి చేసుకునే దుష్ట సంప్రదాయం ఎక్కడా లేదని, దానిని ప్రోత్సహించేవారు మన దేశంలో ఎందుకని ప్రశ్నించారు. రామమందిర నిర్మాణాన్ని వ్యతిరేకించే వారు దేశ ద్రోహులు, ఉగ్రవాదులేనని ధ్వజమెత్తారు. ఉగ్రవాదం, మతమార్పిడిల వంటి జాఢ్యాలను నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ ఆల్ ఇండియా అధ్యక్షుడు మనోజ్‌శర్మ, జాతీయ ఉపాధ్యక్షుడు సోలంకి సోనాల్, వీహెచ్‌పీ ప్రచార ప్రముఖ్ బాలస్వామి, భజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్, ఉపాధ్య క్షుడు సుభాష్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

'పోలీసు కమిషనరేట్ కోసం అనాథ పిల్లల భూములా?'

సాక్షి, హైదరాబాద్: వందేళ్ల పూర్వ వైభవం ఉన్న విక్టోరియా రెసిడెన్షియల్ స్కూల్ (అనాథల బడి)కు చెందిన పది ఎకరాల భూమిని రాచకొండ పోలీసు కమిషనరేట్ కోసం కేటాయించడం సిగ్గుచేటని వామపక్ష, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈమేరకు ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శి అజయ్ మిశ్రాను కలసిన వామపక్ష, ప్రజాసంఘాల నేతలు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఇప్పటివరకు ముఖ్యమంత్రులు అనాథాశ్రమాల తోడ్పాటుకు కృషి చేస్తే ప్రస్తుత సీఎం కేసీఆర్ మాత్రం పోలీసుల పరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాత జిల్లా కేంద్రాల్లోనూ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలి: పీఆర్టీయూ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పాత జిల్లా కేంద్రాలన్నింటిలోనూ వెల్‌నెస్ సెంట ర్లను ఏర్పాటు చేయాలని పీఆర్టీయూ తెలంగాణ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. నగరంలోని వెల్‌నెస్ సెంటర్లకు వచ్చి పరీక్షలు చేయించుకో వడం గ్రామీణ ప్రాంత ఉద్యోగులకు ఇబ్బందిగా ఉందని, ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరింది.

సాక్షి
హైదరాబాద్
ఆదివారం I ఆగస్టు I 20 I 2017
www.sakshi.com

పళని స్వామి (సి.ఎం.)

రాయని డైరీ

4

మాధవ్ శింగరాజు

కలిసే చేతుల్ని కలిసే చినుకులు అడ్డుకుంటాయా? రా.. మిత్రమా.. ముందు చేతులు కలుపుకుని, ఆ తర్వాత ఆలింగనంతో ఒక్కటై పోదాం.

పొయెట్రీ రాస్తున్నాను!

ఊపిరి సలపడం లేదు. పన్నీర్‌సెల్వం పట్టు బిగించాడు. ఇష్టం లేని ఆలింగనం కూడా ఇంత గాఢంగా ఉంటుందా?!

వదిలెయ్ మిత్రమా! దయచేసి వదిలెయ్. చేతులు, ఛాతీలు కలిసింది చాలు. కలిసేందుకు ఇక మన మధ్య కాస్తయినా చోటు మిగల్లేదు.

పొయెట్రీని చాలా బలంగా రాస్తున్నాను.

పన్నీర్‌సెల్వం వదలడం లేదు. గట్టిగా అతడిని వదిలించుకుని.. ఒక్క ఉలికిపాటుతో నిద్ర లేచాను! ముదురా.. ఇది నిజం కాదు! నేను నా ఇంట్లోనే ఉన్నాను. పన్నీర్‌సెల్వం కూడా తన ఇంట్లో ఉండి ఉంటాడు.

సమయానికి నిన్న వర్షం కురిసి ఒక బలమైన ఆలింగనం తప్పిపోయింది. 'వర్షం పడుతోంది ఇప్పుడు కాదు' అని పన్నీర్‌సెల్వంని తప్పించుకుని వచ్చేశాను. పన్నీర్‌సెల్వం కూడా నన్ను ఇలాగే తప్పించుకుని వెళ్లిపోయాడు.. 'వర్షం పడుతోంది ఇప్పుడు కాదు' అని! ఇద్దరం ఒకేమాట చెప్పకుండా ఉండాల్సింది. మోదీకి డౌట్ వచ్చినట్లుంది!



పన్నీర్‌సెల్వంని హత్తుకోవడం నాకు ఇష్టం లేదు. నన్ను హత్తుకోవడం పన్నీర్‌సెల్వంకి ఇష్టం లేదు. కానీ.. ఇష్టం లేని ఆలింగనం లోంచే ఒక ఇష్టమైన బంధం ఏర్పడుతుందని నాకూ, పన్నీర్‌సెల్వంకీ నచ్చజెప్పమని ఢిల్లీ నుంచి డిప్యూటీ స్పీకర్ తంబిదొరైకి చెప్పి పంపించారు మోదీ!

"మోదీజీకి ఆలింగనాలంటే ఇష్టమని నీకూ తెలుసు కదా పళని స్వామి. ఎందుకు మొండికేస్తావ్? దేశ ప్రధాని ఒక కోరిక కోరినప్పుడు దానిని తీర్చడం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నీ ధర్మం కాదా?! ఆయనేమీ తనని ఆలింగనం చేసుకొమ్మని అడగడం లేదే. పన్నీర్‌సెల్వంని హత్తుకొమ్మని అంటున్నారు. 'అంతే కదా'" అన్నారు తంబిదొరై.

'అంతే కదా' అని తంబిదొరై చాలా తేలిగ్గా అనేశారు కానీ నా మనసును తీవ్రంగా గాయపరిచింది. పన్నీర్ సెల్వం లాంటి వాణ్ణి మనసా వాచా కర్మణా హత్తుకోవడం.. 'అంతే కదా' అవుతుందా!

"ఆలింగనానికి కష్టం కాదు ఇష్టం అనిపిస్తుంది పళని స్వామీ. ఇప్పుడు పన్నీర్‌సెల్వంని హత్తుకోవడం అలవాటైతే.. రేపు మోదీజీని హత్తుకోవడం నీకు, పన్నీర్‌సెల్వంకి కూడా ఈజీ అవుతుంది. ఆలోచించు" అని వెళ్లిపోయారు తంబిదొరై. పన్నీర్‌సెల్వంకి కూడా సేమ్ ఇవే మాటలు చెప్పడానికి ఆయన వెళ్లి ఉంటారు.

ఇంతకీ నేను పొయెట్రీ రాస్తున్నట్లు కల ఎందుకొచ్చినట్లు? దిండు పక్కన ఎప్పటిలా కరుణానిధి కవితల పుస్తకం! రాత్రి చదువుతూ చదువుతూ నిద్రపోయినట్లున్నాను.

తమిళనాడు రాజకీయాల్లో నేను కరుణానిధి, పన్నీర్‌సెల్వం ఎమ్జీఆర్ అవబోతున్నామా?

నంద్యాల దేనికి నాంది?

త్రికాలమ్



కె. రామచంద్రమూర్తి



నంద్యాల ఉపఎన్నికలో ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొన్ని రోజులుగా అక్కడే మకాం ఉండి నిత్యం రోడ్‌షోలు నిర్వహిస్తుండగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం ఉదయం చేరుకున్నారు. రెండు శిబిరాలలో ఆఖరి పోరాటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. నంద్యాల శాసనసభ్యుడు భూమా నాగిరెడ్డి ఆకస్మిక మరణం కారణంగా జరుగుతున్న ఉపఎన్నిక తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికీ, వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డికీ మధ్య పోరాటంలా కనిపించడం లేదు. ఇది చంద్రబాబుకూ, జగన్‌మోహన్‌రెడ్డికీ మధ్య యుద్ధం. ప్రచారంలో ప్రస్తావనా అప్పుడప్పుడు అభ్యర్థుల పేర్లు రావచ్చు కానీ ప్రధాన యోధులు వారిద్దరే. అమరావతిలో ఉండవలసిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం యావత్తూ కొన్ని రోజులుగా నంద్యాలలోనే విడిది చేసింది. మరో పాతికమంది అధికారపార్టీ శాసనసభ్యులూ అక్కడే తిష్ట వేశారు. జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు తమ అభ్యర్థి విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఒక ఉప ఎన్నికలో ఇంతటి తీవ్రమైన పోటీ, స్పర్ధ, ప్రచారం, ఆవేశం మునుపెన్నడూ కనీవినీ ఎరగం.

చంద్రబాబు ఎన్టీ రామారావును గద్దె దింపి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత వచ్చిన మొదటి ఉపఎన్నిక ప్రకాశం జిల్లా దర్శిలో 1996లో జరిగింది. ఆ రోజుల్లోనే అక్కడ విపరీతంగా డబ్బు ఖర్చు చేశారు. కాంగ్రెస్ టికెట్‌పై పోటీ ఇచ్చారు. తమ్ముడిలా ఓట్ల తేడాతో టీడీపీ గెలిచింది. ఎంత వ్యూహాత్మకంగా వ్యవహరించినా కొన్ని సందర్భాలలో విజయం వరించకపోవచ్చు. అదే సంవత్సరం శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఉపఎన్నికలో నందమూరి లక్ష్మీపార్వతి టీడీపీ అభ్యర్థిపైన 14వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించి అన్ని వేళలా అధికారం, డబ్బూ, దబాయింపూ పని చేయవని నిరూపించారు. 2001లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా కల్వకుంట్ల చంద్రశేఖరరావు టీడీపీ అభ్యర్థి కె శ్రీనివాసరెడ్డిపైన 52,712 ఓట్ల భారీ మెజారిటీతో ఢంకా బజాయించారు. పదవిలో ఉన్నారు కనుక ప్రతిసారీ విజయం చంద్రబాబునే వరిస్తుందనే వాదనలో పసలేదు. గట్టి ప్రతిఘటన ఉన్న సందర్భాలలో ఓటమి తప్పలేదు. చంద్రబాబు ప్రభుత్వాధికారాన్నీ, పోలీసు బలగాన్నీ, అర్థబలాన్నీ నిస్సంకోచంగా వినియోగిస్తున్నారు. జగన్‌మోహన్ రెడ్డి శక్తివంచన లేకుండా ప్రచారం చేస్తున్నారు. మొత్తంమీద నువ్వా–నేనా అన్నట్టు సాగుతున్న సమరంలో రెండు పక్షాలు చావోరేవో తేల్చుకునేందుకు సిద్ధమై తలపడుతున్నాయి. అందుకే ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారింది.

నంద్యాల ప్రత్యేకత

నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నంద్యాల లోక్‌సభ నియోజకవర్గానికి కేంద్రం. ఈ స్థానం నుంచి ఎన్నికైన ఇద్దరు వ్యక్తులు దేశానికి రాష్ట్రపతిగా (నీలం సంజీవరెడ్డి), ప్రధాని (పీవీ నరసింహారావు)గా సేవలందించారు. దేశంలోని మరే ఇతర లోక్‌సభ స్థానానికీ ఇటువంటి ప్రత్యేకత లేదు. అత్యయిక పరిస్థితిని ఎత్తివేసిన తర్వాత 1977లో జరిగిన ఎన్నికలలో మొత్తం 42 లోక్‌సభ స్థానాలలో ఒక్కటంటే ఒక్కటే ప్రతిపక్షానికి దక్కింది. నంద్యాలలో జనతాపార్టీ టిక్కెట్టుపైన పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి, మాజీ స్పీకర్ నీలం సంజీవరెడ్డి నలభై వేల ఓట్ల మెజారిటీతో గట్టెక్కారు. తక్కిన 41 స్థానాలూ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కేంద్రంలో జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. నీలం ఏకగ్రీవంగా లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మూడు మాసాలకే నాటి రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్ కన్నుమూశారు. 1977 జూలై 21న సంజీవరెడ్డి ఏకగ్రీవంగా రాష్ట్రపతిగా ఎన్నికైనారు. 1969లో రాష్ట్రపతి ఎన్నికలలో వీవీ గిరిని పోటీ చేయించి కాంగ్రెస్ అధికార అభ్యర్థి సంజీవరెడ్డిని ఓడించిన ఇందిరాగాంధీ 1977లో సంజీవరెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించడం విశేషం. 1967–69 మధ్య మొదటిసారి స్పీకర్‌గా పని చేసిన సంజీవరెడ్డి అప్పట్లో అనంతపురం జిల్లా హిందూపురం నుంచి లోక్‌సభకు ఎన్నికైనారు. నంద్యాలనుంచి సంజీవరెడ్డి తర్వాత పెండేకంటి వెంకటసుబ్బయ్య ఎన్నికై ఇందిర మంత్రిమండలిలో హోంశాఖ సహాయమంత్రిగా పనిచేశారు. ఏడేళ్ళ అనంతరం నంద్యాలకు మరోసారి మహర్దశ పట్టింది. 1991 ఎన్నికలకు దూరంగా ఉండిన పీవీ తమిళనాట శ్రీపెరంబదూరులో రాజీవ్‌గాంధీ హత్య జరగడంతో మైనారిటీ ప్రభుత్వ సారథిగా పదవీ బాధ్యతలు స్వీకరించి ఆ తర్వాత పార్లమెంటుకు ఎన్నిక కావలసి వచ్చింది. ఆనాటి సీఎం కోట్ల విజయభాస్కరరెడ్డి నంద్యాల నుంచి గెలుపొందిన కాంగ్రెస్ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి చేత రాజీనామా చేయించి పీవీని అక్కడ పోటీ చేయించారు. ప్రధాని స్థాయికి చేరిన ఒక తెలుగు ప్రముఖుడికి పోటీ పెట్టకూడదని ఎన్టీఆర్ నిర్ణయించారు. ఫలితంగా పీవీ 5.8 లక్షల ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. 1996లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన పీవీ నంద్యాల నుంచి తక్కువ మెజారిటీతోనూ, బరంపురం నుంచి ఎక్కువ ఆధిక్యంతోనూ గెలిచారు. బరంపురం స్థానం ఉంచుకొని నంద్యాలను వదులుకున్నారు.

అధికారం అన్నివేళలా లాభించదు


దర్శి నుంచి నంద్యాల వరకూ చంద్రబాబు ఎత్తుగడలూ, వ్యూహాలూ గమనించినవారికి కొన్ని అంశాలు స్పష్టంగా అర్థం అవుతాయి. ఒకటి, ఆయనకు సెంటిమెంట్లు లేవు. రెండు, రాజకీయ విలువలు కానీ నైతిక విలువలు కానీ ఆయనకు శిరోధార్యం కాదు. మూడు, ఎన్నికలలో గెలుపే ప్రధానం. విజయం సాధించే క్రమంలో ఏమి చేసినా చెల్లుతుందనే విశ్వాసం బలంగా ఉంది. నాలుగు, ప్రజలు అమాయకులనీ, ఎన్నికలలో మాట్లాడినవన్నీ చేసితీరాలని పట్టుపట్టరనీ, ఆటలో ఆరటిపండు అనుకుంటారనీ అభిప్రాయం. ఈ విషయంలో ఆయన నమ్మకం ఇంతవరకూ వమ్ముకాలేదు. చంద్రబాబు రాజకీయ వ్యక్తిత్వంలో ఇది ప్రధాన పార్శ్వం. ఒకటి చెప్పడం వేరొకటి చేయడం చాలామంది రాజకీయ నాయకులకు అలవాటు. చెప్పిన దానికి పూర్తి భిన్నంగా చేయడం, చేసిన దానికి పూర్తి వ్యతిరేకంగా మాట్లాడటం, దాన్ని సమర్థించుకోవడం బాబు ప్రత్యేకత . 1994లో అత్యధిక మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణం స్వీకారం చేసిన ఎన్టీఆర్‌ను ఎట్లా గద్దె దించిందీ తెలుగు ప్రజలు జాగ్రత్తగా గమనించారు. పదవీచ్యుతి తర్వాత అల్లుడి గురించి ఆయన ఏమి మాట్లాడారో జగద్విదితం. యూట్యూబ్‌లోకి వెడితే లెక్కలేనన్ని క్లిప్పింగ్‌లు దొరుకుతాయి. రామారావు అస్తమయం అనంతరం కొన్ని మాసాలకు ఆయనను కీర్తించడం ప్రారంభించిన చంద్రబాబు ఆయనను అధికారం లాగివేసిన ఉదంతాన్ని పిచ్చి ప్రజలు విస్మరించి ఉంటారని భావించారు. ఆ భావనకు అనుగుణంగానే 1996 లోక్‌సభ ఎన్నికలలోనూ, 1999 అసెంబ్లీ పోరులోనూ విజయం కట్టబెట్టారు. గెలుపొందడానికి కారణాలు వేరే ఉండవచ్చును. కానీ రామారావును దేవుడిని చేసి పూజించడం ద్వారా ఆగస్టు సంక్షోభం జ్ఞాపకాలను చెరిపివేశానని బాబు నమ్ముతున్నారు. ఇదే ప్రయోగం రాష్ట్ర విభజన సమయంలోనూ చేశారు. రాష్ట్రాన్ని విభజించమని ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ రాశారు. దమ్ముంటే విభజించాలని సోనియాగాంధీని సవాలు చేశారు. తాను లేఖ ఇవ్వకపోతే రాష్ట్రం ఏర్పడేది కాదని తెలంగాణలో, అన్యాయంగా, అశాస్త్రీయంగా కాంగ్రెస్ రాష్ట్రాన్ని విభజించిందని ఆంధ్రప్రదేశ్‌లో మాట్లాడారు. ఈ ద్విపాత్రాభినయనాన్ని రెండుచోట్లా స్వీకరించి తన విధానాన్ని బలపర్చుతారని ఆయన భావించారు. అందుకే తెలంగాణలో కూడా పట్టు కొనసాగించాలని ప్రయత్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ శాసనసభ్యుడిని కొనుగోలు చేసే దుస్సాహసం చేశారు. కానీ పార్టీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిని నగదుతో సహా టేపులలో ఇరికించి తాను ఆడియాలో దొరికిపోయారు. నీతినియమాల గురించి ఆలోచించడం లేదు. ఎక్కడ పోటీ జరిగితే తాను అక్కడ ఉండాలనీ, ఎట్లాగైనా గెలిచి తీరాలనే జూదరి స్వభావం. చంద్రబాబు అదృష్టం కొద్దీ 'ఓటుకు కోట్లు' కేసు ముందుకు సాగడం లేదు. తప్పు చేసినా ఏదో ఒక విధంగా తప్పుకునే చాకచక్యం ఉంది.

మాట వేరు, బాట వేరు

విభజన సమయంలో ప్రత్యేక హోదా గురించి పట్టుబట్టి, అయిదు, పది సంవత్సరాలు సరిపోదు పదిహేనేళ్ళు ఇచ్చి తీరాల్సిందేనంటూ వాదించిన చంద్రబాబు ఇప్పుడు హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అంటున్నారు. నంద్యాల ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు టీడీపీ నుంచి వైఎస్‌ఆర్‌సీపీకి మారిన శిల్పా మోహన్‌రెడ్డిని శనివారం ప్రచారంలో ధనదాహం ఉన్న స్వార్థపరుడుగా అభివర్ణించారు. శిల్పా చక్రపాణిరెడ్డికి శాసనమండలి అధ్యక్ష పదవి ఇస్తానన్న చంద్రబాబు మాజీ మంత్రి ఫారూఖ్ వైపు మొగ్గ చూపారు. నంద్యాల నియోజకవర్గంలో ముస్లింలు అధికంగా ఉన్నారు కనుక ఫారూఖ్ గుర్తుకొచ్చారు. ఇదే ఫారుఖ్‌కు ఆయన 2014లో మొండిచేయి చూపారు. ఇప్పుడు ఏకంగా శాసనమండలి ఛైర్మన్ పదవి వాగ్దానం చేశారు. 1995 ఆగస్టులో వైస్రాయ్ డ్రామాలో ఏమి జరిగిందో ఫారూఖ్‌కి తెలుసు. ఎన్టీఆర్‌కు ఎసరుపెట్టడంలో సహకరించిన తోడల్లుడు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు ఉపముఖ్యమంత్రి పదవీ, బావమరిది హరికృష్ణకు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవీ ఇవ్వజూపారు. ఒకరి తర్వాత ఒకరికి జెల్లకొట్టారు. నెల తిరగకుండానే రామారావు దగ్గరికి దగ్గుబాటి తిరిగి వెళ్ళిపోతే, హరికృష్ణ 1999లో సొంతపార్టీ పెట్టుకొని తిరుగుబాటు ప్రకటించారు. 1996 ఎన్నికలకు కొన్ని మాసాల ముందే రామారావు మరణించడంతో చంద్రబాబుకి పెద్ద అడ్డంకి తప్పిపోయింది. ఇవన్నీ క్షుణ్ణంగా తెలిసినా ఫారూఖ్ ప్రలోభాలకు లొంగిపోయారు. ఆయన వాస్తవిక దృష్టిలో ఆలోచించి ఉంటారు. ఇప్పుడు ఏమీ లేని స్థితి కంటే శాసనమండలి సభ్యత్వం కొంత మెరుగు. ఆ తర్వాత కౌన్సిల్ అధ్యక్ష పదవి బోనస్. రాకపోయినా పర్వాలేదని అనుకొని ఉంటారు. అన్నగారికి సహాయం చేసేందుకు చక్రపాణిరెడ్డి వైఎస్ఆర్‌సీపీలో చేరాలని వెడితే మండలి సభ్యత్వానికి రాజీనామా చేసి రావాలంటూ జగన్ మోహన్‌రెడ్డి షరతు విధించారు. ఈ ఆదర్శప్రాయమైన ఉదంతానికి ప్రచారం రాకుండా బాబు మీడియాను కట్టడి చేయగలిగారు. 21మంది వైఎస్ఆర్‌సీపీ శాసనసభ్యులను ఫిరాయించేందుకు ప్రోత్సహించిన నీతిమాలిన చర్య ప్రస్తావన కూడా రాకుండా జాగ్రత్త పడ్డారు. నంద్యాలలో కోట్లు ఖర్చు చేస్తూనే తనకు వస్తు వ్యామోహం లేదనీ, చేతికి ఉంగరం, వాచీ కూడా ఉండదనీ చెబుతారు. అఖిలప్రియ చెప్పిన అభ్యర్థికి టిక్కెట్టు ఇచ్చినా ఎన్నికల తంత్రం ఇతర నేతలకు, మంత్రులకూ అప్పగించారు. భూమా కుటుంబానికి రాజకీయ శత్రువైన గంగుల ప్రతాపరెడ్డికి అర్జంటుగా పచ్చకండువా కప్పారు. విద్యార్థులను సర్వేయర్ల రూపంలో పంపి ఓటర్లను బెదిరిస్తున్నారు. ఇన్ని పరస్పర విరుద్ధమైన అంశాలను సమన్వయం చేసుకోవడం చాకచక్యం కావచ్చును కానీ రాజనీతి మాత్రం కాదు. ప్రజాస్వామ్య స్ఫూర్తి అసలే కాదు. నంద్యాల ఎన్నికలో ఓటమి ఎదురైతే బాబు తన వైఖరిని సమీక్షించుకొని, తప్పు తెలుసుకొని, సవరించుకునే అవకాశం ఉంటుంది. గెలిచినట్లయితే తన వైఖరికి తిరుగులేదని భావించి అదే మార్గంలో ప్రయాణిస్తారు కాబోలు. 28వ తేదీన నంద్యాల ఓటర్ల తీర్పు ఎట్లా ఉండబోతోందనేదే ఉత్కంఠ కలిగించే అంశం.

సాక్షర భారత్‌కు గొడ్డలిపెట్టు!

సందర్భం



కొల్లు మధుసూదనరావు

ప్రస్తుతం ప్రాథమిక విద్యా వ్యవస్థలో అమల్లో ఉన్న నాన్ డిటెన్షన్ విధానం (అదే తరగతిలో విద్యార్థుల్ని కొనసాగించకూడదనే విధానం) వల్ల పరీక్షల్లో తప్పుతామనే భయం లేక పిల్లలు చదవడం లేదని, క్రమశిక్షణా రాహిత్యం పెరిగిందని దాంతో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని అందుకు నాన్ డిటెన్షన్ విధానాన్ని సమీక్షించాలని పలు రాష్ట్ర ప్రభుత్వాలు.. కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఈ నేపథ్యంలో బాలల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009లోని 16వ సెక్షన్‌లోని ''బడిలో ప్రవేశం పొందిన బాలలను ఎలిమెంటరీ విద్య పూర్తి అయ్యే వరకు ఏ తరగతిలోనైనా మళ్లీ కొనసాగించకూడదు, బడినుంచి తీసివెయ్యకూడదు (అదే తరగతిలో మళ్లీ కొనసాగించడం, బడి నుంచి తీసివేయడం నిషేధం) అనే నిబంధనను సవరించేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం సమ్మతిస్తూ ఐదవ తరగతి నుంచి 8వ తరగతి వరకు డిటెన్షన్ విధానం అమలు పర్చేందుకు ప్రతిపాదనలు రూపొందించింది. భారత రాజ్యాంగంలోని అధికరణం 45 ప్రకారం 14 ఏళ్ల వయస్సు వచ్చేవరకు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే తాజా ప్రతిపాదనవల్ల పరీక్షల్లో తప్పిన పిల్లలు మళ్లీ అదే తరగతి కొనసాగించలేక పాఠశాలను వది లివేయడం ఖాయం. అంటే డిటెన్షన్ విధానం రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమైన చర్యగా పేర్కొనవచ్చు. అంతేకాదు ఇది దేశంలో నిరక్షరాస్యుల సంఖ్య పెంపొందించడానికి తోడ్పడుతుంది. పేద విద్యార్థుల పాలిట పెను శాపంగా పరిణమిస్తుంది.

మన దేశంలో 2009లో విద్యను హక్కుగా ప్రకటించినప్పటికీ వందశాతం అక్షరాస్యత సాధించడంలో విఫలమయ్యాం. హంగేరి, రుస్తోనియా, ఆర్మీనియా, సెర్బియా వంటి అతి చిన్న దేశాలు నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించినా భారత్ 74 శాతం అక్షరాస్యత వద్దనే మిగిలిపోయింది. సర్వశిక్ష అభియాన్ లాంటి ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, విద్యా హక్కు అమలుపర్చినా, నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు చేయలేకపోయాం. ఇప్పుడు 5 నుంచి 8 తరగతులకు డిటెన్షన్ విధానం ప్రవేశపెడితే ఇంకా నిరక్షరాస్యుల సంఖ్య పెరిగిపోయే ప్రమాదముంది.

మన పాఠశాల విద్యా వ్యవస్థలో పరీక్షా విధానమే లోపభూయిష్టమైనదని, ఆ విధానాన్ని సమూలంగా సంస్కరించాలని విద్యా కమిషన్లు సిఫారసు చేసినందునే నాటి రాష్ట్ర ప్రభుత్వం 1971లో 7, 10 మినహా మిగతా అన్ని తరగతులకు పరీక్షలు రద్దు పరుస్తూ నాన్ డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది ఎంతో ఆదర్శప్రాయమైన



విధానంగా పలువురు కొనియాడారు. దీనివల్ల పాఠశాలలో చేరే పిల్లల సంఖ్య మాత్రం పెరిగింది. దీనికి మధ్యాహ్నభోజన పథకం, ఉచిత పుస్తకాలు, దుస్తులు, మళ్లీ బడికి, ప్రాథమిక విద్యా పథకం, సర్వ శిక్ష అభియాన్ లాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడ్డాయి. ఈ కారణంగా యునెస్కో గణాంకాల ప్రకారం మన దేశంలో 1981లో 29.3 కోట్ల మంది అక్షరాస్యులుండగా 2015 నాటికి వీరి సంఖ్య 93.1 కోట్లకు చేరింది.

ప్రాథమిక విద్యా స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలనే ఉద్దేశంతో 5 నుంచి 8 తరగతులకు పరీక్షలు నిర్వహించాలని యోచించడమే కాదు... ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా పై తరగతికి పోయే (నాన్ డిటెన్షన్) విధానాన్ని 8వ తరగతి వరకు రద్దు చేయాలని ఆగస్టు 2న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థుల్ని 5, 8 తరగతుల్లో నిలిపివేయడానికి రాష్ట్రాలకు అధికారం కల్పిస్తూ బాలల ఉచిత నిర్బంధ హక్కు సవరణ బిల్లులో తగిన మార్పులు కూడా చేయనున్నారు. అయితే దీనితో పరీక్షలతో విద్యా ప్రమాణాలు పెంపొందకపోగా మధ్యలో బడి మానివేసేవారి సంఖ్య పెరిగి రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధంగా రూపొందుతుంది. పరీక్షలు అనేవి కాలం చెల్లిన మందులాంటిది. అది వ్యాధి నివారణకు బదులు కొత్త జబ్బులొచ్చే ప్రమాదముంది. ఏ అభివృద్ధి చెందిన దేశాన్ని పరిశీలించినా పరీక్ష విధానం ప్రాథమిక స్థాయిలో లేదనేది గుర్తించాలి. అమెరికా 8, 9 గ్రేడులలో పరీక్ష కార్యక్రమం ప్రారంభం, రష్యాలో 8వ తరగతి దాకా.. స్వీడన్, ఫ్రాన్స్‌లో అసలు పరీక్షలే లేవు, జపాన్ ఉపాధ్యాయ నిర్మిత పరీక్షలు, ఇరాన్‌లో సామాన్య పరీక్ష మాత్రమే, మారుతున్న విధానాలకు అనుగుణంగా మన విద్యావిధానమూ మారాలి.

విద్యా ప్రమాణాల పెంపుదలకు బాహ్య పరీక్షలే ప్రధానమని భావించడం సరికాదు. ప్రాథమిక విద్యాస్థాయిలో ఇవి వాంఛనీయం కాదు. విద్యార్థుల హాజరు, సక్రమమైన బోధన, అభ్యాసనే అతి ముఖ్యమని గుర్తించాలి. సంవత్సరం పొడవునా మూల్యాంకనం నిర్వహిస్తే విద్యా ప్రమాణాలు పెంపొందడం ఖాయం.

ఈ పరిస్థితిలో మన దేశంలో తిరిగి డిటెన్షన్ విధానాన్ని అమలుపరిస్తే ఎన్నటికి, ఎప్పటికీ సంపూర్ణ అక్షరాస్యత సాధించలేని దేశంగా మిగిలి విద్యా రంగంలో వెనుకబడిన దేశంగా భారత్ రూపొందుతుంది. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ప్రాథమిక విద్యా స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించనున్న 5 నుంచి 8 తరగతుల వరకు డిటెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకొని, ప్రాథమిక విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరుకుందాం.

వ్యాసకర్త జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత
మొబైల్ : 98484 20070

సైనికులకు ఇవ్వాల్సింది బూటకపు గౌరవమేనా?

సైనికులను ముందుగా విమానాల్లోకి ఎక్కనివ్వాలని ఎయిర్ ఇండియా తీసుకున్న నిర్ణయం సైనికులను గౌరవించడం అనే సైనిక వ్యతిరేక బూటకపు కథనానికి కొనసాగింపు మాత్రమే. ఎయిర్ ఇండియా యథాలాపంగా చేపట్టిన ఈ చర్య, సైనికపరమైన త్యాగాలకున్న నిజమైన అర్థాన్ని తగ్గించి వేస్తుంది. అది ప్రభుత్వాన్ని సంతోషపెట్టినాగానీ, నిజమైన సమస్యను దాట వేస్తుంది.

అవలోకనం



ఆకార్ పటేల్

మన జాతీయ విమాన ప్రయాణ సంస్థ ఎయిర్ ఇండియా, సైనికులను గౌరవించడానికి ఒక చర్య చేపట్టాలని నిర్ణయించింది. ఇకపై ఆ సంస్థ తమ విమానాల్లోకి ఇతర ప్రయాణికుల కంటే ముందు సాయుధ బలగాల సిబ్బందిని ఎక్కమని కోరుతుంది. ఈ చర్య సైనికుల్లో తాము ప్రత్యేకమైన వారిమనే భావనను కలిగిస్తుంది కాబట్టి, వారిని గౌరవించినట్టు అవుతుంది. దీని ద్వారా వారి సేవలను, ఇతర భారతీయులు అందించే సేవల కంటే ఎక్కువ అర్థవంతమైనవని చెప్పినట్టు అవుతుంది. ఇక్కడ మనం ఎయిర్ ఇండియా వారి ఈ ముందస్తు ఊహాత్మక అంచనాను గురించి ఆలోచించడానికి కాస్త ఆగుదాం.

మన దేశంలోని ఉపాధ్యాయుడు, పోస్ట్‌మ్యాన్, గ్యాస్ సిలిండర్లు అందించే వ్యక్తి అంతకంటే తక్కువ ముఖ్యమైన వారు ఎలా అయ్యారు? వారు ముఖ్యమైన వారు కారనే అనుకుంటే, ఎందువల్ల? సైనికులు ప్రమాదకరమైన ఉద్యోగం చేస్తున్నారని మనం వాదించవచ్చు. అలా అంటే, విద్యుత్ లైన్‌మన్ల పని కూడా ప్రమాదకరమైనదే. ఏటా యుద్ధంలో చనిపోతున్న సైనికులకంటే ఎక్కువ మంది మన మురుగు కాల్వలను, పైపులను శుభ్రం చేస్తూ మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఆ కార్మికులకు ఏ పతకాలూ ఇవ్వరు, ఎలాంటి గౌరవం లేదా బహుమతులూ ఇవ్వరు. నిజానికి, వారికి రావాల్సిన బకాయిలు సైతం అందవు. నేనీ రోజు దాని జోలికి పోను. సైనికులు మన రిపబ్లిక్‌కు సంబంధించిన అత్యంత ముఖ్యమైన పని చేస్తున్నారని, ఇతరులకన్నా వారు ఎక్కువ గౌరవాన్ని పొందడానికి అర్హులని అనుకుందాం. ప్రభుత్వ వైమానిక సంస్థ విమానాల్లోకి ఎక్కడానికి సంబంధించి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడమే సైనికులను గౌరవించడానికి సరైన మార్గమా? కాదని నేనంటాను. అంతేకాదు, ఈ చర్య, సైనికులను గౌరవించడం అనే సైనిక వ్యతిరేక బూటకపు కథనాన్ని కొనసాగించడానికి ఉద్దేశపూర్వకంగా చేపట్టినది అని కూడా అంటాను. దీన్ని వివరిస్తాను.

సైన్యానికి మనం రుణపడి ఉన్నందున ఆ రుణాన్ని సమంజసంగా తీర్చుకోడానికి హామీనిచ్చే చాలా మార్గాలున్నాయి. ఒకటి, జీతభత్యాలు, జీవన పరిస్థితులకు సంబంధించినది. ఇటీవల దుర్భరమైన సైనికుల ఆహారం, జీవన పరిస్థితుల గురించిన వాస్తవాలను వెల్లడించిన జవాన్ల పట్ల మనం చాలా కఠినంగా ప్రవర్తించాం. అదే మనకు ఈ విషయంలో శ్రద్ధ లేదనడానికి నిదర్శనం. మన సైనికుల ఆహారాన్ని మెరుగుపరిచేలా ఎయిర్ ఇండియా తమ కేటరింగ్ సేవలను



ఉపయోగిస్తే అది వారిపట్ల మెరుగైన గౌరవం అయ్యేది. రెండు, మన సైనికులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి హామీని కల్పించాలి. తీవ్రమైన పని ఒత్తిడికి గురైన జవాన్లు తరచుగా తమ అధికారులనో, తోటి జవాన్లనో కాల్చి చంపే ఘటనలు తరచుగా జరుగుతుండటం అలాంటి హామీ లేకపోవచ్చనే సూచిస్తోంది. మన సైనికులలో చాలా మంది మానసికంగా ఆరోగ్యవంతంగా లేరని, వారికి అందే సహాయం లేదా చికిత్స శూన్యమని పూర్వ సైనికుల సంఘాలు, సంస్థలు చెబుతున్నాయి.

మూడు, సైనికులు ఉద్యోగంలో ఉండగా, పదవీ విరమణ చేసిన తర్వాత వారికి పెన్షన్, ఉద్యోగ అవకాశాలు, విద్యావకాశాలు కల్పించడం. అమెరికా ఈ పనిని చాలా బాగా చేస్తోంది. ప్రత్యేకించి విద్యకు సంబంధించి అది పూర్వ సైనికులకు కళాశాల ఉపకార వేతనాలను అందిస్తోంది. మనం ఆ పని చేయడం లేదు. ఇక పెన్షన్, ఉద్యోగాలకు వస్తే, మనది స్వల్పంగా వనరులున్న పేద దేశమే ఆయినా, ప్రభుత్వ ఉద్యోగులలో మరే విభాగం కంటే కూడా వారికే ప్రభుత్వం నుంచి ఎక్కువ అందుతోందని చెప్పగలను. నాలుగు, సైనికులకు, వారు బాగా విధులను నిర్వహించినపుడు పతకాలు తదితరాలను ఇచ్చి గౌరవించాలి. వారికి అందాల్సిన గౌరవ పురస్కారాలు వారికి అందడంలేదని ఒక తాజా నివేదిక తెలిపింది. ఎవరైనా సైనికుడికి పతకం లభించిందని చెప్పినా, దాన్ని భౌతికంగా ఆ పతకాన్ని అతనికి ఇవ్వరని చెప్పి ఉండొచ్చు. ఆ జవాను దాని నకలును ఆర్మీ క్యాంటీన్‌లో కొనుక్కుని ధరిస్తాడు. ఇది అవమానకరం అని నాకు అనిపిస్తుంది.

ఇక ఐదవది, చివరిది మన సైనిక యోధులను అర్థవంతమైన రీతిలో గౌరవించడానికి ఉన్న అతి ముఖ్యమైన మార్గం. అత్యంత ధైర్యవంతులైన మన సైనికులను మోహరించిన సంఘర్షణాత్మక ప్రాంతాలను తగ్గించాలి. గడ్డిపరక కూడా మొలవని సియాచిన్ ఆక్రమించుకోవడం, ఏడాదికి ఓ డజను మంది సైనికులు మరణించడం ఎందుకు? వారు చనిపోయేది పోరాడే శత్రు సైనికుల చేతుల్లో కాదు, అక్కడి వాతావరణానికి. మనం పాకిస్తాన్ ప్రభుత్వంతో మాట్లాడి సియాచిన్, సల్తోరో ప్రాంతాల్లో ఇరు పక్షాల సైన్యాన్ని తగ్గించుకోడానికి ప్రయత్నించలేమా? మనం చేయగలం, కాకపోతే పాకిస్తాన్‌తో మాట్లాడితేనే అది సాధ్యం. ఇప్పటికైతే మనం వారితో కయ్యం కోరుకుంటున్నాం. అంటే మన సైనికులు చనిపోవడం కొనసాగినా ఫర్వాలేదు.

అంతర్గతంగా మన సైన్యం, పారామిలిటరీ బలగాలు ఈశాన్యంలో, ఆదివాసీ ప్రాంతాల్లో, జమ్మూకశ్మీర్‌లో నిరంతరాయంగా మోహరించి ఉంటున్నాయి. ఇవి, రాజకీయంగానే తప్ప సైనికంగా పరిష్కారమయ్యే సమస్యలు కావు. సాయుధ బలగాలు 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల్లో అలసిపోతున్నాయే తప్ప ఎలాంటి అనుకూల ఫలితాలు కలగలేదు. సాయుధ బలప్రయోగమే ఏకైక మార్గమని పట్టుబడితే, అందుకు జవాన్లు, వారితో పోరాటంలో ఉన్న పౌరులు మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుంది.

భారత సైనికుడు ఎక్కడ పోరాడమని అడిగితే అక్కడ పోరాడతాడు. అతడి సేవలను, త్యాగాలను అత్యంత ఉపయోగకరమైన లక్ష్యాల కోసం మాత్రమే ఉపయోగపడేలా చేయాల్సిన బాధ్యత మన ప్రజాస్వామిక సమాజం విధి. అనవసరంగా అతన్ని మన కోసం చనిపొమ్మని కోరరాదు. భారత జవాన్‌ను మనం గౌరవించగల ఏకైక అత్యుత్తమ మార్గం అదే. మోదీ ప్రభుత్వం పెంపొందింపజేస్తున్న ఈ సైనికీకరణ వాతావరణంలో ఎయిర్ ఇండియా, జాతీయవాదులకు చంచాగిరీ చేస్తోందని నా అంచనా. ఇప్పటికే అది స్థానిక విమానాల్లో శాఖాహారాన్నిమాత్రమే అందిస్తామని చెప్పింది. ఆర్ఎస్ఎస్‌కు అది చాలా సంతోషాన్ని కలిగించి ఉంటుంది. చంచాగిరీతో నాకు ఎలాంటి ఇబ్బందీ లేదు, అది అందరూ చేసేదే.

కాకపోతే యథాలాపంగా చేపట్టిన ఈ చర్య, సైనికపరమైన త్యాగాలకున్న నిజమైన అర్థాన్ని తగ్గించివేస్తుంది. అది ప్రభుత్వాన్ని సంతోషపెట్టినాగానీ, నిజమైన సమస్యను దాటవేస్తుంది.

వ్యాసకర్త కాలమిస్టు, రచయిత I aakar.patel@icloud.com

గో'హస్తం'

మనిషి సంగతేమోగానీ... ఆవుకు అపకారం తలపెట్టారని లేదా దాన్ని హతమార్చారని తెలిస్తే ఊరుకునే రోజులు పోయాయి. తెలిసో, తెలియకో ప్రభుత్వాలు ఊరుకున్నా గోరక్షకుల పేరిట పుట్టుకొస్తున్న బృందాలు మౌనం వహించడంలేదు. ఛత్తీస్‌గఢ్‌లోనూ అలాంటిదే జరిగింది. గత నాలుగు రోజుల్లో దాదాపు 30 ఆవులు మరణించడానికి కారకుడయ్యాడన్న ఆరోపణతో ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. ఒక బీజేపీ పాలిత రాష్ట్రంలో ఇలా జరగడంలో వింతేమీ లేదు. కానీ వింతేమిటంటే అరెస్టయిన వ్యక్తి బీజేపీ నేత కావడం! గోశాలలో తగిన సదుపాయాలు లేకపోబట్టే పెద్ద సంఖ్యలో ఆవులు చనిపోయాయని అతనిపై కేసు పెట్టారు. ఈ ఉదంతంలో గోరక్షక పాత్రను కాంగ్రెస్ పోషించింది. గోశాలలో వాస్తవానికి 300 ఆవులు చనిపోయాయని ఆ పార్టీ ఆరోపించింది. వ్యాధులు ప్రబలడమే ఇందుకు కారణమని చెబుతోంది.

గ్రహం అనుగ్రహం


శ్రీ హేవిళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, వర్ష ఋతువు, శ్రావణ మాసం
తిథి బ.చతుర్దశి రా.1.58 వరకు, తదుపరి
అమావాస్య, నక్షత్రం పుష్యమి సా.6.00 వరకు
తదుపరి ఆశ్లేష, వర్జ్యం... లేదు, దుర్ముహూర్తం
సా.4.39 నుంచి 5.32 వరకు
అమృతఘడియలు ప.11.57 నుంచి 1.28 వరకు.

నమాజ్ వేళలు



ఫజర్	4.45
జొహార్	12.19
అసర్	4.46
మగ్రీబ్	6.39
ఇషా	7.54

సూర్యోదయం :5.47
సూర్యాస్తమయం : 6.21
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు



విమానం నుంచి పడినా ఏం కాలేదు..



చేతిలోఫోన్ జారి కిందపడితేనే అబ్బా అని ఫీల్ అవుతాం.. అలాంటిది విమానం నుంచి పడితే! ఇంకేం ఉంటుంది ముక్కలు ముక్కలు అవడమే అనుకుంటాం కదా. కానీ విచిత్రంగా ఓ ఫోన్ వేల అడుగుల ఎత్తు నుంచి పడినా చెక్కుచెదరకుండా అలానే ఉందట. పైగా కనీసం చిన్న గీత కూడా పడలేదట. ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. ఈ ఘటనకి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. అమెరికాలోని టెన్నెసీస్కి చెందిన బ్లేక్ హెండర్సన్ ఓ విమానంలో ప్రయాణిస్తుండగా అతి సమీపం నుంచి మరో విమానం దూసుకురావడాన్ని గమనించాడు. వెంటనే తన శాంసంగ్ గెలాక్సీ ఎస్5 ఫోన్ తీసి దృశ్యాలను చిత్రీకరిస్తుండగా.. అనూహ్యంగా ఫోన్ చేతిలో నుంచి జారిపోయింది. ఇంకేముంది వేల అడుగుల ఎత్తు నుంచి ఫోన్ జారడం.. ఓ ఇంట్లోని పెరట్లో పడటం.. క్షణాల్లో జరిగిపోయాయి. ఆకాశం నుంచి పడిన ఫోన్‌ను చూసి ఆ ఇంట్లో వాళ్లు ఆశ్చర్యపోయారు. ఫోన్ పడుతున్న సమయంలో వీడియో ఆన్ చేసి ఉండటంతో సదరు దృశ్యాలన్నీ రికార్డయ్యాయి. టెలికాం కంపెనీ సాయంతో జీపీఎస్ ద్వారా హెండర్సన్ తన మొబైల్‌ను తిరిగిపొందాడు. ఫోన్‌లో రికార్డయిన వీడియోను హెండర్సన్ బంధువు యూట్యూబ్‌లో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. దీనిని చూసిన వారంతా ఈ ఫోన్ చాలా స్ట్రాంగ్ గురూ అంటున్నారు.

సాక్షి రాష్ట్రీయం
హైదరాబాద్
ఆదివారం | ఆగస్టు | 20 | 2017
www.sakshi.com

5

ఒక అంచనా ప్రకారం, భారతదేశంలో ప్రతిరోజూ సగటున సినిమాలు చూడటానికి థియేటర్‌కు వెళ్లేవారి సంఖ్య సుమారు 14 లక్షలు.



అప్పనంగా.. అప్పగింత!

కాంట్రాక్టర్లకు బిల్లులపై 5 శాతం అదనంగా చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు

కట్టిన జీఎస్టీలో 90 శాతం మొత్తాన్ని ఐటీసీ ద్వారానే పొందుతున్న కాంట్రాక్టర్లు

తాజా 5 శాతం అదనపు చెల్లింపులతో వారికి భారీగా లబ్ధి • ఏటా రూ.వందల కోట్ల భారం పడే అవకాశం



సాక్షి, హైదరాబాద్: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) బడా కాంట్రాక్టర్లకు కాసులు కురిపిస్తోంది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కాంట్రాక్టర్లకు జీఎస్టీ కారణంగా ఆర్థిక వెసులుబాటు ఉండదేమో అనే ఆలోచన, పనులు ఆగిపోతాయేమో అనే ఆదుర్దాతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వారికి అదనపు రాబడిని సమకూరుస్తున్నాయి. ఈ కోవలోనే కాంట్రాక్టు పనులు చేసే ఏజెన్సీలకు బిల్లులపై 5 శాతం అదనంగా చెల్లించాలని ఈనెల 8న ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అటు సాగునీటి శాఖలోనూ, ఇటు వాణిజ్య పన్నుల శాఖలోనూ చర్చనీయాంశమవుతున్నాయి. ఓ అంచనా ప్రకారం ఈ ఉత్తర్వుల కారణంగా ఏటా అదనంగా కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల పేరిట రూ. 380 కోట్లకు పైగా ప్రభుత్వ ఖజానాపై భారం పడనుంది.

5 శాతం అదనపు చెల్లింపులు ఎందుకు?



జీఎస్టీ కింద కట్టిన పన్నులో దాదాపు 90 శాతం ఐటీసీ, టీడీఎస్‌ల కింద సదరు కాంట్రాక్టు ఏజెన్సీలకు జమవుతుంటే అదనంగా వారికి 5 శాతం ఎందుకు చెల్లించాలో అర్థం కాని పరిస్థితి. ఈ లెక్కన 5 శాతం చెల్లిస్తే రూ.100 కోట్ల పనులకు రూ.5 కోట్లు బిల్లులివ్వాలి. అంటే జీఎస్టీ కింద కట్టాల్సిన రూ.1.84 కోట్లు పోను మరో 3.16 కోట్లు అదనంగా కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారన్న మాట. ప్రతి రూ.100 కోట్ల పనులకు రూ.3.16 కోట్లు అదనంగా చెల్లిస్తే, రూ.1,000 కోట్లకు అది రూ.31.6 కోట్లు అవుతుంది. గతంలో ఉన్న 5 శాతం అదనపు చెల్లింపులను కూడా లెక్కకడితే మరో రూ.5 కోట్లు కలుపుకోవాల్సి ఉంటుంది. ఆ ప్రకారం రూ.100 కోట్లకు 8.16 కోట్లు, రూ.1,000 కోట్ల పనులకు రూ.81.6 కోట్లు అవుతుంది. ప్రతి ఏడాదిలో నెలకు రూ.1,000 కోట్ల చొప్పున సాగు నీటి బిల్లులు చెల్లిస్తారనే అంచనా మేరకు ఏటా ఈ భారం రూ.900 కోట్లు దాటనుంది. ఒక అదనపు చెల్లింపు కోసం గతంలోనే ఉత్తర్వులున్న నేపథ్యంలో తాజాగా ఇచ్చిన 5 శాతాన్ని మాత్రమే లెక్కలోకి తీసుకున్నా రూ.1,000 కోట్లకు రూ.31.6 కోట్ల చొప్పున ఏడాదికి ఈ భారం రూ.379 కోట్లు. కాంట్రాక్టర్ల నుంచి ఈ మొత్తాన్ని నిజంగా చివర్లో రికవరీ చేసినా ఎప్పటికప్పుడు అదనంగా చెల్లించే ప్రజాధనాన్ని సదరు కాంట్రాక్టర్లు అప్పనంగా వాడేసుకున్నట్టేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి మాత్రం ప్రభుత్వం వద్ద సమాధానం లేదు. జీఎస్టీ 12 శాతం విధింపు నేపథ్యంలో మెటీరియల్ కొనుగోలుకు చెల్లించే పన్ను కాంట్రాక్టు ఏజెన్సీలకు నిజంగా భారమైతే అదనపు చెల్లింపులు చేసినా నష్టం లేదని నిపుణులంటున్నారు. కానీ జీఎస్టీ నిబంధనల ప్రకారం ప్రస్తుత నెలలో కొనుగోలు చేసిన మెటీరియల్‌కు వచ్చే నెల 20లోపు ఐటీసీ రిటర్న్స్ సమర్పిస్తే, వారు సమర్పించిన మరుక్షణమే ఆన్‌లైన్ ద్వారా సదరు క్రెడిట్ ఏజెన్సీల ఖాతాలో చేరిపోతుంది. మరి అలాంటప్పుడు అదనపు చెల్లింపులు ఎందుకునేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

కట్టేది తక్కువ, తీసుకునేది ఎక్కువ

కాంట్రాక్టు పనులపై జీఎస్టీని 12 శాతంగా కేంద్రం నిర్ణయించింది. అంటే రూ.100 కోట్ల కాంట్రాక్టు పనుల కు రూ.12 కోట్లను ప్రభుత్వానికి సదరు కాంట్రాక్టు ఏజెన్సీ పన్ను కింద కట్టాల్సి ఉంటుంది. జీఎస్టీ నిబంధనల ప్రకారం కాంట్రాక్టు పనుల్లో వాడే మెటీరియల్ కింద కట్టిన పన్నును ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ద్వారా కాంట్రాక్టు ఏజెన్సీ తిరిగి పొందవచ్చు. సదరు మెటీరియల్ కాంట్రాక్టర్‌కు చేరకముందే ఆ మెటీరియల్‌కు విధించిన పన్నును తయారీదారుడు చెల్లిస్తాడు కాబట్టి ఈ వెసులుబాటు కల్పించారు. దీని ప్రకారం మొత్తం రూ.100 కోట్ల పనుల్లో రూ.60 కోట్ల విలువైన మెటీరియల్‌కు ఐటీసీ తీసుకోవచ్చు. దేశంలోని ఏ రాష్ట్రం నుంచి మెటీరియల్‌ను కొనుగోలు చేసినా ఐటీసీ లభిస్తుంది. మెటీరియల్ ఉపయోగించే 60 శాతం విలువైన పనుల్లో సిమెంట్ 25 శాతం వినియోగిస్తే దీని జీఎస్టీ రేటు 28 శాతం ప్రకారం రూ.4.2 కోట్లు, మరో 20 శాతం ఐరన్‌ను వినియోగిస్తే దీని జీఎస్టీ రేటు ప్రకారం రూ.2.16 కోట్లు ఐటీసీ కింద వస్తుంది. ఇతర మెటీరియల్‌కి సరాసరి 12 శాతం జీఎస్టీ రేటు కట్టిచ్చినా రూ.1.8 కోట్లు ఐటీసీ కింద వస్తుంది. మొత్తం 60 శాతం మెటీరియల్‌కు రూ.8.16 కోట్ల ఐటీసీ వస్తుంది. టీడీఎస్ కింద ప్రభుత్వం అగ్రిమెంట్ సమయంలోనే ఏజెన్సీ మినహాయించుకునే 2 శాతం కూడా ఉంది. టీడీఎస్‌ను మళ్లీ కాంట్రాక్టర్ ఫారం–16 ద్వారా ఆదాయపు పన్ను శాఖ నుంచి పొందే అవకాశముంది. దీంతో మొత్తం రూ.12 కోట్ల పన్ను నుంచి రూ.10.16 కోట్లు మినహాయిస్తే మిగిలేది రూ.1.84 కోట్లు మాత్రమే.

ఓ వైపు పోరాటం.. మరోవైపు ఉబలాటం

వాస్తవానికి జీఎస్టీ కారణంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై రూ.18,900 కోట్ల మేర భారం పడుతుందనే అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ప్రత్యక్ష పోరాటానికి దిగింది. సీఎం కేసీఆర్‌తోపాటు మంత్రి కేటీఆర్, ఇతర ప్రభుత్వ పెద్దలు కూడా అభివృద్ధి కార్యక్రమాలపై 18 శాతం జీఎస్టీని వ్యతిరేకించడంతో జీఎస్టీ కౌన్సిల్ దాన్ని 12 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపుతో రూ.6,800 కోట్ల మేర ఉపశమనం కలుగుతుందనే లెక్కలు కూడా కట్టింది. మిగిలిన భారాన్ని తగ్గించుకునేందుకుగాను వచ్చే నెల 9న జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలనే ప్రధాన ప్రతిపాదన చేయాలని నిర్ణయించింది. అభివృద్ధి పనులపై జీఎస్టీ తగ్గించాలన్న రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్ అన్ని కోణాల్లో ఆమోదయోగ్యమే అయినా అనాలోచితంగా కాంట్రాక్టర్లకు అదనపు చెల్లింపులు చేయడమే అభ్యంతరకరమనే వాదన వినిపిస్తోంది. అయితే కాంట్రాక్టర్ల ఎత్తులు, ఉన్నతాధికారుల ఉదాసీనత కారణంగానే ప్రభుత్వంపై భారం పడే నిర్ణయాలు జరిగాయనే విమర్శలు బహిరంగంగానే వస్తున్నాయి. ఈనెల 5న ఇచ్చిన ఉత్తర్వుల్లో తాజా నష్టాన్ని సరిచేసే ఎలాంటి క్లాజు లేకపోగా, 8న ఇచ్చిన ఉత్తర్వుల్లో మాత్రం ఒకవేళ జీఎస్టీ కింద చెల్లించిన పన్ను కన్నా 5 శాతం అదనపు చెల్లింపులు ఎక్కువ అయినా చెల్లించాలని, తర్వాత రికవరీ చేయాలనే క్లాజ్‌ను చేర్చడం కొసమెరుపు.

ఫస్ట్ గ్రేడ్ మునిసిపాలిటీగా పెద్దపల్లి

స్థాయి పెంచుతూ ఉత్తర్వులు జారీ



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రెండు జిల్లాలకు కేంద్రాలుగా ఉన్న నగర పంచాయతీల హోదాను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడిన పెద్దపల్లి నగర పంచాయతీకి ప్రథమ శ్రేణి మునిసిపాలిటీ హోదాను కల్పించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంగా అవత రించిన భూపాలపల్లి నగర పంచాయతీ స్థాయిని మూడో శ్రేణి మునిసిపాలిటీగా పెంచింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

పారామెడికల్ కోర్సుల్లో ఇక ప్రతి ఏటా పరీక్షలు

సాక్షి, హైదరాబాద్: రెండేళ్ల పారామెడికల్ కోర్సుల పరీక్షా విధానంలో మార్పులు రానున్నాయి. ప్రస్తుతం రెండేళ్ల కోర్సులకు గానూ కోర్సు పూర్తయిన తర్వాతే పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులపై ఒత్తిడి పెరగడంతోపాటు, మొదటి సంవత్సరంలో చదువుపై అశ్రద్ధ పెరుగుతోందని పారామెడికల్ బోర్డు భావిస్తోంది. నిపుణులైన వైద్య సహాయ సిబ్బందిని తయారుచేయడంలో బాగంగా ఏడాదికోసారి పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తోంది. దీనికి సంబంధించి బోర్డు సిలబస్‌లో మార్పులు చేసింది. టెన్త్ ఉత్తీర్ణతతో పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తారు. రాష్ట్ర పారామెడికల్ బోర్డు ప్రస్తుతం 18రకాల కోర్సులను నిర్వహిస్తోంది.

సిరిసిల్లలో నర్సింగ్ కాలేజీ

సాక్షి, హైదరాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు అనుమతినిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2018–19 విద్యా సంవత్సరంలో ఈ కాలేజీని ప్రారంభించనున్నట్లు పేర్కొంది. ఏటా 100 చొప్పున సీట్లతో ప్రవేశాలు కల్పించనుంది. కాళోజీ నారాయణరావు ఆరోగ్య, విజ్ఞాన వర్సిటీ ఈ కాలేజీల ప్రవేశాల ప్రక్రియను నిర్వహించనుంది. కాలేజీ ఏర్పాటుకు రూ.36.45 కోట్లు అవసరమవుతాయని ఉత్తర్వులో పేర్కొంది.

ఎంబీబీఎస్ సీట్ల భర్తీలో ఎన్‌సీసీ కోటాపై స్పష్టత

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి సంబంధించి ఎన్‌సీసీ కోటా ప్రవేశాలపై స్పష్టతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరో ఉత్తర్వు జారీ చేసింది. ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన విద్యార్హతతో ఉత్తీర్ణులైన వారిని మొదట ఎన్‌సీసీ సర్టిఫికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది. ఆ తర్వాత బీ, సీ సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది.

డిగ్రీ ప్రవేశాలకు మరో చాన్స్

23 తర్వాత కౌన్సెలింగ్ నిర్వహించే అవకాశం


సాక్షి, హైదరాబాద్: సీజీజీ(సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) పొరపాట్లతో డిగ్రీ కోర్సుల్లో వేలాది మంది విద్యార్థులు ప్రవేశం పొందలేకపోవడంపై ఉన్నత విద్యామండలి స్పందించింది. తాజా కౌన్సెలింగ్‌లో సీట్లు పొందని అభ్యర్థులకు మరోమారు అవకాశం కల్పించాలని నిర్ణయించింది. ఈ నెల 23 తర్వాత మరో విడత కౌన్సెలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల సీట్ మ్యాట్రిక్స్ సరిగ్గా చేయలేకపోవడంతో సీట్ల కేటాయింపు గందరగోళంగా మారింది. కాగా, డిగ్రీ ప్రవేశాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ డిగ్రీ కాలేజీల అసోసియేషన్ నాయకులు రమణారెడ్డి, గౌరీ సతీష్ తదితరులు ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఓయూలో ముగిసిన న్యాక్ బృందం పర్యటన

హైదరాబాద్: ఓయూ క్యాంపస్‌లో న్యాక్ బృందం పర్యటన ప్రశాంతంగా ముగిసింది. న్యాక్ బృందం పర్యటన విజయవంతంగా పూర్తి కావడంతో వీసీ ప్రొఫెసర్ రాంచంద్రంతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. మూడు రోజుల పర్యటన అనంతరం శనివారం న్యాక్ బృందం ఓయూ క్యాంపస్ నుంచి బెంగళూరుకు వెళ్లింది. తనిఖీల ఫలితాలు 15 రోజుల్లో తేలనున్నట్లు అధికారులు వెల్లడించారు.

సీసీఎల్‌ఏ పోస్టును భర్తీ చేయరా?

సీఎం కేసీఆర్‌కు చాడ లేఖ



సాక్షి, హైదరాబాద్: రెవెన్యూ శాఖలో అత్యంత కీలకమైన భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ) పోస్టును భర్తీ చేయకుండా నెలలుగా ఖాళీగా పెట్టారని, తక్షణమే ఆ పదవిని భర్తీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కే సీసీఎల్‌ఏగా అదనపు బాధ్యతలు అప్పజెప్పారని, అధికార పరిపాలన వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాల్సిన సీఎస్‌కు ఇది అదనపు భారంగా మారుతుందన్నారు. రికార్డుల కంప్యూటరీకరణ చేపట్టిన తరుణంలో సీసీఎల్‌ఏ పోస్టును ఖాళీగా ఉంచడం సరికాదన్నారు.

సరైన వాదనలు లేకనే పెండింగ్ కేసులు

- అపరిష్కృత కేసులతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం: హరీశ్
- ప్రాజెక్టుల నిర్మాణంలో న్యాయపర చిక్కులు త్వరగా అధిగమించాలని సూచన



సాక్షి, హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన కేసుల్లో సమర్థవంతమైన వాదనలు లేకపోవడంతోనే ఈ కేసులు కోర్టుల్లో సుదీర్ఘకాలం కొనసాగుతున్నాయని నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఏళ్లతరబడి ఈ కేసులు అపరిష్కృతంగా ఉండటంతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతోందని.. ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావాలన్నారు. శనివారం జలసౌధలో ప్రభుత్వ న్యాయవాదులు, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి న్యాయపరమైన చిక్కులను త్వరగా అధిగమించాలని కోరారు. జిల్లాల్లోని వివిధ కోర్టు కేసుల్లో ప్రభుత్వం తరపున సమర్థవంతంగా వాదించేందుకు హైదరాబాద్, ఢిల్లీ నుంచి సీనియర్ న్యాయవాదులను నియమించుకోవాలని సూచించారు. తెలంగాణలో రైతు ఆత్మహత్యలను నివారించడానికి సీఎం కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. దేవాదుల, ఏ.ఎం.ఆర్.పి, కల్వకుర్తి తదితర ప్రాజెక్టుల్లో పలు చోట్ల పది, ఇరవై ఎకరాల భూసేకరణ సమస్యలు కోర్టు కేసుల్లో చిక్కుకున్న కారణంగా వేలాది ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించలేకపోతున్నట్టు మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మిడ్ మానేరు ప్రాజెక్టు వ్యయం రూ.400 కోట్లు కాగా పరిహారం చెల్లింపుల కోసం ఏకంగా రూ.1,400 కోట్లు ఖర్చు చేయవలసి వచ్చిందన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, ముఖ్యకార్యదర్శి వికాస్ రాజ్, లా కార్యదర్శి నిరంజన్ రావు, ఈఎన్సీ మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్ల మీటింగ్ పెట్టని ఏకైక సీఎం కేసీఆర్

సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: రైతు రుణాలు, సహాయం చేయడానికి బ్యాంకర్లతో సమావేశం నిర్వహించని ముఖ్యమంత్రి.. కేసీఆర్ ఒక్కరేనని మాజీ మంత్రి, సీఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వలేదని, అది కేంద్రం బాధ్యత అంటూ చేతులెత్తేసిందని ఆరోపించారు. ఎకరానికి రూ.4 వేలను ఈ ఖరీఫ్ నుంచే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను దృష్టి మళ్లించడానికే సమగ్ర భూ సర్వే అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు. మండలానికి ఒక్క సర్వేయర్ కూడా దిక్కు లేరని, ఇక సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా బ్యాంకర్లు రుణాలు ఇవ్వడంలేదని, కనీసం రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో సమావేశం కూడా నిర్వహించడం లేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా కేవలం మాటలతోనే కాలం గడుపుతున్నారని మండిపడ్డారు.

సింగరేణి టర్నోవర్ 17,853 కోట్లు

సంస్థ నికర లాభం రూ.395 కోట్లు: సీఎండీ శ్రీధర్



సాక్షి, హైదరాబాద్: సింగరేణి బొగ్గు గనుల సంస్థ 2016–17 ఆర్థిక సంవత్సరంలో రూ.17,853 కోట్ల టర్నోవర్‌తో రూ.395.38 కోట్ల నికర లాభాన్ని ఆర్జించిందని సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ తెలిపారు. ఇక్కడి సింగరేణి భవన్‌లో శనివారం జరిగిన సంస్థ పాలక మండలి సమావేశంలో 2016–17 సంవత్సర వార్షిక లెక్కలకు ఆమోదం తెలిపిన తర్వాత వివ రాలను తెలిపారు. గతేడాది సంస్థ రూ.17,853 కోట్ల మొత్తం టర్నోవర్, రూ.13,981 కోట్ల నికర టర్నోవర్ సాధించిందన్నారు. వివిధ పన్నుల కింద కేంద్రా నికి రూ.2,888 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.3,168 కోట్లు సంస్థ చెల్లించిందన్నారు. సంస్థ గతేడాది కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కింద రూ.30 కోట్లను ఖర్చు చేయడాన్ని సంస్థ పాలక మండలి ఆమోదించిందన్నారు.

మూడు కొత్త గనులకు ఆర్థిక అనుమతులు

మూడు కొత్త గనుల ఏర్పాటుకు సంబంధించిన ఆర్థిక వ్యయ అంచనాలను సింగరేణి పాలక మండలి ఆమోదించింది. ఇందారం ఖని ఓసీ గని (శ్రీరాంపూర్), కేటీకేఓసీ–2 (భూపాలపల్లి), శాంతిఖని లాంగ్‌వాల్ (మందమర్రి)లకు సంబంధించిన సవరించిన బడ్జెట్‌ను పాలక మండలి ఆమోదించింది.

వర్గీకరణ దేశవ్యాప్త సమస్య కాదు



సాక్షి, హైదరాబాద్: ఎస్సీల వర్గీకరణ దేశవ్యాప్త సమస్య కాదని, అది కేవలం రాష్ట్రాల సమస్య మాత్రమేనని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. ఎస్సీల వర్గీకరణకు బీజేపీ, మంద కృష్ణమాదిగలే ప్రధాన అడ్డంకి అని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ జరగకుండా కొందరు కుట్రలు చేస్తున్నారని, వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామన్న హామీలు ఏమయ్యాయన్నా రు. ఎంఆర్‌పీ ఎస్, ఆర్‌ఎస్‌ఎస్ రెండూ ఒక్కటేనని, వర్గీకరణకు సంబంధించి ఉషా మెహ్రా కమిషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు.

ఏపీ సీఎం తీరుపై హజ్ యాత్రికుల ఆగ్రహం

వెలగపూడి సచివాలయంలో 3 గంటలపాటు యాత్రికుల అవస్థలు

హైదరాబాద్ చేరుకుని గగ్గోలు పెట్టిన వైనం

హైదరాబాద్: ఏపీ సీఎం చంద్రబాబు తీరుపై హజ్ యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం సీఎం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే సీఎం చంద్రబాబు యాత్రికులు వెళ్లే ప్రాంతానికి వెళ్లకుండా వారినే వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలోని తన కార్యాలయానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. దీంతో గురువారం ఆంధ్ర హజ్ కమిటీ సభ్యులు, అధికారులు, కృష్ణా, గుంటూరు జిల్లాల యాత్రికులను బస్సుల్లో సీఎం కార్యాలయానికి తీసుకొచ్చారు. యాత్రికులను కలవడానికి, జెండా ఊపి యాత్రను ప్రారంభించడానికి సీఎం మూడు గంటలు ఆలస్యంగా వచ్చారు. దీంతో నానా అవస్థలు పడ్డామని హైదరాబాద్ చేరుకున్నాక యాత్రికులు గగ్గోలు పెట్టారు. కాగా, 450 మందితో కూడిన ఆంధ్ర యాత్రికుల మొదటి బృందం శనివారం తెల్లవారుజామున 5.30 గంటలకు హజ్‌యాత్రకు వెళ్లిందని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ప్రత్యేక అధికారి ఎస్‌ఏ. షుకూర్ తెలిపారు. 450 మందితో కూడిన రెండో బ్యాచ్ శనివారం రాత్రి 10.30 గంటలకు వెళ్లిందని చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధిలో మనమే నంబర్-1

హైదరాబాద్‌లో శరవేగంగా ఏరోస్పేస్ రంగం అభివృద్ధి: కేటీఆర్

- ఇప్పటికే రెండు ప్లాంట్లు.. త్వరలో మూడోది ఏర్పాటు చేస్తాం
- పరిశ్రమలకు నగరం కేంద్రంగా మారింది
- ఇప్పటిదాకా 2.30 లక్షల మందికి ఉపాధి కల్పించాం
- త్వరలో రక్షణ ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహిస్తామని వెల్లడి
- ఆదిబట్లలో న్యూకాన్ యూనిట్ ప్రారంభం



న్యూకాన్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు కేటీఆర్, నాయిని. చిత్రంలో కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, న్యూకాన్ చైర్మన్ హేమంత్ జలాన్ తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు. హైదరాబాద్‌లో ఏరోస్పేస్ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఇప్పటికే శంషాబాద్, ఆదిబట్లలో రెండు ఏరోస్పేస్ ప్లాంట్లు ఉన్నాయని, మూడో ప్లాంట్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల–నాదర్‌గుల్ పారిశ్రామిక వాడలో రక్షణ రంగ విడిభాగాల తయారీ కేంద్రం న్యూకాన్ ఏరోస్పేస్ యూనిట్‌ను హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజుతో కలసి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అహ్వానం పలుకుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటును సీఎం కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారన్నారు. ఏరోస్పేస్, రక్షణరంగ సంస్థల్లో విదేశీ పెట్టుబడులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందశాతం అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. మధ్య, భారీ తరహా పరిశ్రమలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని, టీఎస్ఐపాస్‌తో పెట్టుబడిదారులను ఆకర్షిస్తూ పరిశ్రమల ఏర్పాటును సులభతరం చేసినట్టు వివరించారు. టీఎస్ఐపాస్ ప్రారంభించిన రెండేళ్లలోనే రాష్ట్రంలో 4,100 యూనిట్లు ఏర్పాటు చేసి 2.30 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని వెల్లడించారు. త్వరలో హైదరాబాద్‌లో రక్షణ ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలను తయారుచేయడం కోసం నగరంలో వైమానిక విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం లండన్‌కు చెందిన ట్రాన్స్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.

పారిశ్రామికాభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

పారిశ్రామికాభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి చెప్పారు. సీఎం నిర్ణయాల వల్లే తెలంగాణకు అధిక పరిశ్రమలు వస్తున్నాయన్నారు. పరిశ్రమలు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు సతీశ్‌రెడ్డి, ఇస్రో డైరెక్టర్ ఎస్.సోమనాథ్, న్యూకాన్ చైర్మన్ హేమంత్ జలాన్, బీడీఎల్ సీఎండీ ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయండి

కేంద్ర గనుల శాఖను కోరిన మంత్రి కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేంద్రం ఆలస్యం చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర గనుల శాఖ కార్యదర్శి అరుణ్ కుమార్‌తో శనివారం సమావేశమయ్యారు. ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకరిస్తామని, వెనుకబడ్డ ఖమ్మం ప్రాంతంలో యువతకు ఉద్యోగవకాశాలు కల్పించే బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అత్యవసరమని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. కనీసం విభజన చట్టంలో ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చడంలో కేంద్రం సఫలం కాలేదన్నారు.


బీడీ కార్మికులకు అండగా ఉంటాం

బీడీ కార్మికులకు రాష్ట్రం అండగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు. శనివారం బీడీ పరిశ్రమల యాజమాన్యాలతో ఆయన సమావేశమయ్యారు. బీడీ పరిశ్రమపై జీఎస్టీ పన్ను రేటు తగ్గించాలని కోరుతూ కేంద్రానికి ఇప్పటికే సీఎం లేఖ రాశారని, హైదరాబాద్‌లో జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో సీఎం ప్రస్తావిస్తారని చెప్పారు.

సాక్షి
రాష్ట్రీయం

హైదరాబాద్
ఆదివారం । ఆగస్టు । 20 । 2017
www.sakshi.com

ఒక అంచనా ప్రకారం, ప్రపంచంలో అంతరించే ప్రమాదంలో ఉన్న అత్యధిక భాషలు (197) మన దేశంలోనే ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో అమెరికా (191), బ్రెజిల్ (190), చైనా (144) ఉన్నాయి.




'స్వర్గానికి వెళ్లే సమయం ఆసన్నమైంది..'





అదో విమానాశ్రయం. కానీ అక్కడి విమానాలు ఎక్కడికీ వెళ్లవు. మనల్నే స్వర్గానికి తీసుకెళ్తాయి. వినడానికి విచిత్రంగా ఉన్నా ఇది నిజం. మన భాషలో చెప్పాలంటే ఇదో శ్మశాన వాటిక. పేరు 'అంతిమ్ ఉడాన్ మోక్ష ఎయిర్‌పోర్ట్'. గుజరాత్‌లోని సూరత్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో బర్డోలీలో ఇది ఉంది. మింధోలా నదీ తీరంలో దీనిని నిర్మించారు. ఇక్కడ విమానాల ఎనౌన్స్‌మెంట్లకు బదులు 'స్వర్గానికి వెళ్లే సమయం ఆసన్నమైంది.. ఒకటో నంబర్ టెర్మినల్ గుండా లోపలికి తీసుకురండి..'అనే మాటలే వినబడుతుంటాయి. ఆ సూచనల మేరకు పార్థివదేహాన్ని టెర్మినల్ వద్ద దింపేసి, బంధుగణమంతా బయటికి వెళ్లిపోతుంది. నిమిషాల వ్యవధిలో ఎయిర్‌పోర్ట్ లౌడ్‌స్పీకర్ల నుంచి విమానం టేకాఫ్ అయిన భారీ శబ్దం వినిపిస్తుంది. 'వారికి మోక్షం సిద్ధించింది. స్వర్గానికి వెళ్లారు'అనే ప్రకటన రావడంతో తంతు పూర్తవుతుంది. విమానాశ్రయంలో 'స్వర్గ్ ఎయిర్‌లైన్స్', 'మోక్ష ఎయిర్‌లైన్స్'అనే రెండు విమాన ప్రతిరూపాలు ఉంటాయి. దీనిలో మూడు ఎలక్ట్రిక్, రెండు సంప్రదాయ వాటికలు ఉన్నాయి. రోజురోజుకూ రద్దీ ఎక్కువ అవుతుండటంతో దీనిని విస్తరించాలని భావిస్తున్నట్లు ఎయిర్‌పోర్ట్ నిర్వాహకుడు సోమాభాయ్ పటేల్ చెప్పారు. తన బామ్మ మాట మేరకు దీనిని నిర్మించానని తెలిపారు. మొదట్లో రూ.1,000 చార్జ్ చేసేవాళ్లమని, క్రమంగా విరాళాలు వస్తుండటంతో ప్రస్తుతం ఉచితంగానే సేవలు అందిస్తున్నామని వివరించారు.



కాంగ్రెస్ నాయకులది జిల్లాకో మాట

టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ధ్వజం

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ నాయకులు ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తూ జిల్లాకో మాట మాట్లాడుతున్నారని పాలమూరు టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. కల్వకుర్తి, డిండి ప్రాజెక్టులపై కాంగ్రెస్ నాయకుల తీరు చూస్తుంటే నల్లగొండ జిల్లాకో న్యాయం, మహబూబ్‌నగర్ జిల్లాకో న్యాయం అన్న విధంగా ఉందని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. కాంగ్రెస్ నాయకులు మంత్రుల గురించి తప్పుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో శనివారం ఆయన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితో కలసి విలేకరులతో మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి వల్లే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సామర్థ్యం పెరిగిందన్నారు. సమస్యను పక్కదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. 'కాంగ్రెస్ నేతలు కోర్టుకు వెళ్లడం వల్లే పాలమూరు ప్రాజెక్టులు ఆలస్యమయ్యాయి. క్షమాపణ చెప్పాలని జూపల్లిని డిమాండ్ చేయడం కాదు. కోర్టుకెళ్లిన కాంగ్రెస్ నేతలతో క్షమాపణ చెప్పించాలి' అని అన్నారు.

సీఎం సేవలకు గుర్తింపుగానే అవార్డు

ఎమ్మెల్యే జలగం వెంకటరావు



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సేవలకు గుర్తింపుగానే అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డు సీఎం కేసీఆర్‌కు దక్కిందని కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు పేర్కొన్నా రు. ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు సీఎంకు దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రుణమాఫీ, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మా ణంతోపాటు వచ్చే ఏడాది నుంచి ఎకరానికి రూ.8 వేల చొప్పున రైతులకు ఇవ్వాలని నిర్ణయించడం చాలా గొప్ప విషయమని కొని యాడారు. రైతులకు కోతల్లేని విద్యుత్తును కేసీఆర్ ప్రభుత్వం అందిస్తోం దని అన్నారు.

'తెలంగాణకు దక్కిన గౌరవం'

సాక్షి, హైదరాబాద్: ప్రతిష్టాత్మకమైన అగ్రికల్చర్ లీడర్ షిప్ – 2017 అవార్డు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రావడం తెలంగాణకు దక్కిన గౌరవమని టీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం శ్రమిస్తున్న సీఎం కేసీఆర్‌కు భారత ఆహార, వ్యవసాయ మండలి నుంచి పాలసీ లీడర్‌షిప్ కేటగిరీ కింద ఈ అవార్డు దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేందుకే భూముల సర్వే చేపట్టారని, 24 గంటల కరెంటు ఇవ్వడమే కాకుండా రైతులకు రూ.17 వేల కోట్ల రుణమాఫీని కేసీఆర్ చేశారని గుర్తు చేశారు. మిషన్ కాకతీయ పథకాన్ని నీతి ఆయోగ్ ప్రశంసించిందని, ఇరిగేషన్ ప్రాజెక్టుల రీ డిజైనింగ్ గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు.

ఉద్యోగాల భర్తీ ఒట్టిమాటే

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర యువతకు కల్పించిన ఉద్యోగాలపై స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన తప్పుల తడకగా ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. నిరుద్యోగ యువతను మభ్యపెట్ట కుండా ఏ శాఖలో ఎన్ని ఉద్యోగ ఖాళీలున్నాయి? ఎన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారన్న వివరాలతో ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు 27,660 పోస్టులు భర్తీ చేశామని, ఇంకో 36,800 పోస్టులు భర్తీ ప్రక్రియలో ఉన్నాయని, మరో 48,070 పోస్టులను దశల వారీగా భర్తీ చేస్తామని సీఎం తన ప్రసంగంలో పేర్కొన్నారని, ఆ జాబితా లోనే ఆర్టీసీలో 3,950 పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారన్నారు. ఈ పోస్టులకు ఎప్పుడు భర్తీ చేశారో ఆర్టీసీ యాజమాన్యానికే సమాచారం లేకపోవడం విడ్డూరమన్నారు.

'పరిహారం చెల్లించకుండా.. ప్రజాభిప్రాయ సేకరణా?'

సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయడం ఏంటని తెలంగాణ భూ నిర్వాసితుల పోరాట కమిటీ మండిపడింది. ప్రాజెక్టు కోసం భూములు సేకరిస్తున్న 15 జిల్లాల్లో ఈ నెల 22 నుంచి 26 వరకు ప్రజాభిప్రాయ సేకరణకు ప్రభుత్వం సిద్ధమవుతోందని, నిర్వాసితులకు చట్టబద్ధమైన పరిహారం చెల్లించే వరకు అభిప్రాయ సేకరణ ఆపాలని ప్రభుత్వాన్ని కోరింది. చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వమే ధిక్కారానికి పాల్పడటం, అభివృద్ధి పేరిట విధ్వంసం చేయడమేనని కమిటీ రాష్ట్ర కన్వీనర్ బి.వెంకట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం మొండిగా ప్రజాభిప్రాయానికి సిద్ధపడితే నిర్వాసితులు ప్రతిఘటిస్తారని హెచ్చరించారు.

కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్ పురస్కారం



- 2017కు ఎంపిక చేసిన భారత ఆహార, వ్యవసాయ మండలి
- వ్యవసాయదారుల జీవితాల్లో మార్పునకు కృషి చేస్తున్నందుకే...
- సెప్టెంబర్ 5న ఢిల్లీలో పురస్కార ప్రదానం

సాక్షి, హైదరాబాద్: ప్రతిష్టాత్మక అగ్రికల్చర్ లీడర్‌షిప్–2017 పురస్కారానికి పాలసీ లీడర్‌షిప్ విభాగం కింద ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఎంపికయ్యారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశేష కృషి చేస్తున్న వారికి 2008 నుంచి భారత ఆహార, వ్యవసాయ మండలి (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) ఈ పురస్కారాలను అందజేస్తోంది. లక్షలాది మంది వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు కోసం కృషి చేస్తున్నందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ ఏడాది పురస్కారాన్ని ప్రకటించింది. ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్ ఆధ్వర్యంలోని కమిటీ కేసీఆర్‌ను ఈ పురస్కారానికి సిఫారసు చేసింది. సెప్టెంబర్ 5న ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హోటల్‌లో పురస్కార ప్రదానం జరగనుంది.

కేసీఆర్ కృషికి గుర్తింపు: గవర్నర్

ప్రతిష్టాత్మక అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు–2017కు ఎంపికైన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ అభినందనలు తెలిపారు. నీటిపారుదల పథకాల నిర్మాణం ద్వారా వ్యవసాయరంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపికయ్యారని కొనియాడారు.

రైతుల తరఫున అభినందనలు..

ఈ అవార్డుకు ఎంపికైనందుకు సీఎం కేసీఆర్‌కు వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అభినందనలు తెలిపారు. ఒక రైతుగా వ్యవసాయ రంగం సమస్యలపట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం తెలంగాణ రైతుల అదృష్టమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రెండో రోజే రూ. 17 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం వ్యవసాయ, అనుబంధ రంగాలకే కేటాయించారని, వ్యవసాయానికి వచ్చే ఏడాది నుంచి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెడుతున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ. 4 వేల చొప్పున ఇవ్వనున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనేనన్నారు. రైతులందరి తరఫున ముఖ్యమంత్రికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామని పోచారం తెలిపారు.

చేప రెడీ.. చెరువే...!

- చేప పిల్లల ఉచిత పంపిణీ ఈ ఏడాదీ ఆలస్యం?
- చెరువులు, జలాశయాల్లో నీరు లేక పంపిణీ చేయలేని దుస్థితి
- ప్రస్తుత వర్షాలకు చేప విత్తనం వేయలేమంటున్న అధికారులు



సాక్షి, హైదరాబాద్: చేప పిల్లల ఉచిత పంపిణీ కార్యక్రమం ఈసారీ ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. పంపిణీకి ప్రభుత్వం సన్నాహాలు పూర్తి చేసినప్పటికీ.. చెరువులు, కుంటల్లో నీరు లేక వదలలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పంపిణీ మొదలెట్టి నెలాఖరులోగా అన్ని చెరువులు, జలాశయాల్లో చేప విత్తనం వేయాలనుకున్నా పరిస్థితి అనుకూలించకపోవడంతో ఏం చేయాలో పాలుపోక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు, జలాశయాల్లో చేపలను వదిలే పరిస్థితి లేదని చెబుతున్నారు. చేప పిల్లల పంపిణీ ఈసారీ ఆలస్యమైతే గతేడాదిలానే మత్స్యకారులు సొంతంగా కొని చెరువుల్లో ఉన్న కాసిన్ని నీళ్లలో వేసుకునే అవకాశముందని, అలా జరిగితే పంపిణీ కార్యక్రమంతో కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చినట్లవుతుందని విమర్శలొస్తున్నాయి.

70 కోట్ల చేప పిల్లలు రెడీ..

మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం గతేడాది ప్రారంభించింది. మత్స్యశాఖ ఆధ్వర్యంలోని 74 జలాశయాలు.. 3,865 చెరువుల్లో 27 కోట్ల చేప పిల్లలను వదిలింది. మత్స్యకార సొసైటీల ద్వారా ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే చెరువులు, కుంటలు, జలాశయాల్లో నీరు లేక ఆలస్యంగా అక్టోబర్ 3 నుంచి చేప పిల్లలను పంపిణీ చేశారు. కానీ అప్పటికే అనేక చోట్ల మత్స్యకారులు చేప పిల్లలను సొంతంగా కొని వదిలారు. దీంతో ఈసారి ఆగస్టు 3 లేదా చివరి వారంలోనే చేప పిల్లలను వదలాలని అధికారులు నిర్ణయించారు. పైగా 70 కోట్ల చేప పిల్లలను సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఆ మేరకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్ల ద్వారా చేప పిల్లలను అందుబాటులో ఉంచారు.

మూడో వంతు నీరుండాలి...

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు, జలాశయాల్లో ఎక్కువగా నీరు చేరలేదు. చేప పిల్లలను వదలడానికి జలాశయాలు, చెరువుల్లో కనీసం మూడో వంతు నీరుండాలి. సరైన వర్షాలు లేక.. చెరువులు, జలాశయాలు నిండక వరి నాట్లు వేసుకునే పరిస్థితే లేకుండా పోయింది. అనేకచోట్ల పంటలను కాపాడుకోవడమే గగనంగా మారింది. జలాశయాల్లోకి నీరు రావాలంటే కర్ణాటక, మహారాష్ట్రల్లో వర్షాలు భారీగా కురవాలి. రాష్ట్రంలోనూ కుండపోత వర్షాలు కురవాలి. ప్రస్తుతం అక్కడక్కడ కొన్నిచోట్ల మాత్రమే చెరువులు, జలాశయాలు నిండినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మత్స్యకారులు వీలైనచోట్ల చెరువుల్లో చేప పిల్లలను వదిలేస్తున్నారు. గతేడాది ఇలాగే జరిగిందని, ఈసారి అలా వదలొద్దని చెబుతున్నా మత్స్యకారులు అధికారుల మాట వినే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుతం అధికారులు మార్గదర్శకాలు ఖరారు చేసి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే వర్షాలు లేక ఈసారి కూడా పంపిణీ ఆలస్యమయ్యే అవకాశముందని చెబుతున్నారు.

చేప పిల్లల నాణ్యత ప్రమాణాలు..



- చేప పిల్లలు చురుగ్గా ఈదుతూ ఉండాలి.
- ఆరోగ్యంగా, మెరుస్తూ ఉండాలి.
- చేప శరీరంపై మచ్చలు, గాయాలు ఉండకూడదు.
- వాటి శరీరంపై పరాన్నజీవులు లేకుండా చూసుకోవాలి.
- చేప పిల్లల ఈక, తోకలు చీలికలు లేకుండా సరైన స్థితిలో ఉండాలి.
- చేప పిల్ల తల భాగం, మిగతా శరీర భాగానికి సమతూకంగా ఉండాలి.
- నాణ్యతలేని చేప పిల్లలను ముందే తిరస్కరించాలి
- రవాణాలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. పాలిథిన్ బ్యాగుల్లో సరైన మోతాదులో ఆక్సిజన్ ఉందో లేదో చూసుకోవాలి.
- చేప పిల్లలను సరఫరా చేసే ప్రాంతం నుంచి నేరుగా నీటి వనరు దగ్గరకు తీసుకెళ్లాలి.

ఢిల్లీ చేరిన సద్భావన యాత్ర



సాక్షి, న్యూఢిల్లీ: రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఉగ్రవాదం, మతతత్వం, డ్రగ్స్ మాఫియాలకు వ్యతిరేకంగా తమిళనాడులోని శ్రీపెరంబదూర్‌లో ప్రారంభించిన రాజీవ్‌జ్యోతి సద్భావనయాత్ర 9 రాష్ట్రాల్లో పర్యటించిన అనంతరం శనివారం ఢిల్లీకి చేరుకుంది. ఈ యాత్రలో తెలంగాణ సీఎల్పీ ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కర్ణాటక మంత్రి ఖాదర్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఢిల్లీ చేరుకున్న ఈ యాత్రకు కాంగ్రెస్ సీనియర్లు, ఢిల్లీ పీసీసీ నేతలు ఘనస్వాగతం పలికారు. పార్లమెంటు వద్ద రాజీవ్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిన వ్యక్తి రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. బోఫోర్స్ పేరుతో బీజేపీ ఆయనపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని, ఇది గర్హనీయమన్నారు. ఈ యాత్ర జ్యోతిని ఆదివారం వీర్‌భూమి వద్ద ఉంచి ఉగ్రవాదానికి, మతతత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా, ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రతిజ్ఞ చేయించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

ఇలాంటి తెలంగాణ చూస్తామనుకోలేదు

- జేఏసీ చర్చాగోష్ఠిలో కోదండరాం
- నిర్బంధాలపై ప్రతిఘటించాలని నేతల నిర్ణయం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ అణచివేత పెరిగిపోతోందని.. ఇలాంటి నిర్బంధాల తెలంగాణను చూస్తామనుకోలేదని టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరాం అన్నారు. 'సభలు, సమావేశాలు జరుపుకొనే హక్కు–ప్రభుత్వ ఆంక్షలు' అనే అంశంపై శనివారం తెలంగాణ జేఏసీ హైదరాబాద్‌లో చర్చాగోష్ఠి నిర్వహించింది. కోదండరాం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యం ఉంటేనే సమాజం నిలబడుతుందన్నారు. తెలంగాణకోసం ఆత్మహత్య చేసుకున్న ప్రతీ విద్యార్థి సూసైడ్ నోట్‌లో తమ ఆకాంక్షలు రాశారని, అమరవీరుల ఆకాంక్షలను అమలుచేయాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నామని అన్నారు. నేరెళ్లలో అన్యాయాన్ని ప్రశ్నించిన దళితులను పోలీసులు అమానవీయంగా, అప్రజాస్వామికంగా కొట్టారని విమర్శించారు. దీనిపై నేరెళ్లలో సభకు అనుమతి ఇస్తే కొంపలు మునుగుతాయా అని కోదండరాం ప్రశ్నించారు. 144, 38,151 సెక్షన్లను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ఈ సెక్షన్లను ఉపయోగించుకుని శాంతియుతంగా, ప్రజాస్వామికంగా సభలు పెట్టుకునే హక్కును కూడా ప్రభుత్వం హరిస్తోందన్నారు.

ఇలాంటి దుస్థితి ఊహించలేదు: సంపత్

కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ఇలాంటి సభలు, సమావేశాలు జరుపుకోలేని దుస్థితి వస్తుందని ఏ తెలంగాణ వాదీ ఊహించలేదన్నారు. అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు నోరువిప్పలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. తమ గురించి మాట్లాడాలని టీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులే అడుగుతున్నారని వెల్లడించారు. ప్రజలకోసం పనిచేసే న్యాయవాదులు, ఉద్యమ కారులపై పోలీసుల దాడులు టీఆర్‌ఎస్ అనుస రిస్తున్న అప్రజాస్వామిక చర్యలకు పరాకాష్ట అని సంపత్ విమర్శించారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నేరెళ్ల ఘటన, ప్రభుత్వ నిర్బంధాలపై నిలదీస్తామని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పోలీసులు కేవలం సీఎం కేసీఆర్ కోసమే పని చేయవద్దని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే పోలీసులు కూడా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కామారెడ్డిలో జేఏసీ సమావేశం కోసం ఏర్పాటు చేసిన టెంట్లను పడగొట్టిన టీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలపై పోలీసులు ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. బీజేపీ నేత మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంక్షలు, నిర్బంధాలపై జాతీయస్థాయిలో పోరాడుదామని అన్నారు. న్యూ డెమొక్రసీ నేత గోవర్ధన్, ప్రొఫెసర్లు విశ్వేశ్వర్‌రావు, పురుషోత్తం, న్యాయవాదులు రచనారెడ్డి, గోపాలశర్మ ప్రసంగిం చారు. నిర్బంధాలపై పోరాడుతామని వారు అన్నారు. జేఏసీ నేతలు దరువు ఎల్లన్న, మాదు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీ ఏదీ ?

నియామకాలపై కేలెండర్ ప్రకటించాలి: కోదండరాం

సాక్షి, హైదరాబాద్ : ఉద్యోగాలకు సంబంధించి టీఆర్‌ఎస్ ప్రభుత్వం మాటలే తప్ప వాటిని భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. నిరుద్యోగులపై కేసీఆర్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా జేఏసీ తరఫున దసరా తర్వాత సభను నిర్వహిస్తామన్నారు. మఖ్దూం భవన్‌లో శనివారం ధర్నాచౌక్ పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండరాం మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వం స్పష్టమైన కేల–ండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ధర్నాచౌక్‌పై నిషేధానికి నిరసనగా ధర్నాచౌక్ పరిరక్షణ కోసం 21న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. అదే రోజు జంతర్‌మంతర్ వద్ద ధర్నా ఉంటుందన్నారు. కాంగ్రెస్‌తో పాటు అన్ని రాజకీయ పక్షాలను ఈ ధర్నాలో పాల్గొనాల్సిందిగా కోరామన్నారు. ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ, సీపీఎం, సీపీఐ ప్రధాన కార్యదర్శులు సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

ఇంటర్ విద్యార్థుల 'ఉపకార' యాతన

- ఈ–పాస్ వెబ్‌సైట్‌లో కనిపించని జూనియర్ కాలేజీల వివరాలు
- ప్రవేశాల ప్రక్రియ ముగిశాకే లింకు ఇస్తామంటున్న అధికారులు



సాక్షి, హైదరాబాద్: పోస్టుమెట్రిక్ విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తుకు చిక్కులు తప్పడం లేదు. ఈ ఏడాది ముందస్తుగా దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించినప్పటికీ సాంకేతిక సమస్యలు విద్యార్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. 2017–18 విద్యాసంవత్సరానికి దరఖాస్తుల స్వీకరణ జూన్ 20న ప్రారంభం కాగా.. ఈ నెల 30తో గడువు ముగియనుంది. అయితే ఇప్పటివరకు ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఒక్కరు కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించలేదు. వెబ్‌సైట్‌లో సమాచార లోపంతో ఈ పరిస్థితి తలెత్తింది. దీంతో దరఖాస్తులకు తుది గడువు సమీపిస్తుండటంతో విద్యార్థుల్లో ఆందోళన తీవ్రమవుతోంది.

ఈ–పాస్‌తో అనుసంధానం చేయకపోవడంతో..

ఈ–పాస్ వెబ్‌సైట్‌లో కాలేజీల సమాచారాన్ని సంబంధిత బోర్డులు/యూనివర్సిటీలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా జూనియర్ కాలేజీల సమాచారాన్ని ఈ–పాస్ వెబ్‌సైట్‌లో ఇంటర్మీడియెట్ బోర్డు నమోదు చేయాలి. ఇందుకు బోర్డు వెబ్‌సైట్‌ను ఈ–పాస్‌తో అనుసంధానం చేయాలి. ప్రస్తుతం కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతుండటంతో ఈ–పాస్ వెబ్‌సైట్‌తో ఇంటర్మీడియెట్ వెబ్‌సైట్‌ను అధికారులు అనుసంధానం చేయలేదు. దీంతో ఉపకారవేతనాల దరఖాస్తులో బీఐఈ(బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్) ఆప్షన్ కనిపించడం లేదు. కాలేజీల సమాచారం లేకపోవడంతో ఆయా విద్యార్థులు దరఖాస్తును సమర్పించలేక పోతున్నారు. ఈ క్రమంలో పలువురు విద్యార్థులు సంక్షేమ శాఖలకు ఫిర్యాదు చేశారు. ప్రవేశాల ప్రక్రియ ముగియగానే, వచ్చే వారంలో బోర్డు లింకును అనుసంధానం చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

పశుగ్రాస విత్తనాభివృద్ధికి ప్రత్యేక చొరవ

వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వినూత్న పథకాలకు క్షేత్ర స్థాయిలో ఊతమిచ్చేలా రాష్ట్ర వ్యవసాయ శాఖ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని ఆ శాఖ కార్యదర్శి పార్థసారథి అన్నారు. శనివారం సచివాలయంలో సంబంధిత విభాగాల అధిపతులు, అధికారులతో రాష్ట్రంలో నాణ్యమైన పశుగ్రాస విత్తనాల ఉత్పత్తి, లభ్యతపై ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితులను ఉపయోగించుకొని నాణ్యమైన పశుగ్రాస విత్తన ఉత్పత్తి చేపట్టాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకానికి ఉపయుక్తంగా ఉండే నాణ్యమైన పశుగ్రాస విత్తన ఉత్పత్తి చేయాలన్నారు. పశుగ్రాస విత్తనోత్పత్తి ఖర్చు తక్కువగా ఉంటుంది కాబట్టి సన్న చిన్నకారు రైతులకు లాభసాటిగా ఉండనుందన్నారు. తెలంగాణ రాష్ట్ర విత్తన, సేంద్రియ ధృవీకరణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కె.కేశవులు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలతో అధిక పశుగ్రాస దిగుబడులు సాధించి పాడి, గొర్రె, మేకల సంపద సృష్టించవచ్చన్నారు. సమీక్షలో వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ జగన్‌మోహన్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో దక్షిణాది కీలకం

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు
- తెలంగాణలో పూర్తి స్థాయిలో బలపడేందుకు కార్యాచరణ
- ఏపీలో పొత్తులపై ఎన్నికల సమయంలోనే నిర్ణయం



సాక్షి, న్యూఢిల్లీ: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 350 పార్లమెంటు స్థానాల్లో విజయమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ ఇప్పటి నుంచే తగిన కార్యచరణ ప్రణాళిక రూపొందించినట్లు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి దక్షిణాది కీలకం కానుందని, అన్ని దక్షిణ రాష్ట్రాల్లో పూర్తి స్థాయిలో బలపడేందుకు క్షేత్రస్థాయి నుంచి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇప్పటి వరకూ బీజేపీ గెలవని 150 స్థానాలపై ప్రత్యేక దృష్టిసారించినట్టు వివరించారు. ఏపీ, తెలంగాణలో ఒంటరిగా బలపడేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.


ఎన్నికలప్పుడే నిర్ణయం: ఏపీలో బీజేపీ ఒంటరిగా బలోపేతమయ్యేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు మురళీధర్‌రావు తెలిపారు. అందులో భాగంగానే పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఏపీలో త్వరలో పర్యటిస్తారన్నారు. ఏపీలో ఒంటరిగా పోటీ చేయడమా లేక పొత్తులు పెట్టుకోవడమా.. లేదంటే ఎన్నికల తర్వాత పొత్తుపెట్టుకోవడమా అనేది పార్టీ నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణలో బలపడేందుకు అస్త్రాలు..

తెలంగాణలో బీజేపీ బలోపేతానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతే తమ ప్రధాన అస్త్రమని, సరైన సమయంలో పోరాటం ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఎంఐఎం అడుగులకు టీఆర్‌ఎస్ మడుగులొత్తుతూ విమోచన దినోత్సవాన్ని విస్మరిస్తోందని, తాము దాన్ని జరిపితీరుతామన్నారు. రాష్ట్ర పార్టీలో భారీ చేరికలు ఉంటాయని, బీజేపీకి జైకొట్టే వాళ్లందరినీ పార్టీలో చేర్చుకుంటామని చెప్పారు. తమిళనాడు రాజకీయాలు ఓ కొలిక్కి వచ్చాక కేంద్ర కేబినెట్, బీజేపీలో మార్పులు ఉంటాయన్నారు. అప్పుడే పలు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకాలు జరుగుతాయన్నారు.



తనకేమీ తెలియదని తెలుసుకున్నవాడు జ్ఞాని



అహంకారంతో భ్రష్టత్వం

పక్క పేజీలో


సాక్షి ఫ్యామిలీ

హైదరాబాద్

ఆదివారం, 20-8-2017

చిరంజీవి కోడలు సౌభాగ్యవతి.
ఉపాసనకు అన్ని భాగ్యాలూ ఉన్నాయి.
గొప్ప తాతయ్యలు...
మంచి తల్లిదండ్రులు...
బంగారంలాంటి భర్త... అత్తమామలు.
'ఈ బర్త్‌డేకి చిరంజీవికి కోడలిగా...
మీరేమిస్తున్నారు' అని అడిగితే...
చిరంజీవి-చరణ్‌ల అనుబంధాన్ని
గుర్తుచేసుకుంటూ...
'కుటుంబాన్ని సంతోషంగా...
ఉంచుతానని మామయ్యకు ప్రామిస్ చేస్తాను'
అని ఉపాసన అన్నారు.

మామయ్యకు ప్రామిస్





● అత్తమామలు, భర్తతో ఉపాసన

ఆగస్టు 22 చిరంజీవి బర్త్‌డే స్పెషల్ ఇంటర్వ్యూ కోడలు ఉపాసనతో..

● **ఇప్పటివరకూ చిరంజీవిగారు అందుకున్న 'బెస్ట్ గిఫ్ట్స్'లో 'ఉపాసన' అనే బహుమతికి ప్రముఖ స్థానమే ఉంటుంది. మరి.. ఆయన బర్త్‌డేకి మీరు ఇవ్వబోతున్న గిఫ్ట్?**

ఉపాసన: మామయ్య నాకు ఇచ్చిన బెస్ట్ గిఫ్ట్ ఆయన కొడుకు రామ్‌చరణ్. తండ్రి అంటే తనకి చాలా గౌరవం, ప్రేమ. ప్రతి తండ్రీ ఏ కొడుకు నుంచైనా అలాంటి ప్రేమ, గౌరవాన్ని ఆశిస్తాడు. రామ్‌చరణ్ ప్రేమ అతని గుండె లోతుల్లోంచి వస్తుంది. మామయ్య బర్త్‌డే సందర్భంగా తన కొడుకుని, ఫ్యామిలీని ఎప్పుడూ సంతోషంగా ఉంచడానికి ప్రయత్నిస్తానని నేను ఆయనకు ప్రామిస్ చేస్తున్నాను. ఫ్యామిలీని హ్యాపీగా ఉంచడమనేది అందమైన బాధ్యతలా భావిస్తున్నా.

● **చాలా గ్యాప్ తర్వాత చిరంజీవిగారు 150వ సినిమా చేశారు... ఆయన గత సినిమాల స్థాయిలో ఈ సినిమా ఉంటుందా? అంతే కష్టపడి చేయగలుగుతారా? అసలెందుకు చేయాలి వంటి ఫీలింగ్స్ ఏమైనా?**

ఎంతో గ్యాప్ తర్వాత ఆయన్ను స్క్రీన్ మీద చూసినప్పుడు మొత్తం ఫ్యామిలీ అంతా ఎమోషన్ అయ్యారు. వాళ్ల ఆనందం, ఉద్వేగం చూసి, నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి. మామయ్య గురించి నేనేం వర్రీ కాలేదు. కానీ, నా భర్త చిన్న వయసులో అంత పెద్ద ప్రాజెక్ట్‌ను హ్యాండిల్ చేయడం చాలా రిస్క్, టఫ్ అనిపించింది. పైగా, తను హీరోగా ఒక సినిమా చేస్తూ, తండ్రి 150వ సినిమాను నిర్మించడం అనేది ఒత్తిడికి గురి చేసే విషయం. అందుకే 'ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ రామ్‌చరణ్'. మామయ్య సూపర్‌స్టార్. ఆయన కోసం సిల్వర్ స్క్రీన్ ఆరాటంగా ఎదురు చూసింది. ఏం చేసినా అందులో ఆయన మాస్టర్. ఇవాళ ఆడియన్స్ పల్స్ ఎలా ఉందో ఆయనకు తెలుసు. ఎంత పల్స్ తెలిసినా, ఎంత సూపర్ స్టార్ అయినా.. చాలా కష్టపడాలని అర్థమైంది. మామయ్య హార్డ్‌వర్క్ చేస్తారు. 'డబుల్ ఎఫర్ట్' పెడతారు. 'ఖైదీ నంబర్ 150' మా అందరికీ ప్రత్యేకమైన సినిమా. ఆనందానికి గురి చేసిన సినిమా. అదే విధంగా ఎమోషనల్‌గా కనెక్ట్ చేసిన మూవీ.

● **రామ్‌చరణ్‌గారు మీకు 'ప్రపోజ్' చేసినప్పుడు 'మీ నాన్నగారు ఒప్పుకుంటారా?' అని అడిగారా? రెండు కుటుంబాలూ ఎలా రియాక్ట్ అవుతాయో అనే ఒత్తిడి ఏదైనా ఉండేదా?**

ఇలాంటి విషయాల్లో ఏ అమ్మాయి అయినా 'నెర్వస్' అవుతుంది. నేనూ అలానే అయ్యాను. మామయ్య నన్ను కోడలిగా కాదు.. కూతురిలా అంగీకరించారు. అత్తమ్మ, మామయ్య నన్ను చాలా సపోర్ట్ చేశారు. నన్ను ఇంట్లోకి ఆప్యాయంగా ఆహ్వానించారు. నేను ఆప్యాయంగా పెంచుకుంటున్న నా మూగజీవాలను కూడా ఇంట్లోకి అనుమతించారు (నవ్వుతూ).

● **నిజం చెప్పండి.. మీ మామయ్య మంచి యాక్టరా? మీ భర్త రామ్‌చరణా?**

మా మామయ్య మాస్టర్. నా భర్త తన మాస్టర్ దగ్గర మెళకువలు నేర్చుకున్న 'స్టార్ స్టూడెంట్'.

● **'హెల్త్ కేర్' చూస్తున్న లెజెండ్ ప్రతాప్. సి. రెడ్డిగారి మనవరాలు మీరు. 'హ్యాపీ కేర్' (ఎంటర్‌టైన్‌మెంట్) చూస్తున్న లెజెండ్‌కి కోడలు. ఇద్దరు లెజెండ్స్ మధ్య ఉండటం ఎలా అనిపిస్తోంది?**

ఇది నిజంగా గొప్ప విషయం. రామ్ (రామ్‌చరణ్)కు, నాకు బంధం ఏర్పడానికి ఓ కారణం ఉండి ఉంటుందని నమ్ముతున్నాను. ఇద్దరు లెజెండ్‌ల కల, ఆకాంక్షకు తగ్గట్టుగా మేమిద్దరం మా జీవితాన్ని కొనసాగించాలి. వారసత్వం గురించి పట్టించుకోకుండా మేం జస్ట్ అలా జీవితం గడిపేస్తే ఇద్దరికీ గిల్టీగా ఉంటుంది. వారసత్వం తాలూకు బాధ్యతలను మేం నిర్వర్తించాలి. ఆ అధికారాలను తీసుకోవాలి. అదే విధంగా ఆ ఇద్దరినీ ప్రేరణగా తీసుకోవాలి. ఇద్దరు లెజెండ్స్ వారసులుగా మేం వినయంగా కూడా ఉండాలి. మేం ఇద్దరం అలానే ఉంటాం.

● **మీరు మంచి బిజినెస్ ఉమన్‌గా దూసుకెళుతున్నారు. ఒకవైపు హెల్త్ మ్యాగజైన్, మరోవైపు అపోలో లైఫ్ అండ్ అపోలో ఫౌండేషన్ బాధ్యతలు చూసుకుంటున్నారు. మీ కెరీర్ విషయంలో మీ మామయ్యగారి ఎంకరేజ్‌మెంట్ ఎలా ఉంటుంది?**

మా మామయ్యకు నా మీద అపారమైన నమ్మకం. నేనే పని చేసినా బాగా చేస్తానని నమ్ముతారు. అయినప్పటికీ ఇంకా బెటర్‌గా చేయమని ఎంకరేజ్ చేస్తారు. ఉద్యోగం చేసే ఆడవాళ్లంటే మామయ్యకు గౌరవం, నమ్మకం.

● **మీ మావయ్య యాక్ట్ చేసినవాటిలో మీకు బాగా నచ్చిన సినిమాలు?**

ఫస్ట్ 'జగదేకవీరుడు అతిలోక సుందరి'. ఆ తర్వాత 'ఇంద్ర', 'ఠాగూర్' సినిమాలు చాలా ఇష్టం.

● **వేరు వేరు ప్రపంచాలకు చెందిన మీ తల్లిదండ్రులు, చరణ్‌గారి తల్లిదండ్రులు కలిసినప్పుడు ఎలా ఉంటుంది? ఏదైనా సరదా సంఘటనలు ఉంటే షేర్ చేసుకుంటారా?**

నిజమే.. రెండు కుటుంబాల వాళ్లం వేరు వేరు ప్రపంచానికి చెందినవాళ్లం. కానీ, మా ఇద్దరి తల్లిదండ్రులు బాగా కలిసిపోతారు. ఫన్నీ మూమెంట్స్ చాలా ఉన్నాయి. అయితే అవన్నీ పర్సనల్. రెండు కుటుంబాలూ కలిసినప్పుడు టేస్టీ ఫుడ్‌ని ఎంజాయ్ చేస్తాం. ఒకరి కంపెనీ మరొకరికి నచ్చుతుంది.

● **మీ మామయ్యగారి, చరణ్‌గారి అనుబంధం ఎలా ఉంటుంది?**

అద్భుతంగా ఉంటుంది. తండ్రీకొడుకుల మధ్య ఉన్న ఆ అనుబంధాన్ని ఓ తల్లి, భార్య, సోదరి చెప్పలేరు. మాటల్లో చెప్పలేని అనుబంధం వాళ్లది. ఇద్దరికీ ఒకరకంటే మరొకరికి ప్రేమ, గౌరవం. ఆ ప్రేమ, గౌరవాన్ని ఎలా చూపించుకోవాలో ఇద్దరికీ బాగా తెలుసు.

- డి.జి. భవాని



● రామ్‌చరణ్, ఉపాసన పెళ్లి ఫొటో

'మిస్టర్ సి' అలాంటి వ్యక్తే!

● **మీ అమ్మగారు శోభన కామినేని 'పంక్చువల్'. జాతీయ స్థాయి స్క్వాష్ ప్లేయర్ కూడా. మరి.. తనకు అల్లుడిగా స్పోర్ట్స్‌మేన్ రావాలని ఆమె, జమీందారి కుటుంబం నుంచి వచ్చిన మీ నాన్నగారు అనిల్‌కి అలాంటి కుటుంబానికి చెందిన అబ్బాయి అల్లుడవ్వాలని ఉండేదా? చరణ్‌గారి గురించి చెప్పినప్పుడు ఆమె ఎలా రియాక్ట్ అయ్యారు?**

పెళ్లి విషయంలో నా పేరెంట్స్‌కి అలాంటి పట్టింపులు లేవు. నేను బాగా ఇష్టపడి, గౌరవించే వ్యక్తితో పెళ్లి చేయాలనుకున్నారు. ఆ వ్యక్తితో నా జీవితం బాగుండాలనుకున్నారు. 'మిస్టర్ సి' (రామ్‌చరణ్) అలాంటి వ్యక్తే.




● అల్లు అర్జున్

సెట్‌లోకి సూర్యుడొచ్చాడు!

ఎక్కడొచ్చాడు? అసలు ఆకాశమంతా మేఘాలు, చిన్ని చిన్ని చినుకులు, వర్షాలు... వీటి మధ్యలో సూర్యుడికి చోటేది? ఆయన ఇంట్లోకి, సెట్‌లోకి వచ్చే దారేది? అనేగా మీ డౌటు! ఇక్కడ చెబుతున్నది ఆకాశంలో సూర్యుడి గురించి కాదు, వక్కంతం వంశీ సెట్‌లో సూర్య గురించి. అల్లు అర్జున్ హీరోగా లగడపాటి శిరీషా శ్రీధర్ నిర్మిస్తున్న సినిమా 'నా పేరు సూర్య–నా ఇల్లు ఇండియా'. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అల్లు అర్జున్ సూర్య పాత్రలో నటిస్తున్నారు. శుక్రవారం అల్లు అర్జున్ ఈ సెట్‌లోకి ఎంటరయ్యారు. ఇప్పుడు జరుగుతున్నది సెకండ్ షెడ్యూల్. హీరో లేకుండానే ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేశారు. త్వరలో హీరోయిన్ అనూ ఇమ్మాన్యుయేల్ కూడా షూటింగ్‌లో పాల్గొంటారట. హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతుంటే... వీకెండ్స్‌లో ముంబైలో మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయి. విశాల్–శేఖర్ సంగీతమందిస్తున్న ఈ సినిమాలో పాటలు రాయడానికి రామజోగయ్య శాస్త్రి, ఆయనతో దర్శకుడు శనివారం ఉదయం ముంబై వెళ్లారు.

థ్రిల్.. నవ్వుల్

అల్లరి నరేశ్, నిఖిల విమల్ జంటగా జి. ప్రజిత్ దర్శకత్వంలో బొప్పన చంద్రశేఖర్ నిర్మించిన చిత్రం 'మేడమీద అబ్బాయి'. నీలిమ సమర్పకురాలు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుదిదశకు చేరుకున్న సందర్భంగా బొప్పన చంద్రశేఖర్ మాట్లాడుతూ– ''కొత్త కథతో రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సిన్మాలో స్క్రీన్‌ప్లే హైలైట్‌గా ఉంటుంది. థ్రిల్లింగ్‌గా ఉంటూనే నరేశ్ శైలి వినోదం పంచుతుంది. 'గమ్యం, శంభో శివ శంభో' తర్వాత ఆ తరహా సున్నితమైన కథతో నరేశ్ చేస్తున్న చిత్రమిది. తన కెరీర్‌లో మరో మైలురాయిలా నిలుస్తుందనే నమ్మకం ఉంది. సెప్టెంబరు 8న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకరావడానికి ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు. అవసరాల శ్రీనివాస్, జయప్రకాశ్, తులసి, సుధ, 'సత్యం' రాజేష్, నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఉన్ని ఎస్ కుమార్, సంగీతం: షాన్ రెహమాన్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఎం.ఎస్.కుమార్.



● 'అల్లరి' నరేశ్

హింస.. అహింస ఒకేసారి ఎదురైతే..?

మంచు మనోజ్ హీరోగా అజయ్ ఆండ్రూస్ నూతక్కి దర్శకత్వంలో ఎస్.ఎన్. రెడ్డి, లక్ష్మీకాంత్ నిర్మించిన చిత్రం 'ఒక్కడు మిగిలాడు'. అనీషా అంబ్రోస్ హీరోయిన్. సెప్టెంబర్ 8న విడుదల కానున్న ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను శనివారం మంచు లక్ష్మి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ– ''నా తమ్ముడు మనోజ్ నటుడిగా నాకెంతో ఇన్‌స్పిరేషన్ ఇస్తుంటాడు. కొత్త రకం సినిమాలు, పాత్రలు చేయాలనుకుంటాడు. 'మనోజ్ ఇండస్ట్రీకి ఒక వరం' అని నేను భావిస్తున్నాను. దర్శకుడు అజయ్ మంచి హార్డ్‌వర్కర్. నిర్మాతలకు సినిమాల పట్ల మంచి ప్యాషన్ ఉంది'' అన్నారు. ''నేను రెండు పాత్రలు చేయగలనని నమ్మి నాతో సినిమా చేసిన దర్శకుడు అజయ్, నిర్మాతలకు నా కృతజ్ఞతలు. సినిమా అద్భుతంగా వచ్చింది'' అన్నారు మనోజ్. ''హింస, అహింస అనే రెండు అనుభవాలు ఎదురైతే ఆ పరిస్థితులకు తగ్గట్లు ఎలా ప్రవర్తిస్తారో అలా ఉంటుంది మనోజ్‌గారి క్యారెక్టరైజేషన్. ఒక దేశం, రాష్ట్రం, కుటుంబంలో పెద్ద ఫెయిల్ అయితే ఆ ప్రభావం ఆ సమాజం లేదా ఆ కుటుంబంపై ఎలా ఉంటుందనేదే చిత్రకథ. సినిమా కోసం మనోజ్ ఒక దశలో 20 కేజీల బరువు పెరిగారు. ఆ తర్వాత పది కేజీలు తగ్గారు'' అన్నారు అజయ్.



● అజయ్ ఆండ్రూస్, మంచు మనోజ్, మంచు లక్ష్మి, ఎస్.ఎన్. రెడ్డి, లక్ష్మీకాంత్, శివ నందిగం

ఆచార్య దేవోభవ

తనకేమీ తెలియదని తెలుసుకున్నవాడు జ్ఞాని



అధ్యాపకుడు అంటే ఏది చదవాలో అది చదివిస్తాడు. ఏ చదువయినా ఈశ్వరుడి దగ్గరకు చేరుకునేటట్లు చేస్తాడు. గురువు వినీతుడు. శిష్యుడు వినేయుడు. గురువుచేసే మొదటి పని వినయాన్ని నేర్పడం. అసలు విద్య అన్న మాటకు ఒక అర్థం–విత్ అంటే తెలుసుకొనుట. రెండవ అర్థం–నాకేమీ తెలియదని తెలుసుకొనుట. కానీ మానవ నైజం ఏమిటంటే– సరస్వతీ కటాక్షం లేదంటే (నీ కేమీ తెలియదంటే) ఎవ్వడూ ఒప్పుకోడు. లక్ష్మీకటాక్షం (పుష్కలంగా సంపద/డబ్బు) ఉందంటే ఒప్పుకోడు. 'నాకేం తెలుసండీ' అనగలగాలంటే చాలా తెలిసి ఉండాలి. కొన్ని తెలుసుకున్న తరువాత... 'ఎన్ని గ్రంథాలున్నాయి, ఎంతమంది రుషులున్నారు, ఎన్నిదర్శనాలు, ఎంతమంది మహానుభావులు. అవన్నీ చదవడానికి నా జీవితం ఏం సరిపోతుంది. దీనికే సరిపోకపోతే ఇక వాటిని ఎప్పుడు అనుభవంలోకి తెచ్చుకోవాలి... అయ్యబాబోయ్, నాకేం తెలియదండీ' అంటాడు. బాగా తెలిసున్న వాడి లక్షణం నాకేమీ తెలియదని వినయంతో ఉండడం.

సుందరకాండలో సీతమ్మ హనుమని పిలిచి– 'అంతమంది వానరులొచ్చి అటుపక్కన సముద్రపు ఒడ్డున ఉండిపోయారు కదా, నువ్వొకడివే కదా ఇక్కడికి వచ్చావు, రేపు రామ– రావణ యుద్ధం జరిగితే ఎంతమంది వానరులు వస్తారు' అని సందేహం వ్యక్తం చేస్తే హనుమ అంటాడు ''అమ్మా! నీకు తెలుసుకదా, రాణివాసంలోని మహారాణి దగ్గరకు ఎవర్నయినా పంపాల్సి వచ్చినప్పుడు ప్రభువులు తమ దగ్గరున్న సేవకుల్లో అందరికన్నా పనికిమాలిన వాడెవడో వాడిని పంపిస్తారు. అమ్మా, సుగ్రీవుడు నన్ను పంపించాడంటే–నాతో సమానులు, నాకన్నా అధికులున్నారు కానీ, నాకన్నా తక్కువ వాళ్ళు అక్కడ లేరమ్మా'' అన్నాడు. అదీ వినయం. అందుకే హనుమ పాదాలు పట్టుకుంటే బుద్ధి, వినయం లభిస్తాయంటారు.

కంచి కామకోటి పీఠాధిపతి శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారిని శిష్యులొకసారి 'మిమ్మల్ని జగద్గురువని సంబోధించాలని ఉంది... అలా పిలవొచ్చా– అని అడిగారు. దానికాయన ''జగద్గురువంటే ఒక సమాసం ప్రకారం 'జగత్తునంతా గురువుగా కలిగినవాడు' అనే అర్థంలో నేను జగద్గురువునే. ఎందుకంటే ఇంతమంది నేను ప్రతిరోజూ నేర్చుకుంటున్నాను క అన్నారు. అదీ ఆయన వినయం.

శిష్యుడు అంటే శిక్షింపబడేవాడు. ఉండి ఇంద్రియములు శిక్షింపబడిన వా గురువుగారి పేరు వినబడినా, ఆయన ఇంద్రియాలు అదుపులోకి రావాలి. చూ

నిర్వహణ: డి.వి.ఆర్. భాస్కర్

జెన్‌పథం

లోటుపాట్లు అనేవే లోపం!!

ఆయన ఓ గురువు. చిత్రకారుడు కూడా. ఆయన ఓ బొమ్మ గీస్తున్నారు. దగ్గరలోనే ఓ శిష్యుడు నిల్చుని చూస్తున్నాడు. అంతేకాదు, మధ్యమధ్యలో అతను విమర్శిస్తున్నాడు కూడా.

గురువుగారు ఎలాగైతేనేం బొమ్మ గీశారు. అదేమంత గొప్పగాలేదు. ఇద్దరిలోను దిగులు.

దేనినైనా చక్కగా చేసే తన గురువు ఈరోజు ఎందుకు సరిగ్గా గీయలేదు? ఆయనకు ఏమైంది? అని ఆలోచించాడు శిష్యుడు.

గురువు కూడా రకరకాలుగా ఆలోచించి గీసినా అదేమంత చక్కగా అమరలేదు. ఆయన దిద్దేకొద్దీ అది మరింత పిచ్చిగా తయారవుతోంది.

శిష్యుడు బొమ్మ బాగులేదని చెప్తూ వచ్చాడు.

చివరికి వర్ణాలన్నీ అయిపోయాయి. ''వెళ్లి కాస్త వర్ణాలు తీసుకురా....''అని చెప్పారు గురువు శిష్యుడితో.

శిష్యుడు లేచి వెళ్ళాడు.

గురువు తనదగ్గరున్న కుంచెలను మారుస్తున్నారు.

కాసేపటికి శిష్యుడు వచ్చాడు. శిష్యుడికి ఆశ్చర్యం వేసింది. బొమ్మ పూర్తి అయిపోయింది. అద్భుతంగా ఉంది.

''గురువుగారూ! బొమ్మ చాలా గొప్పగా ఉంది...'' అన్నాడు ఆనందంతో.

గురువు నవ్వుతూ ''నువ్వు ఇక్కడే ఉండటంతో ఆ సమస్య తలెత్తింది. నువ్వు చూస్తున్నావు అనే విషయం నన్ను ఏదో చేసింది. ఆ భావంతోనే బొమ్మ సరిగ్గా రాలేదు. పక్కన విమర్శించే ఓ మనిషి ఉంటే ఏ సృష్టీ సరిగ్గా రాదు. మనసులో ప్రశాంతత ఉండదు. ఆత్మ ప్రశాంతంగా లేకుంటే సృష్టిలో క్రమం తప్పుతుంది. పూర్ణత్వం రాదు... నువ్వు వెళ్ళిపోయావు. నాలో నాపై ఉన్న నిషేధం, ఒత్తిడి పోయాయి. ఆ స్థితిలో చిత్రం చక్కగా రూపుదిద్దుకుంది. పూర్ణత్వం ఏర్పడాలనే తలపే అపూర్వాన్ని పుట్టిస్తుంది. మనస్సుని నిండుగా అర్పించినప్పుడు లోటుపాట్లు పటాపంచలవుతాయి. అందుకే అంటున్నా, లోటు అనేదే ఓ లోపం. అది ఉన్నంతవరకూ ఏదీ పూర్ణం కాదు. అర్ధమనస్సుతో ఏదీ చేయకూడదు. సహజత్వం అనేదే పూర్ణత్వం. సహజంగా చేసేదేదైనా పరిపూర్ణమే'' అన్నారు.

- యామిజాల జగదీశ్



వరా

ఆగస్ట్ 24, గురువార హిరణ్యాక్షుడనే రాక్షసుని వతారం దాల్చిన రోజుకే వ దినాన శ్రీమహావిష్ణువును వ పురాణం లేదా విష్ణు సహస్రనా పంచలై, అనేకమైన శుభఫలితా మైన వరాహస్వామి ఆలయంలో తాయి. తిరుమలలో కొలువై ఉన్న స్వామివారి గుతా ప





ఎప్పుడూ
ని చూసి
నుక'

వినయం
డు శిష్యుడు.
కనబడినా
డకూడనిది



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

కన్ను చూడదు, స్మరించకూడనివి మనసు స్మరించదు, వినకూడనివి చెవులు వినవు. అలా ఇంద్రియాలను శిక్షించుకుని, నిగ్రహించుకుని, శమదమాదులు నేర్చుకుని గురువు ముందు కూర్చున్నవాడు శిష్యుడు.

అందుకే శంకరాచార్యులవారు షట్పదీ స్తోత్రం చేస్తూ 'నా అవినయాన్ని తీసేసి వినయాన్ని కటాక్షించు' అన్నారు. మొదట వినయం నేర్పినవాడు గురువు, ఆయన అధ్యాపకుడు. చదువు నేర్పుతాడు.

ఉపాధ్యాయుడు అని మరో పేరు. అనేకమైన క్రియాకలాపాల వల్ల గురువు ఇన్ని పేర్లతో పిలవబడతాడు. లౌకికంగా అర్థం చెప్పాలంటే – కొంత ద్రవ్యాన్ని జీతంగా తీసుకుని పాఠం చెప్పేవాడు ఉపాధ్యాయుడు అని. మరొక అర్థంలో – కుమారుడికి ఉపనయనంచేసే తండ్రి చెపుతున్నట్లుగా ''ఉపేధ్య–తస్మాత్ అధీయతా'' ఉపేధ్య అంటే వెళ్ళు. ఆయన దగ్గరకు వెళ్ళు, తస్మాత్ అధీయతా.. ఇప్పుడు ఆ మహానుభావుడి దగ్గరకువెళ్ళి నేర్చుకో అని తండ్రి ఎవరివంక చేయి చూపించి పంపుతాడో, ఎవరు వేదం నేర్పుతారో ఆయన ఉపాధ్యాయుడు.

సాక్షి ఫ్యామిలీ
సన్నిధి
హైదరాబాద్
ఆదివారం
20-8-2017

ఉపశమనం

రుణబాధలు పీడిస్తున్నాయా?

నిత్యం కొందరికి ఆదాయానికీ వ్యయానికీ పొంతన ఉండదు. ఏదో ఒక ఇబ్బంది ముంచుకొస్తూ అప్పుల ఊబిలోకి నెట్టేసే పరిస్థితులు ఎదువుతూ ఉంటాయి. ఇలాంటి సమస్యను అధిగమించాలంటే...
● ప్రతిరోజూ అంగారక స్తోత్రాన్ని పఠించాలి. మంగళవారం రోజున పురోహితులకు ఏడు కిలోల కందులు, ఒకటిన్నర కిలోల బెల్లం, ఎర్రని వస్త్రాలు తగిన దక్షిణతో కలిపి దానంగా ఇవ్వాలి ● సోమవారం ప్రదోష సమయంలో శివాలయానికి వెళ్లి, శివలింగానికి వరిపిండితో అభిషేకం చేయించాలి. లేదా ఇంట్లోనే పూజామందిరంలో శివలింగాన్ని ప్రతిష్ఠించి వరిపిండితో అభిషేకం చేసుకోవచ్చు. ఈ పరిహారాన్ని కనీసం పదకొండు వారాలు పాటించాల్సి ఉంటుంది ● శ్రీ లక్ష్మీనృసింహ రుణ విమోచన స్తోత్రాన్ని అనుదినం పఠించాలి. వీలుంటే నారసింహ క్షేత్రాన్ని దర్శించుకుని, స్వామివారికి చందనం. పూలు, పాలు, తేనె, పానకం సమర్పించాలి ● శుక్రవారం రోజున ఆకలితో ఉన్నవారు తారసపడితే వారికి తృప్తిగా భోజనం పెట్టండి. కనీసం ఐదు ఆదివారాలు ఆవుకు బెల్లం కలిపి చేసిన రొట్టెలు స్వయంగా తినిపించండి ● ఇంట్లో నగదు, విలువైన వస్తువులను భద్రపరచే బీరువా, క్యాష్‌బాక్స్ వంటి వాటిలో చిన్న సైజులో ఉండే చింతచెట్టు కొమ్మను కూడా ఉంచండి. బీరువా, క్యాష్‌బాక్స్‌లలో ఏడు దేగ ఈకలను ఉంచినా ఫలితం ఉంటుంది.

- పన్యాల జగన్నాథ దాసు

సువార్త

అహంకారంతో భ్రష్టత్వం

పరుగెత్తడం గొప్ప విషయమే, కాని పరుగెత్తుతూ పడిపోకుండా చూసుకోవడమూ ముఖ్యమే. పరుగు పందెంలో పాల్గొనేవారికి కోచింగ్ ఇచ్చే నిపుణులు కాలు మడతపడి పోకుండా ఎలా పరుగెత్తాలో మెలకువలు చెబుతారు. అపొస్తలుడైన పౌలు కూడా 'తాను నిలుచున్నానని తలంచేవాడు పడిపోకుండా జాగ్రత్తపడాలి' అంటాడు (1కొరింథీ 10:12). హిమాలయ శిఖరాన్ని కూడా పడేయగల శక్తి అహంకారానిది. విశ్వాసుల ఆత్మీయ పురోభివృద్ధికి అడ్డుపడే ప్రధాన శత్రువు అహంకారం. విశ్వాసులుగా, సేవకులుగా దేవుని రాజ్య నిర్మాణంలో భాగంగా మనం చేసేదంతా దేవుడిచ్చే శక్తితోనే సాధ్యమవుతోందని మర్చిపోయి, 'ఇదంతా నా ప్రతిభే!' అని భావించిన మరుక్షణం నుండి పతనం ఆరంభమవుతుంది. ఈ స్వాతిశయమే భ్రష్టత్వంలో పడవేస్తుంది. లోకంలో ఎదుర్కొనే ప్రతిరోదననూ జయించే ఆత్మీయశక్తిని దేవుడు విశ్వాసిలో, సేవకుల్లో నిక్షిప్తం చేశాడు. అయితే 'అహంకారం' ఆ శక్తిని దొంగిలించి లేదా నిర్వీర్యపర్చి మనల్ని ఆత్మీయంగా బలహీనుల్ని చేస్తుంది. చూస్తూండగానే పతనం అంచులకు లాక్కుపోతుంది. మన చిన్న చిన్న విజయాలు, ఆర్జించిన జ్ఞానం, అనుకోకుండా కలిసొచ్చిన సిరి, అహం విజృంభించబడడానికి చాలాసార్లు దోహదం చేస్తుంది. ఆదిమకాలంలో ప్రపంచంలోనే అత్యంత గొప్ప మేధావిగా పేరుగాంచిన గమలీయేలు పాదాల వద్ద జ్ఞానాభ్యాసం చేసిన పౌలు, ఎన్నడూ అతిశయించలేదు. దేవుడిచ్చిన పరలోక భాగ్యం, పరలోక జ్ఞానం ముందు తన ఈ లోకజ్ఞానం 'వ్యర్థ పదార్థమే'నని ఆయన ప్రకటించాడు. అపరిచితులున్న కొత్త కొత్త ప్రాంతాలకు కూడా వెళ్ళి అక్కడ పరిచర్య చేసి కొత్తవిశ్వాసులతో చర్చిలు స్థాపించిన ఘనవిజయాలు పరిచర్యలో చవిచూసినా, నరకానికి పాత్రుడనైన తనను పరలోక పౌరుడిగా మార్చిన యేసుక్రీస్తు ప్రేమకు తాను రుణం తీర్చుకొంటున్నానన్నాడే తప్ప అదంతా తన ప్రతిభ అని ఎన్నడూ పొంగిపోలేదు.



బైబిలులోని కొత్త నిబంధన పుస్తకాల్లో సగం పౌలు రాసినవే! ఈనాడు క్రైస్తవంగా లోకం అర్థం చేసుకొంటున్న ఆత్మీయ సంగతులన్నీ ఆయన ఆవిష్కరించినవే! అంతటి మేధావి అయినా పౌలు, యేసుక్రీస్తు ప్రేమను అందరికీ పంచేందుకు తనను తాను మనుషులందరికీ దాసునిగా మారానని రాసుకున్నాడు (1 కొరింథీ 9:22). ఈ రెండువేల ఏళ్ళ క్రైస్తవ చరిత్రలో అపొస్తలుడైన పౌలు చేసినంత పరిచర్య ఎవరూ చేయలేదు, ఆయనలాగా శ్రమించినవారూ లేరు. అంతటివాడే తాను బానిసనని చెప్పుకుంటే, కొద్దిపాటి పరిచర్యకే కాలరెగరవేసే వారినేమనాలి? వినయం, సాత్వికత్వం, ప్రేమ, మృదుభాష్యమే విశ్వాసి లక్షణాలు.

- రెవ.డా.టి.ఎ.ప్రభుకిరణ్

సందర్భం

హ జయంతి

ం: భూమిని చాప చుట్టలా చుట్టిన
సంహరించడానికి విష్ణుమూర్తి వరాహా
రాహ జయంతి అని పేరు. ఈ పర్వ
రాహావతారంలో పూజించడం, వరాహ
మ పారాయణ చేయడం వల్ల పాపాలు పటా
లనిస్తుంది. ఈవేళ మధురలోని అతి ప్రాచీన
విశేషమైన పూజలు, ఉత్సవాలు జరుగు
భూ వరాహస్వామి ఆలయంలో కూడా
కి విశేషపూజలు, పంచామృతాభిషేకాలు జరు
యి. వరాహ జయంతిని జరుపుకునేవారు
గలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం వేళ
కలశంలో వరాహస్వామిని ఉంచి, పండి
తులకు దానం ఇచ్చి, వారి ఆశీస్సులం
దుకోవాలి. వరాహస్వామి ప్రతిమ
లభించనివారు వస్త్ర, వస్తు
దానాలు కూడా చేయ
వచ్చు.

సాక్షి

హైదరాబాద్
ఆదివారం | ఆగస్టు | 20 | 2017
www.sakshi.com

FOCUS 10 ఫోకస్

గోపీ పరీక్ష తర్వాతే...

సహజంగానే గోపీచంద్ అకాడమీకి ఇప్పుడు ఉన్న గుర్తింపు, పేరు ప్రఖ్యాతులు అందరినీ ఆకర్షిస్తున్నాయి. దాంతో తమ పిల్లలు అక్కడ చేరితే చాంపియన్లుగా మారతారనే భావన చాలా మంది తల్లిదండ్రుల్లో ఉంది. అందుకే నేరుగా తీసుకొచ్చి అకాడమీలో చేర్పించేందుకు పెద్ద సంఖ్యలో అక్కడికి వస్తున్నారు. అయితే గోపీచంద్ చెప్పిన దాని ప్రకారం... గత మూడేళ్లుగా అకాడమీలో దాదాపుగా అడ్మిషన్లు ఆగిపోయాయి. బేసిక్స్ నేర్చుకునే లెర్నర్స్ విభాగంలోనైతే ఎవరినీ తీసుకోవడం లేదు. కొంత మంది పెద్ద స్థాయి సిఫారసులతో వచ్చినా సరే వారికి కూడా నో ఎంట్రీనే. అయితే ప్రాథమిక స్థాయిలో అప్పటికే చెప్పుకోదగ్గ ప్రదర్శన కనబర్చిన వారిని తీసుకొని మరింతగా సానబెట్టే అవకాశం మాత్రం ఇక్కడ ఉంది. అదీ గోపీచంద్ స్వయంగా తనదైన శైలిలో ఆటలో పరీక్ష నిర్వహించి సంతృప్తి చెందిన తర్వాత మాత్రమే వారికి అవకాశం లభిస్తుంది. అసాధారణ ప్రతిభ ఉందంటూ వచ్చే కొందరికి కూడా ఇదే వర్తిస్తుందని ఆయన అంటున్నారు.



టాప్ స్టార్స్ సింధు, సాయిప్రణీత్, శ్రీకాంత్‌లతో కోచ్ గోపీచంద్

క్రమశిక్షణకు కేరాఫ్...

అగ్రశ్రేణి క్రీడాకారుడిగా గుర్తింపు తెచ్చుకొని ఉండవచ్చు... అప్పటికే పెద్ద టోర్నీలలో వరుస విజయాలు సాధిస్తూ ఉండవచ్చు... కానీ అకాడమీలో క్రమశిక్షణ విషయానికి వచ్చేసరికి మాత్రం అంతా ఒక్కటే. ఏ ఒక్కరూ తమ పరిధి దాటి ప్రవర్తించేందుకు ఏమాత్రం అవకాశం లేదు. తమకు ఇచ్చిన షెడ్యూల్‌ను కచ్చితంగా, సమర్థంగా పాటించాల్సిందే. ఇన్నేళ్లలో క్రమశిక్షణకు సంబంధించి అకాడమీ నుంచి ఒక్క ఫిర్యాదు కూడా రాకపోవడం విశేషం. తాను కూడా ఈ అంశంలో కఠినంగా వ్యవహరిస్తానని గోపీచంద్ అన్నారు. సాధారణంగా ఇలాంటి వ్యవస్థలో వాతావరణం చెడగొట్టేవారు ఒకరో, ఇద్దరో కచ్చితంగా ఉంటారు. అలాంటి వారిని గుర్తించి పక్కన పెట్టేయడం చాలా అవసరం. ఇక్కడ ట్రైనింగ్ కూడా పూర్తిగా నేను ఇచ్చిన ప్రణాళిక ప్రకారమే సాగాలి. కొంత మంది ఆటగాళ్లు బయట గెలిచి రాగానే ఇలా కాదు అలా ఆడాలి అన్నట్లుగా తమ షెడ్యూల్ తామే మార్చుకునే ప్రయత్నం చేస్తారు. లేదంటే జూనియర్లకు సలహాలిస్తూ మాస్టర్‌లా మారే ప్రయత్నం చేస్తారు. కానీ అలా ప్రవర్తిస్తూ క్రమశిక్షణ ఉల్లంఘించే అవకాశం నేను అసలే ఇవ్వను అని ఆయన చెప్పారు.



షట్లర్స్ ఫ్యాక్టరీ...

చాంపియన్లను తయారు చేస్తున్న పుల్లెల గోపీచంద్ అకాడమీ

అన్ని స్థాయిలలో విజేతలుగా నిలుస్తున్న ఆటగాళ్లు

సంవత్సరాల శ్రమకు లభిస్తున్న ఫలితాలు • భవిష్యత్తులో మరింత మంది స్టార్లు

అది హైదరాబాద్ గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీ ప్రాంగణం... సుదీర్ఘంగా సాగిన ప్రాక్టీస్ తర్వాత లభించిన కొద్ది పాటి విరామ సమయం... ఆ కొద్ది సమయంలోనే తమ పరిచయం, తాము వచ్చిన కారణం, తమ ఆలోచనలను గోపీచంద్‌తో పంచుకునేందుకు పలువురు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు. అందులో ఎక్కువ మంది ప్రముఖ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు. గోపీచంద్ అనుమతిస్తే అకాడమీతో జత కూడేందుకు... ఏదో రూపంలో స్పాన్సర్‌షిప్ అందజేసేందుకు వచ్చిన వారే. దానికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను వారు చర్చిస్తున్నారు. మరికొందరు ఆటగాళ్ల బ్రాండింగ్ గురించి, ఇతర ప్రచార కార్యక్రమాల గురించి మాట్లాడాలని ఆశిస్తున్నారు. గోపీచంద్‌కు ఇటీవల ఇది రొటీన్‌గా మారిపోయింది. రియో ఒలింపిక్స్‌లో సింధు రజతం నెగ్గిన తర్వాత ఇలాంటి వాటి కోసం ఆయన ప్రత్యేకంగా సమయం కేటాయించాల్సి వస్తోంది.

ఒకప్పుడు ఇదే అకాడమీ నిర్మాణం కోసం సహకారం కావాలంటూ ఆయన ఎక్కని, దిగని మెట్టు లేదు. అడగని కార్పొరేట్ సంస్థ లేదు. ఒక రకమైన లెక్కలేనితనంతో చిన్న చూపు చూసినవారు కొందరైతే... అసలు బ్యాడ్మింటన్‌ను ఎవరు పట్టించుకుంటారంటూ మొహం మీదే అనేసిన వారు మరెందరో. అయితే వారి మాటలు గోపీచంద్ లక్ష్యాన్ని మార్చలేదు. చాంపియన్లను తయారు చేయాలన్న తన పట్టుదల ముందు అవన్నీ చిన్న చిన్న విఘ్నాలుగా కనిపించాయే తప్ప... మనకెందుకులే ఇదంతా అంటూ కాడి పడేయాల్సినంతగా భయపెట్టలేదు. కష్టాలు, సమస్యలు ఎన్ని చెప్పకున్నా... చివరకు ఫలితాలతోనే తనను ప్రపంచం అంచనా వేస్తుందని ఆయనకు బాగా తెలుసు. అందుకే వెనకడుగు వేయలేదు. ఒక్కో అడుగు వేసుకుంటూ తన కలను నిజం చేసుకున్నారు. అకాడమీ నుంచి అత్యుత్తమ ఆటగాళ్లను తయారు చేయడంలో విజయవంతమయ్యారు.

సైనా నెహ్వాల్, పీవీ సింధు, పారుపల్లి కశ్యప్, కిడాంబి శ్రీకాంత్, గురుసాయిదత్, సాయిప్రణీత్, సిక్కి రెడ్డి... ఈ జాబితా ఇంతటితో ఆగిపోలేదు. రుత్విక శివాని, మేఘన, రాహుల్ యాదవ్... తదితరులు దీనికి కొనసాగింపు... గాయత్రి, సామియా, విష్ణు...ఇది రాబోయే విజేతల వరుస... ఒకరా, ఇద్దరా బ్యాడ్మింటన్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తున్న వారిలో ఎక్కువ మంది గోపీచంద్ అకాడమీ నుంచి వచ్చినవారే. భారత బ్యాడ్మింటన్‌కు కేంద్రంగా మారిన ఈ అకాడమీపై 'సాక్షి' స్పెషల్ ఫోకస్....

మొహమ్మద్ అబ్దుల్ హాది

గోపీచంద్ 2004 నవంబర్‌లో ఆటగాడిగా ఆఖరి సారిగా ఒక అంతర్జాతీయ టోర్నమెంట్ బరిలోకి దిగారు. హైదరాబాద్‌లోనే జరిగిన ఆసియా శాటిలైట్ టోర్నీలో విజేతగా నిలిచారు. అప్పటికే వరుస గాయాలకు పదే పదే జరిగిన శస్త్ర చికిత్సల తర్వాత పునరాగమనంలో గెలిచిన టైటిల్ అది. ఈ విజయం తర్వాత ప్రధాన టోర్నీలలో మళ్లీ గెలవడం సాధ్యం కాదని ఆయనకు అర్థమైంది. దాంతో ప్లేయర్‌గా కెరీర్ ముగిసింది.

అదీ ఆరంభం...

2001లో గోపీచంద్ ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌గా నిలిచే సమయానికి భారత్‌లో బ్యాడ్మింటన్‌కు సౌకర్యాల పరంగా అనుకూల వాతావరణం ఏమీ లేదు. తర్వాతి మూడేళ్లలో కూడా పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. హైదరాబాద్‌లో కూడా ఎల్బీ ఇండోర్ స్టేడియం మినహా మరో చెప్పుకోదగ్గ వేదిక లేదు. ఇలాంటి స్థితిలో ఆడిన గోపీచంద్... మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే ఇంకా ఎక్కువ మంది బ్యాడ్మింటన్‌లో వెలుగులోకి రావొచ్చని నమ్మారు. అదే ఆలోచనతో కోచ్‌గా మారి బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

ప్రభుత్వ సహకారంతో...

2004లోనే అప్పటి 'శాప్' మేనేజింగ్ డైరెక్టర్ సుమితా దావ్రా చొరవ చూపించి రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గోపీచంద్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చారు. దీని నిర్వహణ కోసం ప్రభుత్వం వైపు నుంచి ఏడాదికి రూ. 10 లక్షల చొప్పున ఇచ్చేందుకు కూడా అంగీకరించారు. ఇందులో పెద్ద మొత్తం ఇండోనేసియా కోచ్‌కే చెల్లించాల్సి వచ్చేది. కొంత మంది వర్ధమాన షట్లర్లు, కొత్తవారితో కలిసి 30 మందితో అకాడమీ ప్రారంభమైంది. సంవత్సరం పాటు ప్రభుత్వ నిధులతో అకాడమీ నడిచింది. కానీ ఆ తర్వాత ఆ మొత్తాన్ని కొనసాగించేందుకు వేర్వేరు కారణాలతో ప్రభుత్వం ఆసక్తి చూపించలేదు. దాంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. ఈ దశలో గోపీచంద్ సొంత డబ్బులతోనైనా అకాడమీని నడిపించాలని పట్టుదల ప్రదర్శించారు. 2008 వరకు సొంత డబ్బును ఎక్కువ మొత్తంలో ఖర్చు పెట్టాల్సి వచ్చింది.

అత్యుత్తమంగా...

ప్రపంచ స్థాయి కోర్టులు, శిక్షణ, జిమ్, ఫిజియోలు, డైటింగ్... ఇలా ప్రతీ అంశంలో గోపీచంద్ అకాడమీ సౌకర్యాలపరంగా 'ది బెస్ట్'గా నిలుస్తుంది. పదేళ్ల వయసు ఉన్న చిన్నారుల నుంచి రియో ఒలింపిక్స్ రజత పతక విజేత పీవీ సింధు వరకు ప్రస్తుతం అందరికీ ఇక్కడ శిక్షణ కొనసాగుతోంది. 2008లో ఏర్పాటైన అకాడమీకి తోడు అవుటర్ రింగ్‌రోడ్ జంక్షన్ సమీపంలో 2016లో భారత క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో గోపీచంద్ రెండో అకాడమీ కూడా ఏర్పాటైంది. రెండు అకాడమీల్లో కలిపి 150 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. ఆటగాళ్లందరినీ మొత్తం 6 గ్రూప్‌లుగా విభజించారు. సింధు, శ్రీకాంత్ తదితర ఆటగాళ్ల కోచింగ్ గోపీ పర్యవేక్షణలోనే జరుగుతుంది. గోపీ కాకుండా మరో 15 మంది కోచ్‌లు పని చేస్తున్నారు. వీరంతా మిగతా గ్రూప్‌లలోని ఆటగాళ్లకు కోచింగ్ ఇస్తారు.

నోయిడాలో కూడా...

హైదరాబాద్‌లో గోపీచంద్ అకాడమీ సూపర్ సక్సెస్ తర్వాత దేశవ్యాప్తంగా కూడా తమ వద్ద అలాంటి అకాడమీలు ఏర్పాటు చేయాలని, ఎంత డబ్బయినా వెచ్చిస్తామని ఆయనకు అనేక ఆఫర్లు వచ్చాయి. అయితే అందులో చాలా వాటిని గోపి తిరస్కరించారు. 'వీళ్లంతా ఇలా పెట్టుబడి పెట్టగానే అలా లాభం మొదలు కావాలని భావించేవాళ్లే. క్రీడల్లో అది సాధ్యం కాదు. దానిని పక్కా వ్యాపార దృష్టితో వారు చూశారు. అందుకే అంగీకరించలేదు' అని గోపీచంద్ చెప్పారు. తన ఆలోచనలకు తగినట్లుగా, కేవలం మంచి ఫలితాలు రావాలనే నమ్మకంతో ముందుకు వచ్చిన వారితో కలిసి న్యూఢిల్లీ సమీపంలోని నోయిడాలో ఆయన అకాడమీని ఏర్పాటు చేశారు. గోపీచంద్ పేరును జోడిస్తూ గ్వాలియర్, వడోదర, తణుకు, సేలంలలో కూడా అకాడమీలు ఉన్నా... వాటిలో ఆయన భాగస్వామ్యం లేదు. అవసరమైనప్పుడు ఆయన తగిన మార్గనిర్దేశనం చేస్తుంటారు.

నిధుల వేటలో...

అకాడమీ నిర్మాణం కోసం అప్పటికే గోపీచంద్‌కు ప్రభుత్వం 5 ఎకరాల స్థలం కేటాయించినా... ఆర్థిక సమస్యలతో అటువైపు దృష్టి పెట్టలేదు. అయితే 2006లో జాతీయ జట్టు చీఫ్ కోచ్‌గా ఎంపికయ్యాక శిక్షణ పరిధి మరింత పెరిగింది. మరోవైపు ప్రభుత్వానికి చెందిన గచ్చిబౌలి అకాడమీలో నిర్వహణ గురించి కొన్ని సమస్యలు తలెత్తాయి. దాంతో అన్ని సౌకర్యాలతో కొత్త అకాడమీని నిర్మించాలని గోపీచంద్ నిర్ణయించుకున్నారు. అయితే ఎన్ని ప్రయత్నాలు చేసినా అండగా నిలిచేందుకు ఎవరూ ముందుకు రాలేదు. దాంతో అప్పటికి కొద్ది రోజుల క్రితమే కట్టుకున్న ఇల్లును గోపీచంద్ కుదువ పెట్టారు (2012లో ఈ అప్పు తీరింది). అయితే ఆ మొత్తం ఏమాత్రం సరిపోలేదు. చివరకు ప్రముఖ వ్యాపారవేత్త నిమ్మగడ్డ ప్రసాద్ అండగా నిలవడంతో గోపీచంద్ కల సాకారమైంది. ఆయన రూ. 4.5 కోట్లు అకాడమీ కోసం ఇచ్చారు. చివరకు 2008లో నిమ్మగడ్డ ఫౌండేషన్–పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభమైంది. క్రీడా పరికరాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన 'యోనెక్స్' మొదటి నుంచీ అకాడమీకి అండగా నిలుస్తోంది. ఇక్కడి ఆటగాళ్ల శిక్షణ కోసం పెద్ద సంఖ్యలో అవసరమైన షటిల్స్‌ను ఉచితంగా సరఫరా చేయడంతో పాటు గుర్తింపు తెచ్చుకున్న షట్లర్లకు పూర్తి స్థాయిలో కిట్ కూడా అందజేస్తోంది. ఇది తమపై ఆర్థిక భారాన్ని తగ్గించిందని గోపీచంద్ చెబుతారు. అంతా బాగున్న సమయంలో కొంత మంది తప్పుదోవ పట్టించిన కారణంగా మధ్యలో ఒకసారి భూమి వెనక్కి ఇమ్మంటూ ప్రభుత్వం నుంచి నోటీసు వచ్చింది. దాని కోసం కోర్టులో పోరాడాల్సి వచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి రోజు అధికారికంగా పూర్తి స్థాయిలో అకాడమీ భూమి మా చేతికొచ్చింది. సమస్యలను అధిగమించి దీనిని సమర్థంగా నడిపించడంలో గవర్నర్ నరసింహన్‌తో పాటు ఐఏఎస్ అధికారులు ఎస్పీ సింగ్, ఎల్వీ సుబ్రహ్మణ్యం, కమల్‌వర్ధన్ రావు ఎంతో సహకరించారు అని గోపీచంద్ అన్నారు.



లండన్ ఒలింపిక్స్ తర్వాతే

2008లో అకాడమీ ప్రారంభమైనా నిర్వహణ కోసం చెప్పుకోదగ్గ మద్దతు లభించలేదు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో సైనా నెహ్వాల్ కాంస్య పతకం సాధించడంతో ఒక్కసారిగా పరిస్థితి మారింది. ఇక్కడ మెరికల్లాంటి షట్లర్లను తయారు చేసే అవకాశం ఉందని అంతా గుర్తించారు. భవిష్యత్తు విజయాల్లో తాము కూడా భాగం కావాలని అనేక కంపెనీలు భావించాయి. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ కూడా ఆ తర్వాత భాగంగా మారింది. స్వచ్ఛంద సంస్థలు కూడా ఆసక్తి కనబర్చాయి. ఇక స్పోర్ట్స్ అథారిటీ, భారత బ్యాడ్మింటన్ సంఘం రెగ్యులర్‌గా జాతీయ జట్టు శిక్షణ శిబిరాలు ఇక్కడే ఏర్పాటు చేయడంతో అకాడమీకి ఆర్థిక భారం తగ్గింది. ఇక గత ఏడాది 'రియో'లో సింధు పతకం తర్వాతనైతే పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

దీర్ఘకాలిక లక్ష్యాలు...

ఇప్పుడు అకాడమీ నుంచి వరుస విజయాలతో కీర్తి కనకాదులు సొంతం చేసుకుంటున్నవారు ఒక్క రోజులో స్టార్లుగా మారిపోలేదు. ఎన్నో ఏళ్ల శ్రమ, పట్టుదల వాటి వెనక ఉన్నాయి. గోపీచంద్ కూడా అందరికీ ఇదే చెబుతారు. కఠోర ప్రాక్టీస్, సరైన డైట్, రోజూవారీ క్రమశిక్షణ... ఈ మూడింటిని ఒక వారమో, నెల రోజులో కాకుండా కనీసం పదేళ్ల పాటు ఒకే తరహాలో కొనసాగించగలవారు మాత్రమే ఆటలోకి అడుగు పెట్టాలి. ఇన్‌స్టంట్‌గా కాకుండా సుదీర్ఘ లక్ష్యాలతో శ్రమిస్తేనే ఫలితాలు ఆశించవచ్చు. అంతే కానీ ఉత్సాహంతో రావడం, కొద్ది రోజులకే ఇంకా చాంపియన్ కావడం లేదని భావిస్తే ఏ అకాడమీ కూడా ఏమీ చేయలేదు అని ఆయన అంటారు.

ఒక్క రూపాయి జీతం కూడా తీసుకోలేదు...

'సొంత అకాడమీ ఉంటూ జాతీయ జట్టు చీఫ్ కోచ్‌గా ఎలా పని చేస్తావు' అని చాలా మంది నన్ను ప్రశ్నించారు. నిజానికి అది నాకు ఒక పదవి మాత్రమే. హోదా ఎలా ఉన్నా అత్యుత్తమ ఆటగాళ్లను తయారు చేయడమే నా పని. ఏ అకాడమీ నుంచి ఆటగాళ్లు వచ్చినా చివరకు వారు భారతదేశానికే ప్రాతినిధ్యం వహిస్తారు. దేశం కోసం పతకం గెలుస్తారు. అది ముఖ్యం. అకాడమీ కోచ్, భారత కోచ్ రెండింటినీ నేను సమన్వయపరుస్తూ వెళ్లానే తప్ప ప్రత్యేకంగా సొంత ప్రయోజనాలకు వాడుకోలేదు. అజయ్ జయరామ్ అగ్రశ్రేణి ఆటగాడు. అతను నా అకాడమీలో కాకుండా సొంతంగా ముంబైలో ప్రాక్టీస్ చేసుకుంటాడు. కానీ భారత కోచ్‌గా అతడికి నేను నా వైపు నుంచి పూర్తి స్థాయి సహకారం అందిస్తాను. అంతే గానీ నా అకాడమీ షట్లర్ కాదని నేను భావించను. అన్నింటికి మించి అందరికి తెలియని విషయం ఏంటంటే నేను గత 11 ఏళ్లలో భారత కోచ్ హోదాలో ఒక్క రూపాయి కూడా జీతం తీసుకోలేదు. ఇండియన్ ఆయిల్‌లో ఉద్యోగిగా నాకు వచ్చే జీతం, నా భార్య లక్ష్మి జీతంతో పాటు మా నాన్నగారి ఆదాయాన్ని మేం పూర్తిగా వాడుకున్నాం. సరిగ్గా చెప్పాలంటే ఇప్పుడు గోపీచంద్ అకాడమీలో శిక్షణ పొందుతున్న వారిలో 70 శాతం మంది నుంచి నేను ఎలాంటి ఫీజులు తీసుకోవడం లేదు. కార్పొరేట్లు ఇచ్చే సహకారంతోనే దానిని భర్తీ చేస్తున్నాను. అకాడమీ నిర్వహణ అనేది నాకు ఎప్పుడూ ఆదాయ వనరు కాదు. అలా ఆలోచించి దీనిని మొదలు పెట్టలేదు.

ఆయన పిల్లలు కూడా...

తల్లిదండ్రుల బాటలోనే గోపీచంద్, లక్ష్మీల ఇద్దరు పిల్లలు కూడా బ్యాడ్మింటన్‌పైనే దృష్టి పెట్టారు. ఇతర ట్రైనీలతో పాటు వీరిద్దరు కూడా అకాడమీలోనే శిక్షణ తీసుకుంటున్నారు. నిబంధనల విషయంలో వారికీ ఎలాంటి వెసులుబాటు ఉండదని గోపి చెప్పారు. కూతురు గాయత్రి జాతీయ స్థాయిలో ఇప్పటికే అనేక టైటిల్స్ సాధించి తన ప్రత్యేకత ప్రదర్శించగా... కుమారుడు సాయి విష్ణు కూడా అదే బాటలో ఉన్నాడు.



గాయత్రి



విష్ణు



ప్రపంచంలో నంబర్‌వన్...

గోపీచంద్ అకాడమీ నుంచి పెద్ద ఎత్తున ఆటగాళ్లు వెలుగులోకి వచ్చారు. సైనా నెహ్వాల్, పీవీ సింధులు ఒలింపిక్ పతకాలతో చెలరేగితే... మిగతా వారంతా అనేక పెద్ద స్థాయి అంతర్జాతీయ టోర్నీలలో విజేతలుగా నిలిచి సత్తా చాటారు. ఈ విజయాల వరుసకు బ్రేక్ రాకుండా గోపీచంద్ జాగ్రత్త తీసుకుంటారు. అగ్రశ్రేణి ఆటగాళ్ల శిక్షణపైనే పూర్తిగా దృష్టి పెట్టకుండా తర్వాతి స్థాయి బృందంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఒక వేళ సీనియర్లు విఫలమైనా ఆ లోటు కనిపించకుండా... తర్వాతి వారు దానిని అందుకునే విధంగా వారికి కోచింగ్ ఇస్తారు. దాని వల్ల మళ్లీ అండర్–13 నుంచి సీనియర్ విభాగం వరకు ఎక్కడా విజయాలకు విరామం లభించదు. చైనాలో 50 అకాడమీలు ఎంతో మంది ఆటగాళ్లను తయారు చేస్తున్నాయి. కానీ ఒకే అకాడమీ నుంచి ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ షట్లర్లు రావడం ఎక్కడా జరగలేదు. సౌకర్యాలు, ఫలితాలపరంగా ప్రపంచంలోనే మా అకాడమీ నంబర్‌వన్ అని గట్టిగా చెప్పగలను. ఆ విషయంలో నేను గర్వపడుతున్నాను అని గోపీచంద్ చెబుతారు.







1. రైలు పట్టాలు తప్పడంతో పక్కనున్న ఇంట్లోకి దూసుకెళ్లిన బోగీ. 2. బోగీలో చిక్కుకున్న ప్రయాణికుడికి నీళ్లు అందిస్తున్న దృశ్యం. 3. గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న సహాయక సిబ్బంది

సాక్షి
జాతీయం /అంతర్జాతీయం
హైదరాబాద్
ఆదివారం | ఆగస్టు | 20 | 2017
www.sakshi.com

భారత్‌లో రష్యా రాయబారిగా నికోలై కుదాషెవ్‌ను నియమించినట్లు ఢిల్లీలోని ఆ దేశ దౌత్యకార్యాలయం వెల్లడించింది. ఈయన రష్యా విదేశాంగ శాఖలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సెక్రటేరియేటర్‌గా పనిచేస్తున్నారు.




పట్టాలు తప్పిన ఉత్కళ్

యూపీలో ఘోర రైలు ప్రమాదం ● 23 మంది మృతి.. 60 మందికి పైగా గాయాలు

ముజఫర్‌నగర్: ఉత్తరప్రదేశ్‌లో శనివారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. ముజఫర్‌నగర్ జిల్లా ఖతౌలి వద్ద పూరీ–హరిద్వార్ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో 23 మంది మృతిచెందగా.. 60 మందికి పైగా గాయపడ్డారు. రైల్లోని 14 బోగీలు పట్టాలు తప్పడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది. ఉత్తరప్రదేశ్ పోలీసులు, ఎన్డీఆర్‌ఎఫ్, ఏటీఎస్ బలగాలు, వైద్య బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. భారీ క్రేన్లు, గ్యాస్ కట్టర్లతో బోగీల్లో చిక్కుకుపోయిన ప్రయాణికులను బయటకు తీసుకొచ్చారు. ప్రమాదతీవ్రతతో ఒక బోగీ ట్రాక్ పక్కనున్న ఇంట్లోకి దూసుకుపోగా.. రెండు బోగీలు ఒకదానిపైకి మరకొటి ఎక్కాయి. సహాయక చర్యల్లో స్థానికులు కూడా బలగాలకు సాయం చేస్తున్నారు. ఘటనాస్థలంలో పరిస్థితి భీతావహంగా మారింది. అంబులెన్సుల ద్వారా బాధితులను సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. శనివారం సాయంత్రం 5.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు మీరట్ జోన్ రైల్వే మెడికల్ అధికారి పీఎస్ మిశ్రా స్పష్టం చేశారు. ఎస్1 నుంచి ఎస్ 10 వరకు స్లీపర్ కోచ్‌లు, థర్డ్ ఏసీ బీ1, సెకండ్ ఏసీ ఏ1, ప్యాంట్రీ బోగీలు పట్టాలు తప్పాయన్నారు.

ప్రమాదానికి కారణమేంటి?

దుర్ఘటన విషయం తెలియగానే మొదట దీన్ని ఉగ్రవాద ఘటనగానే రైల్వే శాఖ, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం భావించాయి. దీంతో ఎన్డీఆర్‌ఎఫ్, పోలీసులు, వైద్య బృందాలతోపాటుగా ఉగ్రవాద వ్యతిరేక దళం (ఏటీఎస్)ను కూడా యూపీ సర్కారు రంగంలోకి దించింది. అయితే.. దుర్ఘటన జరిగిన ప్రాంతం నుంచి సేకరించిన ఆధారాలతో.. మానవ తప్పిదమే ఈ ఘటనకు కారణమని యూపీ సర్కారు స్పష్టం చేసింది. ఏటీఎస్ కూడా దీన్ని ధ్రువీకరించింది. మీరట్–సహరాన్‌పూర్ డివిజన్‌లో పలుచోట్ల రైల్వే ట్రాక్‌కు మరమ్మతులు చేపడుతున్నారు. ఈ విషయంపై ఆ మార్గంలో ప్రయాణించే రైలు డ్రైవర్‌కు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి అనుగుణంగా రైలు వేగాన్ని డ్రైవర్ నియంత్రణలో ఉంచుకుంటారు. అయితే రిపేర్లు జరుగుతున్న విషయాన్ని డ్రైవర్‌కు సూచించకపోవటం వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. నార్తర్న్ రైల్వేలో చాలా రద్దీగా ఉండే ఈ లైన్ ద్వారా వెళ్లే రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ముజఫర్‌నగర్ అధికారులు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేశారు. 0131–2436918, 0131–2436103, 0131–2436564 నంబర్ల ద్వారా వివరాలు అందజేస్తున్నట్లు తెలిపారు.



ప్రధాని, యూపీ సీఎం దిగ్భ్రాంతి

ఈ ఘటనపై ప్రధాని మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన బాధాకరమన్న మోదీ.. బాధితులను ఆదుకునేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ, యూపీ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. 'ముజఫర్‌నగర్ వద్ద రైలు పట్టాలు తప్పిన దుర్ఘటన బాధాకరం. బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అని మోదీ ట్వీటర్ ద్వారా విచారం వ్యక్తం చేశారు. రైలు ప్రమాద ఘటన తమను కలచివేసిందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా, రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనపై రైల్వే మంత్రి సురేశ్ ప్రభు విచారణకు ఆదేశించారు. తనే స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ దుర్ఘటన కారకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సహాయకచర్యలను వేగవంతం చేసేందుకు యూపీ సర్కారుతో కలిసి పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.3.5లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50వేలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25వేల పరిహారం ఇవ్వనున్నట్లు సురేశ్ ప్రభు వెల్లడించారు. యూపీ సీఎం యోగి కూడా మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. రైల్వే శాఖ సహాయ మంత్రి మనోజ్ సిన్హా, ఇద్దరు యూపీ మంత్రులు ఘటనాస్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రైల్వే బోర్డు చైర్మన్, ట్రాఫిక్ బోర్డు సభ్యులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. చీకటి కారణంగా సహాయకచర్యలకు ఆటంకం కలగకుండా.. విద్యుత్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

ఒడిశా బాధితులకు రూ.5లక్షలు

ప్రమాద ఘటనపై ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఒడిశా ప్రయాణికుల కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 50వేలు పరిహారంగా ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. సహాయక చర్యలను పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని పట్నాయక్ ఆదేశించారు. కాగా, ప్రమాదానికి గురైన 14 బోగీల్లో కలిపి 80 మంది స్లీపర్ క్లాసులో, ఆరుగురు ఏసీ కోచ్‌లో పూరీలో ఎక్కినట్లు అధికారులు తెలిపారు. బాధితుల వివరాల కోసం ఈస్ట్ కోస్ట్ రైల్వే 1072 టోల్ ఫ్రీ నంబర్‌ను ప్రారంభించింది.

పట్టాలెక్కని కకోద్కర్ సిఫార్సులు

ముజఫర్‌నగర్ దుర్ఘటన భారత రైల్వే భద్రతలోని డొల్లతనాన్ని మరోసారి స్పష్టం చేసింది. రైల్వే భద్రతా అంశాలను అధ్యయనం చేసి తగిన సిఫార్సులు చేయాలని కోరుతూ 2012లో అప్పటి యూపీఏ ప్రభుత్వం అనిల్ కకోద్కర్ అధ్యక్షతన ఓ కమిటీని నియమించింది. ఐదేళ్లు గడిచినా కమిటీ చేసిన సూచనల్లో చాలా మటుకు ఇంకా అమలుకు నోచుకోలేదు. అందులో... ఐదేళ్ల కాలానికి ప్రయాణికుల భద్రత కోసం లక్ష కోట్లు వెచ్చించడంతో పాటు, రైల్వే భద్రతా ప్రాధికార సంస్థ ఏర్పాటు లాంటివి ఉన్నాయి. రైల్వే బోర్డుపై పని ఒత్తిడి పెరిగినా, భద్రతా ప్రాధికార సంస్థపై ఎలాంటి పురోగతి జరగలేదు.

కమిటీ చేసిన మరికొన్ని సిఫార్సులు

- రైల్వే కార్యకలాపాల పర్యవేక్షణకు సంస్థ ఏర్పాటు
- ఐదేళ్లలో అన్ని లెవల్ క్రాసింగ్‌ల ఎత్తివేత
- లెవల్ క్రాసింగ్‌లను తొలగించడానికి అయ్యే ఖర్చు రూ.50 వేల కోట్లు. నిర్వహణ ఖర్చు తగ్గించుకోవడం ద్వారా ఈ మొత్తాన్ని 8 ఏళ్లలో తిరిగి రాబట్టుకోవచ్చు.
- అన్ని బ్రిడ్జిల వద్ద నీటి మట్టాలు, నీటి ప్రవాహ వేగాలను తరచూ పర్యవేక్షించాలి.
- రైలు లోకోపైలట్‌కు సూచించేలా ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిల వద్ద నీటి మట్టాలను కొలిచే పరికరాలు, టర్బైన్ ఫ్లో మీటర్లను బిగించాలి.
- రూ. 20 వేల కోట్ల వ్యయంతో యూరప్ దేశాల మాదిరిగా అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలి.

– సాక్షి, నేషనల్ డెస్క్

భారీ రైలు ప్రమాదాలు

- **డిసెంబర్ 28, 2016:** యూపీలోని కాన్పూర్ దేహత్ జిల్లాలో షెల్దా–అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో 62 మంది ప్రయాణికులు గాయపడ్డారు.
- **నవంబర్ 20, 2016:** యూపీలోని ఫతేపూర్ సమీపంలో కల్కా మెయిల్‌కు చెందిన 15 బోగీలు పట్టాలు తప్పడంతో దాదాపు 70 మంది మరణించగా.. వందల మంది గాయపడ్డారు.
- **మే 28, 2010:** పశ్చిమబెంగాల్‌లోని పశ్చిమ మిడ్నాపూర్ జిల్లాలో మావోయిస్టులు పట్టాలు తొలగించడంతో జ్ఞానేశ్వర్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పి 148 మంది మృతిచెందారు.
- **సెప్టెంబర్ 9, 2002:** హౌరా–ఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ బిహార్ రాష్ట్రం ఔరంగాబాద్ జిల్లాలోని దవే నదిలో పడడంతో 100 మంది మరణించగా.. 150 మంది గాయపడ్డారు.
- **ఆగస్టు 2, 1999:** 2,500 మందితో వెళ్తున్న రెండు రైళ్లు అస్సాంలోని గైసల్ సమీపంలో ఢీకొనడంతో 290 మంది మరణించారు.
- **నవంబర్ 26, 1998:** పంజాబ్‌లోని ఖాన్నా సమీపంలో పట్టాలు తప్పిన ఫ్రాంటియర్ మెయిల్‌ను జమ్ముతావి–షెల్దా ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో 212 మంది ప్రాణాలు కోల్పోయారు.
- **సెప్టెంబర్ 14, 1997:** అహ్మదాబాద్–హౌరా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 5 బోగీలు మధ్యప్రదేశ్ రాష్ట్రం బిలాస్‌పూర్ జిల్లాలోని నదిలో పడడంతో 81 మంది దుర్మరణం చెందారు.
- **ఆగస్టు 20, 1995:** యూపీలోని ఫిరోజాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆగిఉన్న కలింది ఎక్స్‌ప్రెస్‌ను పురుషోత్తమ్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో 400 మంది మరణించారు.
- **ఏప్రిల్ 18, 1988:** యూపీలోని లలిత్‌పూర్ సమీపంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో 75 మంది ప్రాణాలు కోల్పోయారు.
- **జూలై 8, 1988:** కేరళలోని అష్టముది సరస్సులో ఐలాండ్ ఎక్స్‌ప్రెస్ పడడంతో 107 మంది మరణించారు.



అస్సాంలో భారీ వరదలకు కజిరంగా జాతీయ పార్కులో మృతి చెందిన పులి కళేబరం ప్రవాహానికి కొట్టుకొచ్చిన దృశ్యం. జాతీయపార్కులో దాదాపు 80 శాతం భూభాగం నీటమునగడంతో 178 జింకలు, 15 ఖడ్గ మృగాలు, నాలుగు ఏనుగులు, ఓ పులి మృతిచెందాయి.

జీఎస్టీ రిటర్న్స్ దాఖలు గడువు పెంపు

న్యూఢిల్లీ: జీఎస్టీ రిటర్న్స్ దాఖలు, చెల్లింపుల గడువును ఆగస్టు 25 వరకూ పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అధిక రద్దీ కారణంగా జీఎస్టీఎన్ వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జూలై నెలకు సంబంధించి జీఎస్టీ పన్ను రిటర్న్స్ దాఖలు గడువు ఆదివారంతో ముగియనుండగా మరో 5 రోజులు పెంచారు. వెబ్‌సైట్‌ను పునరుద్ధరించి పన్ను దాఖలు ప్రక్రియను ప్రారంభించామని జీఎస్టీఎన్ చైర్మన్ నవీన్ కుమార్ చెప్పారు.

పీహెచ్‌డీ విద్యార్థులకు 70 వేల ఫెలోషిప్

కోల్‌కతా: ఐఐటీ, ఐఐఎస్సీలో పీహెచ్‌డీలు చేసే పరిశోధకులకు నెలకు రూ. 70వేలు ఫెలోషిప్‌లు ఇవ్వనున్నట్లు కేంద్ర ఉన్నత విద్య సెక్రటరీ కేవల్ కుమార్ శర్మ వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని ఐఐటీ ఖరగ్‌పూర్‌లో జరిగిన 67వ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ఫెలోషిప్ స్కీమ్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఆర్థిక పరమైన కారణాల వల్లే చాలా మంది విద్యార్థులు విదేశాలకు వెళ్తున్నారని అటువంటి వారు స్వదేశంలోనే ఉండేందుకు ఈ నిర్ణయం దోహదపడగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశోధకులకు ఐదేళ్ల పాటు ప్రతి నెలా రూ.70 వేలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ త్వరలోనే ఆమోదం తెలపనుందని, వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు ఫెలోషిప్‌లు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు.

రష్యాలో కత్తితో వీరంగం

ఏడుగురికి గాయాలు

మాస్కో: రష్యాలో ఓ వ్యక్తి కత్తితో వీరంగం సృష్టించాడు. దారిన పోతున్న వారిపై విచక్షణారహితంగా దాడి చేసి ఏడుగురిని గాయపరిచాడు. వేగంగా స్పందించిన పోలీసులు దుండగుడిని కాల్చి చంపారు. శనివారం సర్గత్ పట్టణంలో చోటుచేసుకున్న ఈ ఘటనను ఉగ్రదాడిగా పరిగణించడంలేదని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. 'ఉదయం దారిన వెళ్తున్న వారిపై ఆగంతకుడు దాడికి పాల్పడంతో ఏడుగురు కత్తిపోట్లకు గురయ్యారు' అని పేర్కొన్నారు. ఆసుపత్రికి తరలించిన వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా, ఐదుగురి ఆరోగ్యం స్థిరంగా ఉందని అధికారులు పేర్కొన్నారు.

పోలీస్‌స్టేషన్‌పై 'గూర్ఖాలాండ్' గ్రనేడ్ దాడి!

డార్జిలింగ్: ప్రత్యేక గూర్ఖాలాండ్ కోసం 66 రోజులుగా ఉద్యమిస్తున్న ఆందోళనకారులు శనివారం రాత్రి కలిమ్‌పాంగ్ పోలీస్‌స్టేషన్‌పై గ్రనేడ్ విసిరారు. ఈ దాడిలో ఓ పోలీస్ అధికారి దుర్మరణం చెందినట్లు శాంతిభద్రతల అదనపు డీజీ అనుజ్ శర్మ తెలిపారు. అంతకుముందు మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఆందోళనకారులు శక్తిమంతమైన పేలుడు జరిపినట్లు శర్మ పేర్కొన్నారు. చౌక్‌బజార్‌లో జరిగిన ఈ పేలుడు తీవ్రతకు పలు దుకాణాలు దెబ్బతిన్నాయన్నారు. పోలీస్ వాహనం గస్తీ తిరుగుతున్న సమయంలోనే ఆందోళనకారులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు శర్మ వెల్లడించారు. భద్రతా బలగాలు ఈ ప్రాంతం మొత్తాన్ని చుట్టుముట్టి తనిఖీలు చేపడుతున్నాయని పేర్కొన్నారు.

ఎన్డీయేలో జేడీయూ చేరిక

- జేడీయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో తీర్మానం
- పార్టీ మొదట్నుంచీ నేనున్నా.. నన్నే తరిమేస్తారా?: శరద్ యాదవ్

పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఎన్డీయే గూటికి చేరింది. బీజేపీ కూటమితో ఉన్న పాత బంధాన్ని మళ్లీ చిగురింపజేసింది. పట్నాలో శనివారం జరిగిన జేడీయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎన్డీయేలో చేరటంపై తీర్మానం చేశారు. కాంగ్రెస్, ఆర్జేడీలతో కూడిన మహాకూటమికి జేడీయూ గుడ్ బై చెప్పింది. జాతీయకార్యవర్గ సమావేశంలో నితీశ్ మాట్లాడుతూ.. తమ వర్గంపై విమర్శలు చేస్తున్నవారు దమ్ముంటే పార్టీని చీల్చి చూపించాలని పరోక్షంగా శరద్ యాదవ్‌కు సవాల్ విసిరారు. పార్టీ జాతీయ కార్యవర్గానికి గైర్హాజరైన శరద్ యాదవ్.. పార్టీ ఎంపీ అలీ అన్వర్‌తో కలిసి 'జన్ అదాలత్' నిర్వహించారు. ప్రజలు 2015లో ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా నితీశ్ బీజేపీతో జట్టుకట్టాడని ఆయన విమర్శించారు. కాగా, ఎన్డీయేలో చేరుతూ జేడీయూ జాతీయ కార్యవర్గం తీర్మానం చేయటాన్ని బీజేపీ చీఫ్ అమిత్ షా స్వాగతించారు.

అంతా మావైపే: కేసీ త్యాగి

'పార్టీ చీఫ్, సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలో సమావేశమైన జేడీయూ జాతీయ కార్యవర్గం.. ఎన్డీయేలో చేరాలని తీర్మానించింది. దీంతో మేం ఎన్డీయేలో భాగస్వాములమయ్యాం' అని పార్టీ సీనియర్ నేత త్యాగి స్పష్టం చేశారు. '71 మంది పార్టీ ఎమ్మెల్యేలు, 30 మంది ఎమ్మెల్సీలు, పార్టీ పదాధికారులు



ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాంటప్పుడు పార్టీలో చీలిక ఉందని ఎలా అంటారు?' అని త్యాగి ప్రశ్నించారు. శరద్ యాదవ్‌పై ప్రస్తుతానికి విప్ జారీ చేయబోవటంలేదని ఆయన తెలిపారు. అయితే పట్నాలో ఆగస్టు 27న ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో జరగనున్న విపక్షాల ర్యాలీకి శరద్ యాదవ్ హాజరైతే.. చర్యలు తప్పవన్నారు. బిహార్ సీఎం అధికారిక నివాసం ముందు నితీశ్, యాదవ్ వర్గాల కార్యకర్తలు ఘర్షణకు దిగారు.

అప్పుడెందుకు మాట్లాడలేదు!

తమదే అసలైన పార్టీ అని చెబుతున్న యాదవ్ వర్గం నేతలు.. దమ్ముంటే పార్టీని చీల్చాలని సవాల్ విసిరారు. 'వారికి సత్తా ఉంటే జేడీయూ శాసనసభాపక్షాన్ని చీల్చి చూపించాలి. అనవసరంగా పసలేని విమర్శలు చేయటం మానుకోండి. 2013లో ఎన్డీయే నుంచి జేడీయూ విడిపోవాలనుకున్నప్పుడు శరద్ యాదవ్ ఎందుకు మాట్లడలేదు? అప్పుడు మీరే పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు కదా?' అని నితీశ్ ప్రశ్నించారు. '2004 లోక్‌సభ ఎన్నికల్లో మధేపుర నుంచి శరద్ యాదవ్ ఓడిపోతే.. అప్పటి పార్టీ చీఫ్ జార్జి ఫెర్నాండేజ్‌తో రెండుగంటలపాటు మాట్లాడి రాజ్యసభకు శరద్ యాదవ్‌ను పంపేలా ఒప్పించాను' అని నితీశ్ పేర్కొన్నారు. 'చౌదరీ దేవీలాల్‌తో కలిసి పార్టీ నిర్మాణంలో పనిచేశాను. నన్నే తరిమేయాలనుకుంటున్నారు. నేను ఎవరికీ భయపడను' అని శరద్ యాదవ్ అన్నారు.

50 ఏళ్లు పాలిస్తాం!

మధ్యప్రదేశ్ పర్యటనలో బీజేపీ చీఫ్ అమిత్ షా వెల్లడి



భోపాల్: కనీసం 50 ఏళ్లపాటు దేశాన్ని పాలించటమే తమ ఆలోచన అని బీజేపీ చీఫ్ అమిత్ షా స్పష్టం చేశారు. ఈ దిశగా పార్టీని బలోపేతం చేసేందుకు, దేశం నలుమూలలకూ పార్టీని విస్తరించేందుకు కార్యకర్తలు కృషిచేయాలని ఆయన కోరారు. భోపాల్‌లో రాష్ట్ర పార్టీ పదాధికారులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. దేశంలో బీజేపీ జెండా ఎగరని ప్రాంతం ఉండకూడదని.. ఈ దిశగా పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. 'వ్యక్తిత్వమే మన పార్టీకి పునాది' అని షా తెలిపారు. అయితే 75 ఏళ్లు దాటిన వారు ఎన్నికల్లో పోటీ చేయకూడదనే నిబంధనేమీ పార్టీలో లేదని అమిత్ షా స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం తమ మేనిఫెస్టోలో ఉందని షా తెలిపారు.

నేడో రేపో విలీనం!

పళని, పన్నీర్ శిబిరాల్లో ఎడతెగని చర్చలు

సాక్షి ప్రతినిధి, చెన్నై: తమిళనాడు సీఎం పళనిస్వామి, మాజీ సీఎం పన్నీర్‌సెల్వం వర్గాలు నేడో రేపో ఏకమవడం ఖాయమైంది. అన్నాడీఎంకే విలీన చర్చలు శనివారం తుదిఅంకానికి చేరాయి. ఒకటి రెండు రోజుల్లో శుభవార్త వింటారని పన్నీర్‌సెల్వం, పళని వర్గ అధికార ప్రతినిధి ధీరన్ స్పష్టం చేయడంతో.. ఈనెల 21న విలీనంపై అధికారిక ప్రకటన వెలువడవచ్చని భావిస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి విలీనం ఖాయమని భారీ ప్రచారం సాగింది. అయితే పన్నీర్ శిబిరమే విలీనానికి బ్రేక్ వేసింది. అన్నాడీఎంకే విలీనానికి ఆది నుంచి పన్నీర్‌సెల్వం వర్గం వెనకడుగువేస్తోంది. పళని వర్గంతో కలిస్తే పార్టీ, ప్రభుత్వాల్లో ఏఏ పదవులు కోరాలన్న అంశంపైనే పన్నీర్ శిబిరం శుక్రవారం రాత్రంతా చర్చించారు. పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్, ప్రజాపనులు లేదా హోంశాఖతో పాటు పన్నీర్‌సెల్వంకు డిప్యూటీ సీఎం పదవి, చెమ్మలై, పాండియరాజన్‌లకు మంత్రి పదవులు ఇస్తామని పళని వర్గం ముందుగానే హామీనిచ్చింది. అయితే ఆర్థిక శాఖ ఇచ్చేందుకు నిరాకరించింది. మొదటి నుంచి శశికళను వ్యతిరేకిస్తున్న వారికి పార్టీ, ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం కల్పించాలని పన్నీర్ వర్గం డిమాండ్ చేసింది. ఏ పదవులు ఇస్తారో లిఖితపూర్వకంగా స్పష్టం చేయాలని పన్నీర్ వర్గ నేతలు పట్టుబట్టారు. అందువల్లే శుక్రవారం జరగాల్సిన విలీన ప్రక్రియ నిలిచిపోయింది. విలీనం వల్ల అన్ని విధాలా మనకు న్యాయం జరుగుతుందని, అందుకు హామీ ఇస్తానని తన వర్గ నేతలకు పన్నీర్‌సెల్వం నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా లేని మాజీ మంత్రులు నత్తం విశ్వనాథన్, కేపీ మునుస్వామిలు మంత్రి పదవులు డిమాండ్ చేస్తున్నారు. తమ కోసం రాజీనామా చేసేందుకు కొందరు ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని వారు పన్నీర్‌పై ఒత్తిడి తెచ్చారు. సీనియర్ నేతలు పాండియరాజన్, కేపీ మునుస్వామి, నత్తం విశ్వనాథన్, ఎంపీ మైత్రేయన్, ముగ్గురు ఎమ్మెల్యేలు పన్నీర్ ముందు పలు డిమాండ్లు పెట్టారు. పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారికి ఆయన నచ్చచెప్పలేకపోవడంతో చర్చలు అర్థాంతరంగా నిలిచిపోయాయి. శనివారం తెల్లవారుజాము వరకూ నేతలతో పన్నీర్ సెల్వం చర్చలు జరిపారు. శనివారం సైతం పళనీ, పన్నీర్ వర్గాలు చర్చలు జరిపాయి.

ఆ మరణాలు.. ప్రభుత్వ హత్యలే!

గోరఖ్‌పూర్ మరణాలపై కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ విమర్శ

గోరఖ్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగినవి ప్రభుత్వ హత్యలేనని, 71 మందికి పైగా చిన్నారులు మృతి చెందడానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. యూపీ సీఎం ఆదిత్యనాథ్ దీన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నించకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. మృతి చెందిన చిన్నారుల తల్లిదండ్రులను పరామర్శించిన అనంతరం రాహుల్ మాట్లాడుతూ, 'ఆక్సిజన్ అందకపోవడం వల్లే తమ పిల్లలు చనిపోయారంటూ బాధిత తల్లిదండ్రులంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో చాలా మంది తల్లిదండ్రులకు ఏఎంబీయూ



బాధితులను పరామర్శిస్తున్న రాహుల్

(ఆర్టిఫీషియల్ మాన్యువల్ బ్రీతింగ్ యూనిట్)లు ఇచ్చి.. పంప్ చేయమన్నారు. దీంతో వారు గంటలపాటు పంప్ చేస్తూనే ఉండిపోయారు' అని పేర్కొన్నారు. ఆక్సిజన్ కొరత, నిర్లక్ష్యం కారణంగానే చిన్నారులు చనిపోయారని స్పష్టంగా తెలుస్తోందని వ్యాఖ్యానించారు. 'నవ భారతదేశం గురించి మోదీ మాట్లాడతారు. ఆయన కలగంటున్న ఇండియా మాకు వద్దు. పేదలు తమ పిల్లలను చికిత్స కోసం తీసుకెళ్లేందుకు, చికిత్స అనంతరం సంతోషంగా ఇంటికి తీసుకెళ్లేందుకు అనువైన ఆస్పత్రులు కావాలి' అని కోరారు.

గోరఖ్‌పూర్ పిక్నిక్ స్పాట్ కాదు: రాహుల్ గోరఖ్‌పూర్ పర్యటనపై యూపీ సీఎం ఆదిత్యనాథ్ మండిపడ్డారు. గోరఖ్‌పూర్ పిక్నిక్ స్పాట్ కాదని ఎద్దేవా చేశారు. శనివారం గోరఖ్‌పూర్‌లో ఓ కార్యక్రమాన్ని యోగి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, 'షెహ్‌జాదా (రాజు) లక్నోలో, యువరాజు ఢిల్లీలో కూర్చొని ఉంటే పరిశుభ్రత ప్రాముఖ్యం తెలుసుకోలేరని నా అభిప్రాయం. వాళ్లు గోరఖ్‌పూర్‌ను పిక్నిక్ స్పాట్‌గా మార్చేందుకే వస్తారు. అయితే అందుకు మేం అనుమతివ్వం' అని అఖిలేశ్, రాహుల్‌లను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు.

బిజినెస్


ఇన్ఫోసిస్ బైబ్యాక్ ఆఫర్ @ రూ.1,150

11.3 కోట్ల షేర్ల కొనుగోలు ప్రతిపాదన

న్యూఢిల్లీ: ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ బోర్డు రూ. 13,000 కోట్ల విలువైన షేర్ల బైబ్యాక్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది. షేరుకి రూ. 1,150 చొప్పున ధర నిర్ణయించింది. శుక్రవారం షేరు ముగింపు ధర రూ. 923.10తో పోలిస్తే ఇది సుమారు 25 శాతం అధికం. ప్రతిపాదన ప్రకారం 11.3 కోట్ల షేర్లను ఇన్ఫోసిస్ తిరిగి కొనుగోలు చేయనుంది. ఇన్ఫీ బైబ్యాక్ ప్రకటించడం ఇదే ప్రథమం. పోటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఏప్రిల్‌లో రూ. 16,000 కోట్ల షేర్ల బైబ్యాక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఇన్ఫోసిస్ షేర్ బైబ్యాక్ రెండోది కానుంది. మొత్తం పెయిడప్ ఈక్విటీ క్యాపిటల్‌లో దీని పరిమాణం 4.9 శాతం మేర ఉంటుంది. బైబ్యాక్ ఆఫర్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఇన్ఫోసిస్ 7 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో కో–చైర్మన్ వెంకటేశన్, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సిక్కా, తాత్కాలిక సీఈవో యూబీ ప్రవీణ్ తదితరులు ఉన్నారు. సీఈవోగా విశాల్ సిక్కా రాజీనామా తదితర పరిణామాల నేపథ్యంలో ఇన్ఫోసిస్‌పై అమెరికాలోని న్యాయవాద సంస్థలు దృష్టి సారించాయి. కంపెనీ డైరెక్టర్లు, అధికారులు.. అమెరికా చట్టాలను ఉల్లంఘించడం వల్ల స్థానిక ఇన్వెస్టర్లకు నష్టం జరిగిందా అన్న కోణంలో విచారణ ప్రారంభించాయి. ఇన్వెస్టర్లకు నష్టం జరిగి ఉంటే వారి తరఫున కంపెనీపై దావా వేసేందుకు సిద్ధమవుతున్నాయి. బ్రోన్‌స్టెయిన్, గెవిట్జ్ అండ్ గ్రాస్‌మాన్, రోజెన్ లా ఫర్మ్, పామెరాంట్జ్ లా ఫర్మ్, గోల్డ్‌బర్గ్ లా పీసీ సంస్థలు ఇందులో ఉన్నాయి.

సాక్షి
ఆంధ్రప్రదేశ్
హైదరాబాద్
ఆదివారం I ఆగస్టు I 20 I 2017
www.sakshi.com


తాజాగా విడుదలైన గణాంకాల ప్రకారం, దేశంలో ఏనుగుల సంఖ్య 3,399 తగ్గింది. 2012లో 30,711 ఉండగా, ప్రస్తుతం 27,312కు పడిపోయాయి. అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మాత్రం 1199 పెరుగుదల నమోదైంది.



గత జన్మలో వాడే నన్ను చంపాడు..



ఆడుతూ..పాడుతూ.. చలాకీగా తిరిగే మన హీరోని విలన్ అన్యాయంగా చంపేస్తాడు. దీంతో అతనిపై పగ బట్టిన మన హీరో పునర్జన్మ ఎత్తి విలన్‌ని చంపేస్తాడు. ఇలా గత జన్మలను ఆధారంగా చేసుకుని వచ్చిన మగధీర, ఈగ లాంటి తెలుగు చిత్రాలతో పాటు ఇతర భాషల్లో అనేక చిత్రాలు మనం చూసే ఉంటాం. గత జన్మలో జరిగిన సంఘటనలు పునర్జన్మలో గుర్తుకు రావడం నిజంగా ఉన్నాయంటారా..? అయితే పక్కనున్న చిత్రంలోని మూడేళ్ల బాలుడికే గత జన్మ గుర్తుకువచ్చింది.. ఇతడే మన హీరో. ఈ జన్మలో సిరియా, ఇజ్రాయెల్ సరిహద్దులోని గోలన్ హైట్స్ అనే ప్రాంతంలో పుట్టాడు. ఈ బాలుడికి మాటలు రాగానే తన కుటుంబసభ్యులకు తన గత జన్మ గురించి చెప్పాడు. గత జన్మలో తనను ఓ వ్యక్తి గొడ్డలితో తలపై నరికి చంపేశాడని చెప్పడమే కాదు.. అప్పుడు గొడ్డలితో నరికిన చోట ఉన్న ఎర్రటి గుర్తులను కూడా వారికి చూపించాడు. అలాగే తాను గత జన్మలో నివసించిన గ్రామం, తన పేరు అన్ని విషయాలు వారికి తెలిపాడు. ఇక్కడే అసలు సమయం రానే వచ్చింది. అచ్చం సినిమాల్లో జరిగిన విధంగానే మన హీరోకి తనను నరికి చంపిన విలన్ ఎదురుపడ్డాడు. ఇంకేముంది వెంటనే వాడిని గుర్తుపట్టేశాడు మన హీరో. అలాగే వాడి పూర్తి పేరు చెప్పి.. ఇతడే తనను గత జన్మలో చంపేశాడని.. తన శరీరాన్ని చంపిన ప్రదేశాన్ని కూడా చూపించాడు. బాలుడు చెప్పిన ప్రదేశంలో తవ్వి చూడగా.. అక్కడ బాలుడి అస్థిపంజరంతోపాటు చంపేందుకు ఉపయోగించిన గొడ్డలి లభించాయి. ఇంకేముంది విలన్ తానే బాలుడిని గత జన్మలో చంపేశానని ఒప్పుకున్నాడు. ఇదంతా జర్మన్ థెరపిస్ట్ ట్రూట్జ్ హార్డో 'చిల్డ్రన్ హూ హావ్ లివడ్ బిఫోర్: రీఇంకర్‌నేషన్ టుడే' అనే పుస్తకంలో రాశాడు. ఇతను ప్రస్తుత జన్మలో గత జన్మలు గుర్తుకు వచ్చిన అనేకమందిపై ఈ పుస్తకంలో రాయగా.. అందులో ఒకటే ఈ బాలుడికి సంబంధించిన కథ.



బాలకృష్ణ డబ్బుల పంపకంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్

ఘటనపై మళ్లీ నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో ఓటర్లకు ఎమ్మెల్యే బాలకృష్ణ పబ్లిక్‌గా డబ్బులు పంపిణీ చేయడాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఉప ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ఆయా రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లతో సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో బాలకృష్ణ ఓటర్లకు డబ్బులు పంచడంపై అందిన ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల కమిషన్.. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. సమావేశానికి హాజరైన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని చెప్పారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగానే ఒక డీఎస్పీని బదిలీ చేశామని తెలిపారు. వీవీప్యాట్‌ల నుంచి వచ్చే స్లిప్పులను వేరేవాళ్లు చూస్తారన్నది కేవలం దుష్ప్రచారమేనని చెప్పారు. ఓటరు మినహా ఎవరూ ఆ స్లిప్పులు చూసే అవకాశం లేదని, స్లిప్పులన్నింటినీ ఎన్నికల సంఘమే భద్రపరుస్తుందని తెలిపారు. సర్వేలు ఆపాలని ఆదేశించే అధికారం ఎన్నికల సంఘానికి ఉందన్నారు. దీనిపై కోర్టులో తమ వాదనను వినిపిస్తామని ఆయన చెప్పారు.

రిటర్నింగ్ అధికారి ఉత్తర్వులను నిలిపేయండి

హైకోర్టులో పిటిషన్

సాక్షి, హైదరాబాద్: నంద్యాల శాసనసభ స్థానానికి ఉప ఎన్నిక ముగిసేంత వరకు ఎన్‌జీవోలు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా చేపట్టే ఓటర్ల అభిప్రాయ సర్వేపై నిషేధం విధిస్తూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఉత్తర్వుల అమలును నిలిపేయాలని కోరుతూ సోషియో పొలిటికల్ అనాలసిస్ అండ్ రీసెర్చ్ సెంటర్ (స్పార్క్) కార్యదర్శి నున్నా రాంబాబు ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరపనుంది.

వర్ధమాన సినీ హీరో, దర్శకుడికి రిమాండ్

విజయవాడ లీగల్: వర్ధమాన సినీ హీరోయిన్‌తో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితులైన హీరో స్టీఫెన్, దర్శకుడు చలపతికి సెప్టెంబర్ 1వ తేదీ వరకు రిమాండ్ విధించారు. విజయవాడలోని నాల్గవ అదనపు చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ ఇందిరాప్రియదర్శిని ఈ మేరకు శనివారం ఉత్తర్వులిచ్చారు. వివరాల్లోకి వెళితే.. వర్ధమాన హీరో కొండూరు స్టీఫెన్ అలియాస్ సృజన్, దర్శకుడు పువ్వాల చలపతి ఓ సినిమా షూటింగ్ కోసం హీరోయిన్‌తో కలసి హైదరాబాద్ నుంచి విజయవాడకు వస్తున్నారు. ఈ క్రమంలో పటమట దగ్గరకు వచ్చేసరికి తనతో స్టీఫెన్, చలపతి అసభ్యంగా ప్రవర్తించారని, తన కారును నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి గురి చేశారని వర్ధమాన సినీ హీరోయిన్ పటమట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి స్టీఫెన్, చలపతికి సెప్టెంబర్ 1వ తేదీ వరకు రిమాండ్ విధించారు.

సచివాలయం ప్రాంగణంలో ఆత్మహత్యాయత్నం

- ఆర్థిక సాయం కోసం వచ్చి పురుగు మందు తాగిన నెల్లూరు జిల్లా వాసి
- జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి



రాజగోపాల్ మృతదేహం

గుంటూరు ఈస్ట్: ప్రభుత్వం నుంచి సాయం అందుతుం దన్న ఆశతో సచివాలయానికి చేరుకున్న ఓ వ్యక్తి అక్కడి పరిస్థితిని గమనించి ఆత్మహత్యాయత్నం చేశాడు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. మృతుడి కుమారుడు వెంకటేశ్వర్లు కథనం మేరకు... నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం తాళ్లపల్లికి చెందిన గండికోట రాజగోపాల్(50) ఆయుర్వేద వైద్యుడు. 2007లో అతని భార్య మృతి చెందింది. పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు కారు డ్రైవర్‌గా పనిచేస్తూ బీటెక్ పూర్తి చేశాడు. రెండో కుమారుడు అయ్యప్ప బెంగళూరులో బీసీఏ చదువుతున్నాడు. రాజగోపాల్‌కు ఆస్తిపాస్తులు లేవు. కుమారులను ఉన్నత చదువులు చదివించాలని తాపత్రయపడ్డాడు. అందుకోసం ప్రభుత్వం నుంచి సాయం అందుతుందేమోనని భావించి శుక్రవారం వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయం వద్దకు చేరుకున్నాడు. అయితే, అక్కడ తనకు ఎలాంటి సహాయం అందదని నిర్ధారించుకుని సచివాలయం ప్రాంగణంలో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. రాజగోపాల్ జేబులో సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

ప్రజాస్వామ్యం ఖూనీ

నంద్యాల ప్రజలను, వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులను బెదిరిస్తున్నారు

సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్



నంద్యాలలోని పప్పుల బట్టీ సెంటర్‌లో జనసందోహాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. చిత్రంలో పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి

నంద్యాల నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి:

'చంద్రబాబు హయాంలో నంద్యాలలో పట్టపగలు ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. కొద్ది రోజుల్లో ఉప ఎన్నిక జరుగుతోన్న నేపథ్యంలో అధికార పార్టీ ఓటమి భయంతో దాడులు, బెదిరింపులకు సిద్ధపడింది. పోలీసు బలగాన్ని ఉపయోగించి నంద్యాల ప్రజలు, వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. అర్ధరాత్రి దాటాక వైఎస్సార్‌సీపీ సానుభూతి పరుల ఇళ్లపై ఆకస్మిక తనిఖీల పేరిట దాడులు చేసి భయాందోళన సృష్టిస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోంది. సెర్చ్ వారంట్లు లేకుండానే పోలీసులు అర్ధరాత్రి దాటాక ఆకస్మిక తనిఖీలకు వెళ్లాల్సిన అవసరమేమొచ్చిందో స్పష్టం చేయాలి. ఇంట్లో ఏది ఉంటే అది సీజ్ చేయడం దారుణం. అధికార పార్టీ నేతలు మాత్రం ఓటర్లను ప్రలోభ పెడుతూ.. విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. వార్డులు.. గ్రామాల వారీగా రూ. 2 వేలు, 3 వేలు, 5 వేలు చొప్పున డబ్బులు పంచుతున్నారు. వారిపై ఎలాంటి దాడులు ఉండవు. ఎవరూ వారిని పట్టుకోరు. ఎవరు ఎవరిపై వేధింపులకు పాల్పడుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శనం కావాలా?' అని ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. శనివారం నంద్యాల టౌన్ హాలులో ఏర్పాటు చేసిన ఆర్య వైశ్యుల ఆత్మీయ సమావేశంలో, ఆ తర్వాత పెద్దబండ సత్రం సెంటర్ రోడ్‌షోలో జగన్ మాట్లాడారు. పదకొండో రోజు రోడ్‌షో సంజీవనగర్ రామాలయం నుంచి ప్రారంభమై.. శాంతినికేతన్ స్కూల్, శేషయ్య చికెన్ సెంటర్, డాక్టర్ శౌరిరెడ్డి హాస్పిటల్, బైటిపేట, పెద్దబండ సత్రం, తల్లిపీరు వీధి, నీలివీధి, రేణుక ఎల్లమ్మ టెంపుల్, మెయిన్ బజార్, పప్పులబట్టి బజార్ మీదుగా తెలుగుపేట వరకు సాగింది. చంద్రబాబు అరాచక పాలనకు ముగింపు పలకాలంటే శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలని జగన్ పిలుపునిచ్చారు. ప్రసంగం ఆయన మాటల్లోనే..

పొట్టి శ్రీరాములును ప్రభుత్వం విస్మరించింది..

రాష్ట్ర విభజనకు ముందు ఏటా నవంబర్ 1న పొట్టి శ్రీరాములు జయంతి ఎంతో ఘనంగా జరిగేది. మూడేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పొట్టి శ్రీరాములు జయంతిని జరుపుకోవడం మానేశారు. ప్రభుత్వం ఆయన్ను పూర్తిగా విస్మరించింది. ఆర్య వైశ్యులంటే దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో అభిమానం చూపేవారు. 2009లో రోశయ్యకు ఆరోగ్యం సహకరించక ఆ ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. ఆ తర్వాత ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేసిన ఘనత రాజశేఖరరెడ్డిదే.

కులాలు, పార్టీలకు అతీతంగా నవరత్నాలు..

అవకాశం వస్తే దివంగత నేత రాజశేఖరరెడ్డిలా ప్రజలకు మంచి పరిపాలన అందించాలన్నదే నా లక్ష్యం. అందులో భాగంగా నవరత్నాల పథకాలను ప్రకటించాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాలు అందాలి. అప్పుడు ఏ ఇంట్లోనూ అశాంతి అనేది ఉండదు. చిరునవ్వులు ఉంటాయి. కులాలు, మతాలు, రాజకీయాలు, పార్టీలు అని చూడకుండా ఆ పథకాలు అందరికీ అందించాలన్నదే నా తాపత్రయం. నంద్యాల రోడ్డు విస్తరణ పనులు చంద్రబాబు ఇష్టారాజ్యంగా చేశారు. పనులు చేపట్టే ముందు కనీసం వ్యాపారులను సంప్రదించలేదు. నష్టపరిహార విషయంపై చర్చించలేదు. రాత్రికి రాత్రే పోలీసులను పెట్టి భవనాలు కూలదోయించారు. అక్కడ మార్కెట్ ధర ప్రకారం సెంటు (48 గజాలు) స్థలం రూ.50 లక్షలు పలుకుతోంది. ఆయన మాత్రం ముష్టి వేసినట్లు గజానికి రూ.18 వేలే ఇస్తున్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో దుకాణాలు కోల్పోయి నష్టపోయిన వారికి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందజేస్తాం.

వ్యాపారంలో కష్టనష్టాలు నాకు తెలుసు..

నంద్యాల పట్టణంలో కొందరి ఇళ్లను టార్గెట్ చేసుకుని.. సెర్చ్ వారంట్లు లేకుండా సోదాలు జరిపే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు? సత్యనారాయణ, రమేష్ లాంటి వాళ్ల ఇళ్లపై పోలీసులు రాత్రి వేళ దాడులు జరపాల్సిన అవసరమేముంది? పోనీ సోదాల్లో చివరికి ఏమైనా దొరికిందా అంటే అదీ లేదు. అమృత్‌రాజ్, నాగిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, రామలింగారెడ్డి, లక్ష్మీనారాయణ, బాల హుస్సేన్, భువనేశ్వర్‌ల ఇళ్లపైనా దాడులు చేసి రూ.10 వేలు, రూ.20 వేలు సీజ్ చేశారు. ఈ దాడులకు సంబంధించి వారంట్ ఉండదు. ఒకేసారి 40, 50 మంది పోలీసులు బిలబిల మంటూ ఇళ్లలోకి వచ్చేస్తారు. వాళ్లను చూసి మహిళలు, పిల్లలు భయపడిపోతున్నారు. ప్రియతమ నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోక ముందు వరకు నేనూ వ్యాపారాలు చేశాను. చైర్మన్‌గా సాక్షి పేపర్‌ను నడిపాను. సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశాను. వ్యాపారం కష్టనష్టాలు నాకు తెలుసు. నంద్యాలలో వ్యాపారులు పడుతున్న కష్టాలు చూశాను. వారికి వైఎస్సార్‌సీపీ అండదండగా ఉంటుంది. మానవతా దృక్పథంతో మీకు నేను సాయం అందిస్తాను. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక వ్యాపారులను టార్గెట్ చేశారు. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడానికి కమర్షియల్ టాక్స్ అధికారులకు ఏటా లక్ష్యాలను పెట్టి వ్యాపారులపై దాడులు చేయిస్తున్నారు. మూడున్నరేళ్లుగా ఈ కార్యక్రమం నిరాటంకంగా సాగుతోంది. వ్యాపారులు బాగా ఇబ్బందులు పడుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.

చంద్రబాబు ఎవరినీ వదల్లేదు..

చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం కోసం ఎన్నికల ముందు.. ఆ తర్వాత అన్ని విధాలుగా ప్రజలను మోసం చేశారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన మాటలు.. ఎన్నికలయ్యాక వాటిని పక్కన పెట్టి ఏరకంగా ప్రజలను మోసం చేశారన్నది అందరికీ తెలిసిందే. ఎన్నికల ముందు రైతుల వ్యవసాయ రుణాలు రూ.87,612 కోట్లను పూర్తిగా మాఫీ చేస్తానన్నారు. నేటికీ ఒక్క రూపాయి మాఫీ చేయలేదు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం బయటకు రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలంటూ మోసపూరిత వాగ్దానాలతో రైతులను అతి దారుణంగా వంచించారు. వడ్డీనే ఏడాదికి రూ.15 వేల కోట్లు అవుతోంది. చంద్రబాబు మాత్రం రైతుకు ఏడాదికి రూ.3 వేలు మాత్రమే ఇచ్చి అదే రుణమాఫీ అని చెప్పి బొంకుతున్నారు. పొదుపు సంఘాల అక్క,చెల్లెమ్మలనూ మోసం చేశారు. వారి రుణాలకు సంబంధించి ఒక్క రూపాయి మాఫీ చేయలేదు. విద్యార్థులు, నిరుద్యోగులను కూడా వదిలి పెట్టలేదు. జాబు రాకపోతే నెలనెలా రూ.2 వేల చొప్పున ప్రతి ఇంటికీ నిరుద్యోగ భృతి ఇస్తానన్నారు. ఒక్క రూపాయి ఇవ్వలేదు. ప్రతి పేదవాడికి 3 సెంట్ల స్థలం.. పక్కా ఇల్లు కట్టిస్తానన్నారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ఒక్క ఇల్లు కట్టించలేదు. బెల్టు షాపులు లేకుండా చేస్తానన్నారు. అదీ చేయలేదు. కర్నూలు జిల్లా ప్రజల సాక్షిగా ముఖ్యమంత్రి హోదాలో మూడేళ్ల కిందట ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అందరినీ మోసం చేశారు. ఇలాంటి చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సమయం ఆసన్నమైంది. నంద్యాల ప్రజలు ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేయాలి. ధర్మం, న్యాయం వైపు నిలిచి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలి'' అని జగన్ పిలుపునిచ్చారు.

నంద్యాల డీఎస్పీపై బదిలీ వేటు



గోపాలకృష్ణ

కర్నూలు: నంద్యాల డీఎస్పీ గోపాలకృష్ణను ఎన్నికల సంఘం బదిలీ చేసింది. ఆయన స్థానంలో ఓఎస్‌డీ రవిప్రకాష్‌కు బాధ్యతలు అప్పగించింది. కర్నూలు ఏపీఎస్పీ రెండో పటాలంలో డీఎస్పీగా పనిచేస్తున్న ఈయన ఉప ఎన్నిక నోటిఫికేషన్‌కు ముందు మంత్రి భూమా అఖిలప్రియ సిఫారసుతో జూలై 4న హరినాథరెడ్డి స్థానంలో డీఎస్పీగా నియమితులయ్యారు. అప్పట్నుంచీ అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతల్ని వేధింపులకు గురిచేస్తున్నారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. కాగా, ఉప ఎన్నిక ప్రచారం కోసం సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో నంద్యాలకు భారీగా డబ్బులొస్తున్నాయని సమాచారమందడంతో ఓ కంటైనర్‌ను ఎన్నికల నిఘా విభాగం శుక్రవారం పోలీసులకు అప్పగించింది. దాన్ని తనిఖీ చేశాక సంబంధిత నివేదికను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పజెప్పాల్సిన డీఎస్పీ గోపాలకృష్ణ.. అసత్య ఆరోపణలు చేస్తే కేసులు పెడతానంటూ ప్రతిపక్ష పార్టీ నేతల్ని బెదిరించడం వార్తలకెక్కింది.

సుందర నంద్యాల చేస్తా: సీఎం

నంద్యాల నుంచి సాక్షి ప్రతినిధి: ఎన్నికల ప్రచారం కోసం తాను నంద్యాల రాలేదని, అభివృద్ధి పనులు చూసేందుకు వచ్చానని సీఎం చంద్రబాబు చెప్పారు. నంద్యాల చరిత్రలో ఎప్పుడూ చేయనన్ని కార్యక్రమాలు చేశామన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి అభ్యర్థన మేరకు రోడ్ల విస్తరణ పనులతో పాటు పేదలకు ఇళ్లు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. శనివారం కడప నుంచి హెలికాప్టర్ ద్వారా నంద్యాల చేరుకున్న ఆయన అయ్యలూరు నుంచి రోడ్‌షో ప్రారంభించారు. పలు చోట్ల ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. నంద్యాలను స్మార్ట్ నంద్యాలగా, సుందర నంద్యాలగా మార్చి ఆదాయాన్ని పెంచుతామన్నారు. 'పేదలే నా ఆస్తిగా పెట్టుకొని పనిచేస్తా ఉంటే, నన్ను కాల్చి చంపాలంటారు... ఉరి తీయాలంటారు. నా చొక్కా విప్పాలంటారు. ఇది న్యాయమేనా తమ్ముళ్లూ. మనమేమి కాల్చి చంపొద్దు, ఓటు ఆయుధంతో బుద్ధి చెప్పండి. మిమ్మల్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదే. నేను చూసుకుంటా. నాకు వదిలేయండి' అని సీఎం వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపింది తానేనన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత అంతా తనపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రిని చేశారన్నారు. తన చేతికి ఉంగరాలు లేవని, వాచీ కూడా లేదన్నారు. రాగులు, సజ్జలు, కూరగాయలే తన తిండి అని చెప్పారు. ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. మీరిచ్చే మెజార్టీ నాకు టానిక్ లాంటిదన్నారు. మరోవైపు నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలిచినా.. తన ప్రమేయం లేకుండా అభివృద్ధి జరగదంటూ సీఎం చంద్రబాబు బెదిరింపు ధోరణిలో మాట్లాడారు.



నంద్యాల అయ్యలూరు రోడ్డులో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు

అగ్రిగోల్డ్, కేశవరెడ్డి బాధితుల నిరసనలు..

సీఎం చంద్రబాబు ప్రసంగిస్తుండగా అగ్రిగోల్డ్ బాధితుల నుంచి నిరసన వ్యక్తమైంది. మాకు అన్యాయం చేస్తున్నారంటూ ప్రసంగం ముగియగానే అయ్యలూరులో బాధితులు కేకలు వేశారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. అగ్రిగోల్డ్, కేశవరెడ్డిలను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి పోషించిందని ఆరోపించారు. కేశవరెడ్డిని టీడీపీలో చేర్చుకుంది మీరేనని కొందరు కేకలు వేసినా సీఎం పట్టించుకోలేదు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన సీఎం

నంద్యాల రోడ్‌షోలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి పలు హామీలు గుప్పించారు. రెండు నెలల్లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, కాపులకు ఉద్యోగ, విద్యా అవకాశాలు కల్పిస్తానని, రూ. వందకోట్లు నిధులు కేటాయించి ముస్లిం కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్లు ప్రభుత్వమే చేసేలా కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడతామని, చంద్రన్న బీమా పథకం కింద అందజేసే డబ్బులు చనిపోయిన వ్యక్తి పెద్దకర్మ రోజునే అందేలా, 50 ఏళ్లలోపు వ్యక్తి చనిపోతే రూ. 2 లక్షలు వెంటనే అందజేస్తామని హామీలు ఇచ్చి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి మాట్లాడటం గమనార్హం.

పెచ్చుమీరుతున్న టీడీపీ ఆగడాలు

ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

సాక్షి, హైదరాబాద్: నంద్యాల పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న కొద్దీ అధికార పార్టీ ఆగడాలు శృతిమించుతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఘాటుగా ఫిర్యాదు చేసింది. పార్టీ తెలంగాణ శాఖ ప్రధాన కార్యదర్శి కె శివకుమార్ శనివారం రాత్రి ఎన్నికల సంఘం అదనపు సీఈవో అనూప్‌సింగ్‌ను కలసి నంద్యాల్లో టీడీపీ అడ్డగోలు వ్యవహారాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. సీఎం వంట వాహనం తనిఖీ విషయంలో శుక్రవారం హైడ్రామా నడిపించారని, ఇదే వాహనంతో వెళ్లిన మరో రెండు వాహనాలను తప్పించినట్టు స్థానికులు చెబుతున్నారని తెలిపారు. ఆ వాహనాల్లో అధికార పార్టీ పెద్ద ఎత్తున నగదు తరలించినట్టు అనుమానాలు బలపడుతున్నాయని, దీనిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరిపించాలని కోరారు. టౌన్‌లెవల్ ఫెడరేషన్, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ అధికార పార్టీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని, స్వయం సహాయక బృందాలను ప్రలోభపెడుతున్నారని ఈసీకి వివరించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకపోతే ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని బెదరిస్తున్నారని పేర్కొంటూ, వారి పేర్లతో సహా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

హోదా రాయితీలు పదేళ్ల పొడిగింపు

- కశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, ఈశాన్య రాష్ట్రాలకు ప్రయోజనం
- రూ. 27,413 కోట్లు ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- ఆరు వారాల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామన్న జైట్లీ



సాక్షి, అమరావతి: 'ప్రత్యేక హోదా' కాలం చెల్లిన అంశమని, జీఎస్‌టీ వస్తే హోదా కలిగిన రాష్ట్రాలకు పన్ను రాయితీలు ఉండవన్న వాదన ఉత్త బూటకమని తేలిపోయింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్‌లకు ప్రత్యేక హోదా కింద లభించే పన్ను రాయితీలను కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో పదేళ్ల పాటు పొడిగించింది. ఈమేరకు 4 రోజుల క్రితం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సీఎంతోపాటు కేంద్ర ప్రభుత్వంలో కొనసాగుతున్న టీడీపీ మంత్రులు పచ్చి అబద్ధాలతో రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేశారని దీంతో తేలిపోయింది.

2027 మార్చి 31 వరకు అమల్లో రాయితీలు

జీఎస్‌టీ అమల్లోకి వచ్చిన జూలై 1వ తేదీ నుంచి 2027 మార్చి 31వ తేదీ వరకు ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకు ఈ రాయితీలు అమల్లో ఉంటాయని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించడం గమనార్హం. ఇందుకోసం 27,413 కోట్లను కేటాయించడానికి కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపింది. దీనివల్ల 4,284 కంపెనీలకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుందని, మార్గదర్శకాలను ఆరు వారాల్లో విడుదల చేస్తామని జైట్లీ తెలిపారు.

రిఫండ్ రూపంలో చెల్లింపులు

నార్త్ ఈస్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ 2007 కింద ఏర్పాటైన సంస్థలతో పాటు ప్రత్యేక హోదా కలిగిన కశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఏర్పాటైన కంపెనీలు ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత మొదటి పదేళ్ల పాటు ఎక్సైజ్ డ్యూటీ నుంచి మినహాయింపు ఇచ్చారు. కానీ ఇప్పుడు సెంట్రల్ ఎక్సైజ్ చట్టం రద్దు కావడంతో ఈ నిబంధనల కింద ఇచ్చే రాయితీలు జీఎస్‌టీ రాకతో రద్దయిపోయాయి. దీంతో పన్ను రాయితీలను పదేళ్ల పాటు రిఫండ్ రూపంలో చెల్లించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం జీఎస్‌టీలో కేంద్రం వాటాగా వచ్చే సీజీఎస్‌టీ, ఐసీఎస్‌టీ పన్నులను తిరిగి చెల్లించనుంది. దీనికి రూ. 27,413 కోట్లు అవసరమని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ ప్రమోషన్ (డీఐపీపీ) అంచనా వేసింది.

హోదా కోసం ప్రధాన ప్రతిపక్షం ఒంటరి పోరాటం..

ప్రత్యేక హోదా కాలం చెల్లిన అంశమని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు అధికార పార్టీకి చెందిన నేతలు సాకులు చెబుతున్నా ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ సీపీ ఒక్కటే దీనిపై గట్టిగా పోరాడుతూ వస్తోంది. ఢిల్లీ నుంచి గల్లీదాకా పోరాటాలు చేయడమే కాకుండా పార్లమెంటు ఉభయసభల్లో ఈ అంశాన్ని పలుమార్లు ప్రస్తావనకు తెచ్చింది. రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు పోరాటం ఆపేది లేదని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. లౌక్యం, దౌత్యం, పోరాడటం ద్వారా ఏపీకి ప్రత్యేక హోదాను సాధించడం సాధ్యమేనని ఆయన పదేపదే ఉద్ఘాటించారు. ఇప్పుడు కేంద్రం ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక హోదాను పదేళ్ల పాటు పొడిగించడంతో ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ వాదనకు మరింత బలం చేకూరింది. ప్రభుత్వం చిత్తశుద్ధితో పోరాడితే మన రాష్ట్రానికి కూడా ఈ ప్రయోజనాలు దక్కే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయని విశ్లేషిస్తున్నారు.

ఎన్ని ఇబ్బందులు పెట్టినా మడమతిప్పం: ముద్రగడ



కిర్లంపూడి (జగ్గంపేట): రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టినా, అణచివేతకు గురిచేసినా ఉద్యమం నుంచి మడమ తిప్పబోమని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం స్పష్టం చేశారు. ఉద్యమాన్ని గ్రామ స్థాయి నుంచి ఉధృతం చేయాలని కాపు జాతికి ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమం ఆఖరిదశలో ఉన్నందున యావత్తు కాపుజాతి ఉద్యమంలో పాలుపంచుకోవాలన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని స్వగ్రామం కిర్లంపూడి నుంచి అమరావతికి ముద్రగడ తలపెట్టిన పాదయాత్రను గత 25 రోజులుగా పోలీసులు నిత్యం ఇంటిగేటు వద్దే అడ్డుకుంటున్న సంగతి తెలిసిందే. శనివారం ముద్రగడ, కాపునేతలు యథావిధిగా గేటు వద్ద కుర్చీలపై బైఠాయించి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరసన తెలిపారు.

సాక్షి

పెళ్ళిచూపులు

ఆదివారం 20-8-2017

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



SC హిందు మాల/37y / 5'3" /PG / Pvt. జాబ్/ 15000/- PM/ సొంతిళ్ళు/ లేట్ మ్యారేజ్/ Hyd వరుడికి డిగ్రీ / జాబ్ వధువు 1st/2nd కావాలి. కులప్రసక్తిలేదు.డైరెక్ట్. 9949531319 [HA-48328]

కమ్మ/లేట్/35y /డిగ్రీ/ మేనేజర్ / 30,000/- PM /5'5" గల వరుడుకి వధువు కావలెను. (కట్నం ప్రసక్తిలేదు) ఫ్రీ రిజిస్ట్రేషన్. అర్జెంట్. 9502523516 [HA-16500]

క్రిస్టియన్ మాల/ 30 సం॥/ 5'7"/ B.Tech/ Net MBA/ IIM/ పవర్ ఫైనాన్స్ C Govt. Job / చాలా అందమైన వరునికి తగిన వధువు కావలెను. 9948136776 [HA-691601]

ముదిరాజ్ 28year / 5'8"/ MBA/ Jr Asst. Officer In Ralway / 45,000/- PM (2 Cr ప్రాపర్టీ) వెల్ సెటిల్డ్ అయిన వరుడుకి వధువు కావలెను. 8142220475 [HA-2000]

కుల పట్టింపులేదు/రెండవ సంబంధం/ 32 year / 5'10"H/ MBA/ Manager in Genpact / 50,000/- PM వెల్ సెటిల్డ్ అయిన వరుడుకి వధువు కావలెను. 8142220817 [HA-2000]

డైరెక్ట్/మున్నూరు కాపు/33/5'10"/B.Tech / 2 L PM/ బిజినెస్/ Own House in Hyd లో ఉన్న వరుడికి కాపు/రెడ్డి ఫ్యామిలీ నుండి తెలంగాణలో సెటిల్డ్ వధువు కావలెను. 9052962498 [HA-691025]

కాపు/ 36/5'11"/BSc/2 L PM/ రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్న మొదటి అబ్బాయికి చదువుకున్న అందమైన 1వ, 2వ అమ్మాయి కావలెను. (డైరెక్ట్) సంప్ర. 9392468889 [HA-691025]

వెలమ : 32/5'6", Fair సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్, జీతం 3 lakhs pm వరునకు కన్వర్టడ్ పెంతకోస్తు 25-28 yrs, 5'4", K. వెలమ వధువు కావలెను 97050 66878 [B-389]

కులప్రసక్తిలేదు, క్రిష్టియన్ మాదిగ, 28/6"/ M.Tech, Ph.D.-1 Lakh P/M అందమైన వరుడుకు MBBS, DGO, MS, MD (Pred) చేసిన వధువు కావలెను. డైరెక్ట్, నో బ్రోకర్స్. 79930 38858 [B-884367]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015 Email: kcreddy43@gmail.com

వధువు కావలెను

Reddy/ MBBS /MS (Sur) Borth Parents - Doc/28/5'11"/V.Smart / 50 Cr (Prop) * Cont: K.C.Reddy Mar Bur, Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ B.Tech / MS/ Big Business / Hyd/ 225 Cr (Prop) / 29/5'8"* Cont: K.C.Reddy Mar Bur, Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ B.Tech /MS /H1/USA/ V. Smart / Young Boy / 24/6'/30 Cr Prop/ Hyd * Cont: K.C.Reddy Mar Bur, Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ Very Big Business/ B.Tech/ MBA/ 31/6'/V. Smart / 400 Cr Prop* Cont: K.C.Reddy Mar Bur, Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ Business / B.Tech/ MS /29/5'8"/225 Cr (Prop) * 27/5'8"/200 Cr * 30/5'10"/300 Cr * 26/6'/150 Cr * 28/6'/200 Cr * 29/5'10"/250 Cr* Cont: K.C.Reddy , Ph: 9849321309

Reddy/ MBBS /PG * 28'6'/15 Cr * 29/5'10"/DM/ 50 Cr * 30/5'7"/50 Cr * 30/6'/25 Cr * 27/6'/50 Cr* 28/5'9"/25 Cr *29/5'8"/50 Cr*Cont: K.C.Reddy Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ MBBS / Res-Doc-USA * 27/6'/50 Cr * 35/5'6"/50 Cr * 30/6' * 30/ 5'7" * 29/5'7" * 30/5'7" * 26/5'7" *Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015

Reddy/ Australia * B.Tech / MS/ Citizen/ 28/5'9"/30 Cr * PR / 30 /5'8"/ 25 Cr / 6 L / Rents* Cont: K.C.Reddy Ph: 9849321309 / 9347807015

Reddy/ B.Tech / MS/H1/USA * 29/5'7"/ 150K /70 Cr * 27/5'8"/100K/30 Cr * 31/6'/ 150K/ 30 Cr* 28/5'11"/60 Cr* Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ B.Tech / IIT/BITS/H1/USA * 31/ 6'/150K/30 Cr * 27/5'10"/25 Cr * 25/6'/15 Cr*Cont: K.C.Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309 [D-037]

వరుడు కావలెను

Reddy/ US Green Card - Most Beautiful / 26/5'6'/Rich Family * Cont: K.C.Reddy Mar Bur, Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ B.Tech / MBA/ Royal Family / 28/5'3'/ Manager / 18 L / Yr / 13 Cr (Prop) Her Share / Hyd / Needs any Well Settled. * Cont: K.C.Reddy Ph: 9849321309

Reddy/ Rich * B.Tech/ 27/5'3"/50 Cr * 27/5'5"/40 Cr * 29/5'2 1/2"/100 Cr* 27/5'7"/50 Cr* 23/5'4"/50 Cr/ 26/5'6"/100 Cr * Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ B.Tech / MS/H1/USA * 25/5'3 1/2"/ 40 Cr * 27/5'5"/25 Cr * 27/5'4"/30 Cr * 26/5'2"/20 Cr* 24/5'5"/10 Cr * 28/5'5"/20 Cr * Cont: K.C.Reddy Ph: 9849321309 / 9347807015.

Reddy/ MBBS/ PG/Rich * 26/5'6"/10 Cr * 27/5'7"/100 Cr * 28/5'5"/50 Cr * 30/5'7"/15 Cr* Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ MBBS / Res-Doc-USA * 25/5'4"/ 120 Cr* 25/5'7"/50 Cr* 28/5'5"/10 Cr * 30/ 5'2"/ 10 Cr * 28/5'3" * 27/5'7"/10 Cr* Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015

Reddy/ B.Tech / 24/5'4"/10 Cr*27/5'6"/25 Cr * 27/5'5"/ 20 Cr * 24/5'6"/60 Cr * 25/5'7"/8 Cr* 27/5'3"/ 20 Cr * 27/5'3"/10 Cr * Cont: K.C.Reddy Ph: 9849321309

Reddy/ B.Tech/M.Tech/26/5'4"/6 Cr * 25/5'5"/5 Cr *30/5'2"/20 Cr*25/5'6"/15 Cr * 25/5'1"/20 Cr * 26/5'3" * Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ B.Tech (IIT)/BITS / 25/5'7"/30 Cr *29/5'6" *25/5'9"/*29/5'3"/* 26/5'2" *26/5'5"*26/5'3"* Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ MBBS - Needs any Well settled * 22/5'5"/15 Cr * 28/5'5"/50 Cr * 27/5'7"/100 Cr* Cont: K.C.Reddy Mar Bur, Ph: 9849321309 / 9347807015.

కులప్రసక్తిలేదు, Age: 27, Hight: 5.6, Private Job, పెళ్ళికాని అబ్బాయికి Rich Family Widow వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్. 95024 97107 [B-884307]

కాపు (కన్వర్టెడ్ క్రిష్టియన్) : 35 Y/5'6/ Fair/ లేటు మ్యారేజ్, ఒంటరి, కట్నం పట్టింపు లేని వరునికి అందమైన 1వ లేదా 2వ వధువు కావలెను. డైరెక్ట్ : 7036989963 [M-855586]

గౌడ్ ఎత్తు 5.2, Age 34, చదువు ఇంటర్, లేటు మ్యారేజ్. కులపట్టింపు లేదు, తల్లిదండ్రులు లేని పేదవానికి వధువు కావలెను. 1వ, 2వ ఇల్లరికం అయిన OK, డైరెక్ట్ సంప్ర॥ 09010174203 [Y-853089]

Free Registration/బ్రాహ్మణ వధువులకై శ్రావణ మాసం సందర్భంగా Photo Biodataతో సంప్రదించండి. 9704656103/ 9533608887 / bhavaniecil @gmail.com (Late / 2nd Marrriage also) [HA-19186]

బ్రాహ్మణ 41/5'6"/Irrigation Dept/ Hyd* 37/5'8"/SBI/Hyd *33/ 5'5"/ Infosys/ Hyd *31/5'11"/ IBM *37/5'5"/ TCS/Hyd *36 / 5'5"/ L&T/ Hyd *34/5'9"/ Wipro / 9704656103/9533608887 [HA-19186]

బ్రాహ్మణ /2nd Marriage / 28/5'9"/Infosys / Hyd* 33/5'5"/Scientist (Govt.) *36/ 6'/ SWE/ USA *37/5'8"/TCS/Hyd *47/5'5"/ Govt. *38 / 5'6"/ HCL/Hyd / 9704656103/9533608887 [HA-19186]



★

రెడ్డి/52y / 5'9" / ల్యాండ్‌లార్డ్/ 16 లక్షలు PM/ కోట్లాది స్థిరాస్తులు గల ఒంటరి విడో/ డైవర్సీ/ FC మంచి మనస్సు కల 50Y లోపు వధువు కావలెను. 8897389968 [HA-48341]

రెడ్డి/27 /5'7" /B.Tech / Very Fair / Former SWE / Settled Business / 5 L Per Month/ No Bad Habits/ కట్నం ప్రసక్తిలేని వరునికి అందమైన సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను. (డైరెక్ట్) 8885576555/ 8106556640 [HA-595545]

వరుడు కావలెను



రెడ్డి /23Y/5'4"H/Qly B.Tech / 20 Cr స్థిరాస్తి/ పేరెంట్స్‌లేని అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. ఆస్తి కుల ప్రసక్తి లేదు. 9989693592 [HA-7085]

రెడ్డి/విడో/33/5'5"/ ఫెయిర్/B.Com / వెల్‌సెటిల్డ్ / లైట్‌గా హ్యాండిక్యాప్డ్ ఉన్న వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. మంచి సపోర్ట్ చేయబడును. (కుల, ధన, చదువు ప్రసక్తిలేదు) 7659999511 [HA-16500]

కుల పట్టింపులేదు (2వ పెళ్ళి) 45/5'3"/ ఇంటర్/ ఓన్ హాస్టల్/ 80,000/- PM + ఓన్ రైస్‌మిల్ గల వధువుకు తగిన వరుడు కావలెను. 7989308874/9121487334 [HA-16500]

రెడ్డి/విడో/5'4' 48Y/ MBA/ బ్యాంక్ ఎంప్లాయి/ 58,000/-Pm/ ఒక పాప వున్న సాంప్రదాయక వధువుకు. గుణ గణాలు కలిగిన వరుడు కావలెను (ఇల్లరికం). 7095922464. [HA-1742]

చౌదరి/డైవర్సీ/31Y/5'4"/ఆటో ఫైనాన్స్ / 10 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. 8790788977 [HA-691601]

పేరెంట్స్ ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్/ పద్మశాలి / 31/5'4"/చామనఛాయ కలర్ / 4 లక్షలు PA/వధువుకు తగిన వరుడు కావలెను. సంప్ర॥ 9652467370 [HA-693457]

రెడ్డి /24/5'5"/Fair / ఇంటర్/ 20 కోట్ల ఆస్తి/ పెళ్ళి పీటల మీద పెళ్ళి ఆగిపోయిన కుల, ఉద్యోగ, ప్రసక్తిలేని సాంప్రదాయక అందమైన వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. 7285978245 [HA-691361]

కాపు/ కుల, ఆస్తి ప్రక్తిలేదు /34/5'6"/Fair / ఇంటర్ / 15 కోట్ల స్థిరాస్తి/ 60 ఎకరాల జీడిమామిడి తోట/ ఎవరు లేని ఒంటరి వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. 9502554983 [HA-691361]

రెడ్డి /విడో/36/5'5"/Fair / డిగ్రీ/ 18 కోట్ల ప్రాపర్టీ/ 3 సొంత అపార్ట్‌మెంట్స్/2 LPM/ యాక్సిడెంట్‌లో ఫ్యామిలీని కోల్పోయిన ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు 7993981640 [HA-691361]

చౌదరి/ 25/5'6"/Fair / డిగ్రీ/ 24 కోట్ల ప్రాపర్టీ/ యాక్సిడెంట్‌లో ఫ్యామిలీని కోల్పోయిన మేనమామ ఆధ్వర్యంలో ఉంటున్న వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. 9121459702 [HA-691361]

కమ్మ /విడో/30/5'5"/Fair /MBBS (డాక్టర్) / 2 కోట్ల ఆస్తి/ 18 నెలల పాప / చాలాఅందమైన వధువుకు మధ్యతరగతి 1వ/2వ వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలున్నా సరే 9121611291 [HA-691368]

మాదిగ/26 Year/5'4"/M. Pharmacy/ SBI P.O./55000/- PM/ వెల్ సెటిల్డ్‌అయిన వధువుకు వరుడు కావలెను. 8142220475 [HA-2000]

కుల పట్టింపులేదు / 26 Year/5'4"/ B.Tech / SWE/ 50,000/- PM/ వెల్ సెటిల్డ్ అయిన వధువుకు వరుడు కావలెను. (2 Cr ప్రాపర్టీ) 8142220817 [HA-2000]

రెడ్డి/26/5'5"/ ఇంటర్/ ఫెయిర్ కలర్/ 2 Cr ప్రాపర్టీ గల వధువుకు కుల/ఆస్తి ప్రసక్తిలేని బిజినెస్/ జాబ్ వరుడు కావలెను. (ఫాదర్ లేరు) 9121405934 [HA-691025]

రెడ్డి/విడో/ 29/5'5"/BSc-BEd / Govt. టీచర్/ 40,000/- PM/ 6 Cr ప్రాపర్టీ ఈ మధ్యనే భర్తను కోల్పోయిన వధువుకు కుల/ఆస్తి ప్రసక్తిలేని ఇల్లరికం వరుడు కావలెను. 8096851488 [HA-691025]

చౌదరి, కుల పట్టింపు లేదు. 25, 5.4", MBA, Fair, 28కోట్లు ఆస్థి గల అందమైన వధువుకు వరుడు కావలెను. kanuka5323@gmail.com 8897078761 [G-227]

కమ్మవిడో: కుల, మత, ధన ప్రసక్తి లేదు 25 కోట్ల ఆస్తి, A:31, H:5.2, Q : MBA, నెలకు 6లక్షల సంపాదన కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్ : 7286906109 [P- 872931]

రెడ్డి/విడో/కుల, ధన ప్రసక్తి లేదు/35 కోట్ల ఆస్తి/34/5'5"/Qly: PG/Very Fair/నెలకు 20 లక్షల సంపాదన గల అందమైన వధువుకు వరుడు కావలెను. 7997651656. [HA-16500]

★

బ్రాహ్మణ/28/5'4"/SBI/Hyd* 31/5'4"/IBM *35/ 5'4"/ TCS / Hyd *30/5'1"/ Accenture *31/5'/ Wipro/ Hyd *38 / 5'3"/ (Govt. Job) / Hyd *28/5'5"/ Infosys/ Hyd/ 9704656103/9533608887 [HA-19186]

వడ్డెర బాల్య వివాహము అయి వెంటనే డైవర్సీ అయిన (25 సం॥ లు డిగ్రీ) అమ్మాయికి జాబ్ లేదా ఉన్నత కుటుంబం నుండి వడ్డెర వరుడు కావలెను. Contact : 95502 12606, 7013278578 [Y-461395]

★★

పద్మశాలి 24/5'5" B.Tech S/W/E, WIPRO 35,000/- PM అందమైన సెటిల్డ్ వధువుకి తగిన వరుడు కావలెను. సంప్ర : 80080 55675 [V- 596761]

మాల క్రిష్టియన్ : 27 y / 5.6 / M.B.B.S, M.S., (Gynic) చదువుతున్న వధువుకు M.D., M.S., B.C.H., వరుడుకాని, Govt. (గ్రూప్ 1 & 2 క్యాడర్) వరుడు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్ : 95024 81380. [L- 598162]

వేదికలు



కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో. రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 1000/- మాత్రమే. మొదటి, లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడో, విడోయర్స్, పెన్షనర్లుకు అన్ని కులాల వారికి సంబంధములు త్వరగా కుదర్చబడును. (స్త్రీలకు ఫ్రీ రిజి॥) 9705782042 [H-693963]

మీ జీవితంలో అందరు ఉండి అర్ధాంగి లేని ఒంటరి అని బాధపడుతున్నారా. అయితే జీవిత భాగస్వామి కోసం సంప్ర॥ కుల పట్టింపులేని 1వ/2వ/లేట్/ విడో / పెన్షనర్స్ వ॥ 25-60 సం॥ 8096731243 [H-691601]

కుల పట్టింపులేని అన్ని కులాల వారికి 1వ/ 2వ/లేట్ / డైవర్సీ/ విడో / పెన్షనర్స్ వ॥ 20-60 సం॥ వారికి సంబంధాలు చూడబడును. సంప్ర॥ 9121864204 [H-693177]

కేవలం మాల మాదిగ ST, క్రిస్టియన్, మా ప్రత్యేకత 1వ, 2వ, లేటు, డైవర్సీ, విడోస్, ఇల్లరికం Govt & సాఫ్ట్‌వేర్ జాబ్స్, దేశ విదేశ సంబంధాలకై AP, తెలంగాణలో (3 బ్రాంచిలు) 7032961809 [H-691502]

100% ఉచిత వివాహ సమాచార వెబ్‌సైట్ jeelakarrabellam.com నందు ఫ్రీగా రిజిస్టర్ చేసుకొని మీకు నచ్చిన Profiles ఫోన్ నెంబర్లు ఉచితంగా చూసుకోండి సంప్ర॥ 98497 44707 [G-597425]

Visit//www.amityalliances.com / Most popular marriage bureau for Telugu speaking educated people worldwide. Register FREE. [V- 5785]

Christians Praise Zion Marriages, Protestants, RCS, Engineers, Doctors, Govt & Pvt. Late Divorcees Ph: 8106572325/8317577461 [H-691601]

★

బ్రాహ్మణ లేటు మ్యారేజ్/విడో/డైవర్సీ/ వధూవరుల పరిచయవేదిక 03-09-17న జ్యోతి గార్డెన్స్, ECIL, Hyd లో జరుగును. * Time : 1 PM TO 6 PM, 9704656103/9533608887 [HA-19125]

★★

TEAM మ్యారేజి బ్యూరో: కమ్మ మరియు అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు కుదర్చబడును. విడోస్, డైవర్సీకి ఫ్రీ కన్సల్టెన్సీ. సంప్ర॥ ✆ 0866-6659296, 97053 59007. [B-599187]

విశ్వబ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం బ్రహ్మముడి గుంటూరు. ఇది విశ్వబ్రాహ్మణుల ప్రత్యేక సంస్థ (ఉచిత సేవలు మరియు రుసుముతో కూడిన) సేవలు.94911 25725 [G-617251]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

Combined : 1430/- for 4 Lines, 385/- Extra Line
Andhra Pradesh: 990/- for 4 Lines (Incl. Hyd) 275/- Extra Line
Telangana : 880/- for 4 Lines (Incl. Hyd) 240/- Extra Line
* Color 25% Extra

నిజామాబాద్	: 99122 20764	తిరుపతి	: 99122 20584	తాడేపల్లి గూడెం	: 99122 20558
కరీంనగర్	: 9705933396	కడప	: 99516 02932	రాజమండ్రి	: 99122 20358
వరంగల్	: 99516 02868	అనంతపూర్	: 99122 20718	విజయవాడ	: 9912225442
నల్గొండ	: 95055 08382	కర్నూల్	: 99122 20575	గుంటూరు	: 99122 20349
మహబూబ్‌నగర్	: 99128 22811	శ్రీకాకుళం	: 99122 20343	ఒంగోలు	: 99122 25431
ఖమ్మం	: 99122 20596	విశాఖపట్నం	: 99122 20550	నెల్లూరు	: 99122 20736

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో సంప్రదించండి.

6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-23256000 Ext: 6230 / 6235 Cell: 9912225456.

తొక్కిస్తున్నారు

చవకగా... తేలికగా ✦ వాహనంతో దాడులకు ఉగ్రసంస్థల మొగ్గు



'సాధ్యమైనంత ఎక్కువగా ప్రాణనష్టం కలిగించడం... అదీ పెద్దగా వ్యూహరచన అవసరం లేకుండా, అత్యంత చవకగా' అనేది ఇప్పుడు ఉగ్ర సంస్థల లక్ష్యంగా మారింది. ఒకప్పుడు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి, ఎంతోమందిని దాడిలో భాగస్వాములను చేసి... రెక్కీలు నిర్వహించి, పక్కా ప్రణాళికతో దాడులు చేసి విధ్వంసం సృష్టించేవారు. ఎక్కడ, ఏ రోజు, ఏ సమయానికి దాడికి తెగబడాలనే దాన్ని ముందే నిర్ణయించుకునే వారు. భారీ ప్రాణనష్టం కలిగించడం ద్వారా పాశ్చాత్యులను భయభ్రాంతులకు గురిచేసేవారు. కానీ ఇప్పుడు పంథా మారింది. ఓ పికప్ (సరుకు రవాణా) వాహనాన్ని అత్యంత వేగంగా నడుపుతూ జనాన్ని తొక్కించడమే. ఉగ్రవాద సంస్థలు ఈ తరహా దాడులకు మొగ్గడం వెనుక పలు అనుకూలతలు ఉన్నాయి. బార్సిలోనా దాడి నేపథ్యంలో అవేమిటో చూద్దాం...

కనిపెట్టే అవకాశం ఉండదు...

రైళ్లలో, బస్సుల్లో, స్టేడియాల్లో లేదా ఇతర జనసమ్మర్థ ప్రాంతాల్లో బాంబులు పెట్టాలంటే... వాటిని గుట్టుగా రవాణా చేయాలి. విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, సినిమా హాళ్లు, షాపింగ్ మాల్స్ లాంటి చోట్ల మెటల్ డిటెక్టర్లు, సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా ఉంటుంది. కాబట్టి బాంబులను అనుకున్న చోటకు చేర్చడం కష్టం. మానవ బాంబులుగా మారి దాడి చేద్దామన్నా ఇదే పరిస్థితి. పైగా బాంబులను తయారుచేయడం, రవాణా... రిస్క్‌తో కూడుకున్నవి. ఏమాత్రం తేడా వచ్చినా... పేలిపోతారు.

కుట్ర భగ్నం చేయడం కష్టం...

సాధారణంగా నిఘా వ్యవస్థలు ఉగ్ర కదలికలపై గట్టి నిఘా పెడతాయి. ఇంటర్నెట్‌పై, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే సంభాషణలపై కన్నేసి ఉంచుతాయి. ఫోన్ సంభాషణలపైనా నిఘా ఉంటుంది. ఆధునిక భద్రతా వ్యవస్థల కళ్లుగప్పి... ఐసిస్ ఆక్రమిత ప్రాంతం నుంచి యూరోప్ దేశాల్లోని తమ సానుభూతిపరులతో, ఉగ్రవాదులుగా మారిన వారితో సంప్రదింపులు జరపడం అంత తేలిక కాదు. ఇలా ప్రయత్నించే సందర్భాల్లో పలు ఉగ్రకుట్రలు భగ్నమవుతుంటాయి. అదే సానుభూతిపరులను ఒంటరిగా వాహనదాడులకు ప్రేరేపిస్తే... ఎలాంటి అవరోధాలు లేకుండా పని ఇట్టే పూర్తయిపోతుంది. భారీ ప్రాణనష్టం ద్వారా... విపరీతమైన ప్రచారం లభిస్తుంది. ఉగ్ర సంస్థల లక్ష్యం తేలికగా నెరవేరుతుంది. అందుకే ఉగ్ర సంస్థలు తమ మాధ్యమాల ద్వారా ఇలా ఒంటరిగా దాడులు చేసే వారిని అమరయోధులుగా కీర్తిస్తూ ఆకాశానికెత్తుతున్నాయి. తద్వారా మరింత మందిని ఈ దిశగా ప్రేరేపించే ప్రయత్నం చేస్తున్నాయి.

శిక్షణ అక్కర్లేదు...

ఉగ్రసంస్థలు తాము రిక్రూట్ చేసుకునే వారిని... తమ అనుకూల ప్రాంతాలకు రప్పించి శిక్షణ ఇస్తుంటాయి. తుపాకీ కాల్చడం, బాంబుల తయారీ, ఎవరికీ అనుమానం రాకుండా పనిచేసుకుపోవడం, కోడ్ భాష తదితర అంశాల్లో శిక్షణ ఇస్తుంటాయి.

చవక... తేలిక

బాంబుదాడుల్లో ఎన్నో వ్యయప్రయాసలుంటాయి. అదే పికప్‌తో చేసే దాడి చాలా చవక. చేయాల్సిందల్లా ఓ వాహనాన్ని అద్దెకు తీసుకోవడం. జనంతో కిటకిటలాడే ప్రదేశానికి వెళ్లి విచక్షణారహితంగా వాహనాన్ని నడిపి భీభత్సాన్ని సృష్టించడం. ఖర్చు పరంగా ఇది చాలా చవక, అమలుపరంగా అత్యం త తేలిక. ఒకవేళ ముందు జాగ్రత్తగా ఇలాంటి వాహనాలను తనిఖీ చేసినా... నడుపుతున్న వ్యక్తి ఉద్దేశాన్ని పసిగట్టడం అసాధ్యం.

ఎలా మొదలైంది...

పేలుడు పదార్థాలతో నిండిన వాహనంతో శత్రు శిబిరంలోకి చొచ్చుకెళ్లి పేల్చివేయడం... చాలా కాలంగా ఉంది. కానీ వాహనంతో గుద్దిచంపడాన్ని 2008లో ఇజ్రాయిలీలపై దాడికి పాలస్తీనియన్లు తొలుత ప్రారంభించారు. తర్వాత అల్‌ఖైదా, ఐసిస్‌లు వ్యతిరేకులపై దాడికి దీన్నో సమర్థ ఆయుధంగా వాడొచ్చని గుర్తించి ప్రచారం ప్రారంభించాయి. 2014లో ఐసిస్ మీడియా గ్రూపు ఎనిమిది నిమిషాల వీడియోను విడుదల చేసింది. పాశ్చాత్యులను, ఇస్లాంను అనుసరించని వారిని భయభ్రాంతులకు గురిచేయండి. ఎప్పుడేం జరుగుతుందోననే భయంతో వారికి నిద్ర కూడా పట్టకూడదు. మనవారి కోసం పోరాడటానికి సిరియా, ఇరాక్‌లకు రానక్కర్లేదు. మీరున్న చోటే... మీ కార్లను ఆయుధాలుగా వాడండి. జనాన్ని కార్లతో తొక్కిచంపండి' అని ఇందులో ఐసిస్ పిలుపిచ్చింది. తర్వాత ఈ తరహా దాడులు పెరిగాయి.



– సాక్షి నాలెడ్జ్ సెంటర్

వాహన దాడులు..

డిసెంబర్ 2014: ఫ్రాన్స్‌లోని నాంతెస్‌లో వ్యాన్, డిజాన్‌లో కారుతో ఢీకొట్టిన ఘటనల్లో 20 మంది గాయపడ్డారు.

జూలై 14, 2016: ఫ్రాన్స్‌లోని నైస్‌లో ఉగ్రవాది భారీట్రక్కుతో జనంపైకి దూసుకెళ్లి ఏకంగా 86 మంది చావుకు కారణమయ్యాడు. వందమంది పైచిలుకు క్షతగాత్రులయ్యారు.

డిసెంబర్ 19, 2016: బెర్లిన్‌లోని క్రిస్మస్ మార్కెట్లోకి ట్రాక్టర్ ట్రైలర్‌ను నడిపి అనిస్ అమ్రీ (ట్యునీషియా) 12 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్నాడు. ఘటన జరిగిన నాలుగురోజులకు అమ్రీని కాల్చిచంపారు.

మార్చి 22, 2017: లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ బ్రిడ్జిపై నడిచి వెళుతున్న పాదచారులపైకి ఎస్‌యూవీని నడిపి నలుగురిని చంపిన ఖాలిద్ మసూద్... తర్వాత కిందకు దిగి ఓ పోలీసు అధికారిని పొడిచి చంపాడు. చివరకు భద్రతా బలగాలు అతన్ని కాల్చి చంపాయి.

ఏప్రిల్ 7, 2017: స్వీడన్‌లోని స్టాక్‌హోమ్‌లో ఓ ఫుట్‌పాత్‌పైకి ట్రక్కును నడిపి ఐదుగురిని పొట్టనబెట్టుకున్నాడు ఉజ్బెకిస్థాన్‌కు చెందిన రఖ్‌మత్ అకిలోవ్.

జూన్ 3, 2017: లండన్ బ్రిడ్జిపై పాదచారులపైకి వ్యాన్‌ను నడిపి... తర్వాత దారినే పోయేవారిని కత్తులతో పొడిచారు తీవ్రవాదులు. దాడిలో ఎనిమిది మంది మృతి చెందారు.

జూన్ 19, 2017: లండన్ మసీదులో ప్రార్థనకు వచ్చిన వారిపైకి డారెన్ ఓస్బోర్న్ అనే వ్యక్తి వ్యాన్‌తో ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, 11 మంది గాయపడ్డారు.

ఆగస్టు 17, 2017: బార్సిలోనాలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో జనంపైకి ఓ వ్యాన్ దూసుకెళ్లింది. 13 మంది మృతి చెందగా, 100 మంది దాకా గాయపడ్డారు.



మళ్లీ జాత్యహంకార ఆగడాలు!

శ్వేతజాతీయవాదుల హింస అమెరికాను మళ్లీ కలవరపెడుతోంది. కిందటి శనివారం వర్జీనియా రాష్ట్రంలోని షార్లట్స్‌విల్ నగరంలో తెల్లజాతి అమెరికన్ల దాడుల్లో ప్రాణనష్టం జరగడంతోపాటు వారి నిరసన ప్రదర్శనలు ఇతర ప్రాంతాలకు విస్తరించాయి. దీంతో అన్ని రంగుల జాతుల ప్రజలకు 'అవకాశాల స్వర్గధామం'గా పరిగణించే దేశంలో జాతుల సహజీవనం ప్రమాదంలో పడిందనే అభిప్రాయం నెలకొంది. షార్లట్స్‌విల్ హింసలో ముగ్గురు మరణించారు. 34 మంది గాయపడ్డారు. శ్వేతజాత్యహంకారుల దాడులను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించకుండా హింసకు అన్ని వర్గాలదీ బాధ్యత అన్నట్టు మాట్లాడటం కూడా అమెరికా ఉదారవాదాన్ని నమ్మే ప్రజాస్వామ్యవాదులకు మింగుడుపడటం లేదు. 2008 నవంబర్ అధ్యక్ష ఎన్నికల్లో నల్లజాతికి చెందిన బరాక్ ఒబామా విజయంతో దేశంలో జాతివివక్ష అంతమైందనే వాదనను తెల్లజాతి మేధావులు ముందుకు తెచ్చారు. వాస్తవానికి రంగు, జాతి వంటి అంశాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు అందించే ప్రక్రియ ముందుకుసాగడం వారికి ఇష్టంలేదు. అనేక రంగాల్లో శ్వేతజాతేతరులు రాణించడం, పరిమిత సంఖ్యలోనైనా కీలక పదవులు చేపట్టడం, ఆసియా దేశాల నుంచి పెద్ద సంఖ్యలో అమెరికాలోకి వలసలు పెరగడం–వీటన్నిటికి తోడు ఆర్థికసంక్షోభం చుట్టుముట్టడంతో తమ దేశంలో తమకే అన్యాయం జరుగుతోందన్న భావన తెల్లజాతి అమెరికన్లలో బలపడింది.

ఒబామా గెలుపుతో పెరిగిన హింస!

2009 జనవరిలో ఒబామా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ నల్లజాతివారిపై దాడులు పెరిగాయి. అన్నిటికన్నా పెద్ద హత్యాకాండ 2015 జూన్‌లో సౌత్‌కరోలినా రాష్ట్రంలోని చార్లెస్టన్‌లో జరిగింది. ఇక్కడ ఆఫ్రికన్ అమెరికన్లు అధికంగా ఉండే చర్చిపై డిలన్ స్టామ్ రూఫ్ అనే యువకుడు విచ్చలవిడిగా జరిపిన కాల్పుల్లో 9 మంది నల్లజాతివారు మరణించారు. ఏడాదిన్నర విచారణ తర్వాత శ్వేతజాత్యహంకార గ్రూపునకు చెందిన తీవ్రవాదిగా భావిస్తున్న రూఫ్‌కు కోర్టు మరణశిక్ష విధించింది. 2044 నాటికి అమెరికాలో తెల్లజాతి అల్పసంఖ్యాకవర్గంగా (జనాభాలో ఇప్పుడున్న 69 శాతం నుంచి 50 శాతం దిగువకు) మారిపోతుందనే అంచనాలతోపాటు, 21వ శతాబ్దంలో పెరిగిన శ్వేతజాతేతర ప్రజల వలసలు తెల్లజాతి అమెరికన్లను 2016 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతు పలికేలా చేశాయి. ట్రంప్ అధికారంలోకి వచ్చినాగాని తెల్లజాతివారంతా కలిసి లేరనే భావనతో వారందరినీ ఏకంచేయాలనే లక్ష్యంతో శ్వేతజాతీయవాదులు షార్లట్స్‌విల్ వేదికగా ఉద్యమాన్ని ప్రారంభించారు. 19వ శతాబ్దంలో జరిగిన అమెరికా అంతర్యుద్ధంలో బానిస వ్యవస్థ రద్దును వ్యతిరేకించిన కాన్ఫడరేట్ శక్తుల నేతలే... ఇప్పటి క్లూక్లక్స్ క్లాన్, నయా నాజీలు వంటి శ్వేతజాత్యాంహకార గ్రూపులకు ఆరాధ్య దైవాలుగా మరారు. సమానత్వానికి, మానవత్వానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకులైన ఈ కాన్ఫెడరేట్ సేనల నేతల విగ్రహాలు, స్మారకచిహ్నాలు తొలగించడాన్ని ఈ శ్వేతజాత్యహంకారులు పెద్ద పాపంగా పరిగణించి దాన్ని వ్యతిరేకిస్తున్నారు.

– సాక్షి నాలెడ్జ్ సెంటర్

శ్వేతజాత్యహంకారవాదులు ఎంత మంది?

అమెరికా తెల్లజాతివారిదనే వాదనకు శతాబ్దాల చరిత్ర ఉన్నా ఈ సిద్ధాంతాన్ని బలపరిచే గ్రూపుల సంఖ్యను ఖచ్చితంగా అంచనావేయడం కష్టం. దేశంలో ఇలాంటి అతివాద, జాత్యాహంకార సంస్థలు 1600 వరకు ఉన్నాయని అమెరికా పౌరహక్కుల సంస్థ సదరన్ పోవర్టీ లా సెంటర్ అంచనావేసింది. 1865 అంతర్యుద్ధంలో బానిసత్వం రద్దుకు వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాల కాన్ఫెడరేట్ సైన్యంలో పనిచేసిన శ్వేతజాతి మాజీ సైనికాధికారులు క్లూక్లక్స్‌క్లాన్ (కేకేకే) పేరుతో తొలి రహస్య సంస్థను స్థాపించారు. తర్వాత ఇది దేశవ్యాప్తంగా విస్తరించింది. దీని నుంచే అనేక శ్వేతజాత్యహంకార గ్రూపులు పుట్టుకొచ్చాయి. ఈ గ్రూపుల్లో మొత్తం సభ్యులు ఐదు వేల నుంచి 8 వేల మధ్య ఉంటారని అంచనా. ఆర్థిక జాతీయవాదం, స్థానిక అమెరికన్ల ప్రయోజనాలకు మద్దతుగా మాట్లాడే ట్రంప్ విజయం సాధించాక తమ సంస్థలో సభ్యులుగా చేరేవారి సంఖ్య విపరీతంగా పెరిగిందని కేకేకే 2016లో ప్రకటించింది. షార్లట్స్‌విల్‌లో కాన్ఫడరేట్ సేనాని రాబర్ట్ లీ విగ్రహం తొలగింపునకు నిరసనగా శ్వేతజాతివారందరినీ ఏకం చేయడానికి ఈ నెల 12న జరిగిన ర్యాలీ, దానికి పోటీగా జరిపిన ప్రదర్శన (విగ్రహం తొలగింపును సమర్థిస్తూ)తో హింస చెలరేగింది. ఇది ఇతర ప్రాంతాలకు విస్తరించటం కలవరపాటుకు గురిచేస్తోంది. తెల్లజాతివారి ఆధిపత్యానికి చిహ్నంగా భావించే కాన్ఫడరేట్ శక్తులకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తుల, సంస్థల విగ్రహాలు, స్మారకచిహ్నాలు బహిరంగ ప్రదేశాల్లో దేశవ్యాప్తంగా 1500కు పైగా ఉన్నాయి. వీటి తొలగింపునకు లిబరల్స్ పట్టుబడుతుంటే శ్వేత జాతీయవాదులు వారిని ప్రతిఘటిస్తున్నారు.

స్పర్ధయా వర్ధతే విద్య

విద్య నేటి విద్యలో..
- జనరల్ స్టడీస్: ఇండియన్ హిస్టరీ
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్ sakshieducation@gmail.com


ఇంటర్వ్యూ తేదీలు

- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీలో జేఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్, పీఏ, ఆర్ఏ ఉద్యోగాలకు: ఆగస్టు 22
- శ్రీ చిత్ర తిరునాళ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీలో జనరల్ అప్రెంటీస్ పోస్టులకు: ఆగస్టు 23
- బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో ఫార్మాసిస్ట్ పోస్టులకు: ఆగస్టు 24
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా అండ్ ఎంటరిక్ డిసీజెస్‌లో ఫీల్డ్ సూపర్‌వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు: సెప్టెంబర్ 6



ప్రయాణం, పర్యాటకం

ఆర్థిక ప్రభావం



ప్రపంచ వ్యాప్తంగా ప్రయాణ, పర్యాటక రంగం.. అత్యంత ప్రాధాన్యత గల పరిశ్రమగా రూపొందింది. పర్యాటక రంగ అభివృద్ధి.. రవాణా, వసతి, పర్యాటకులను ఆకర్షించడం, మార్కెటింగ్, ప్రభుత్వ నియంత్రణ తదితర అనేక అంశాలపై ఆధారపడి ఉంది. పర్యాటక రంగం.. విదేశీ మారక ద్రవ్య ఆర్జన ద్వారా సంపదను సృష్టిస్తున్న నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు ఈ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. స్మిత్ (1995) అభిప్రాయంలో పర్యాటక రంగ పరిశ్రమ ముఖ్య లక్షణం.. శ్రమ సాంద్రత.
ఈ పరిశ్రమ ఉపాధి అవకాశాలను పెంపొందిస్తుంది. ఒకే ఆదాయ స్థాయి, పెట్టుబడి మూలధనం వద్ద వ్యవసాయం, ఆటోమొబైల్, పెట్రోకెమికల్ రంగాల్లో కల్పించే ఉపాధి కంటే ప్రయాణ, పర్యాటక రంగంలో కల్పించే ఉపాధి అధికంగా ఉంటుంది. ప్రయాణ, పర్యాటక రంగం.. నైపుణ్యం లేని, మధ్యస్థ నైపుణ్యాలున్న, పూర్తిస్థాయి నైపుణ్యాలున్న శ్రామికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ప్రపంచ ప్రయాణ, పర్యాటక మండలి (World Travel and Tourism Council).. 'ప్రయాణ, పర్యాటక రంగ ఆర్థిక ప్రభావం-2017' పేరుతో విడుదల చేసిన నివేదికలో 185 దేశాల్లోని పరిస్థితులను వివరించింది.

ప్రపంచ ప్రయాణ, పర్యాటక మండలి నివేదిక (2017)

- ఐక్యరాజ్యసమితి 2017ని 'ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ సస్టెయినబుల్ టూరిజం ఫర్ డెవలప్‌మెంట్'గా వర్ణించింది. ప్రపంచంలోని పెద్ద ఆర్థిక రంగాల్లో ఒకటైన ప్రయాణ, పర్యాటక రంగం ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి కల్పనతోపాటు ఎగుమతుల పెంపు, సంపద సృష్టికి దోహదపడుతోంది. ఇది ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, పర్యావరణ, వారసత్వ విలువల పెంపునకు దోహదపడగలదని భావించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా తీవ్రవాద కార్యకలాపాలు, రాజకీయ అస్థిరత్వ పరిస్థితులు ఉన్నప్పటికీ 2016లో ప్రత్యక్ష స్థూల దేశీయోత్పత్తి వృద్ధికి 3.1 శాతాన్ని తన వాటాగా అందించడంతో పాటు 60 లక్షల నికర అదనపు ఉద్యోగాలను సృష్టించింది. మొత్తంమీద ఈ రంగం 2016లో 7.6 ట్రిలియన్ డాలర్ల ఆదాయాన్ని (ప్రపంచ జీడీపీలో 10.2 శాతాన్ని) అందించడంతోపాటు 29.20 కోట్ల మందికి మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రతి 10 ఉద్యోగాల్లో ఒక ఉద్యోగాన్ని ఈ రంగం తన వాటాగా కలిగి ఉంది. మొత్తం ప్రపంచ ఎగుమతుల్లో ఈ రంగం వాటా 6.6 శాతం కాగా ప్రపంచ సేవల ఎగుమతుల్లో ఈ రంగం వాటా 30 శాతంగా నమోదైంది. 2017 వార్షిక నివేదిక 185 దేశాలు, ప్రపంచవ్యాప్తంగా 26 ప్రాంతాల్లో 2016లో ఈ రంగంలో జరిగిన అభివృద్ధితోపాటు వచ్చే పదేళ్లలో అభివృద్ధి అంచనాలను వెల్లడించింది.

WORLD TRAVEL & TOURISM COUNCIL

వృద్ధి దిశగా పర్యాటకం

- 2016తో పోల్చితే 2017లో ప్రపంచ ప్రయాణ, పర్యాటక రంగ వృద్ధి 2.1 శాతం ఉండగలదని అంచనా. 2016లో ఈ రంగం ప్రత్యక్షంగా 10.87 కోట్ల మందికి ఉపాధి కల్పించింది. మొత్తం ఉపాధిలో ఈ రంగం వాటా 3.6 శాతం. 2017-27 మధ్య కాలంలో ఈ రంగంలో సగటు ఉపాధి వృద్ధిని 2.2 శాతంగా అంచనా వేశారు. 2017లో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి వృద్ధి 1.9 శాతంగా, 2027 నాటికి సగటు సాంవత్సరిక ఉపాధి వృద్ధి 2.5 శాతంగా ఉండగలదని అంచనా.
- గత ఆరేళ్లుగా ప్రయాణ, పర్యాటక రంగంలో వృద్ధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును (2.5 శాతాన్ని) అధిగమించింది. 2016లోనూ ప్రయాణ, పర్యాటక రంగ వృద్ధి.. వరల్డ్ ట్రావెల్, టూరిజం కౌన్సిల్ రూపొందించిన 'ప్రయాణ, పర్యాటకం - ఆర్థిక ప్రభావం 2017' నివేదిక ప్రకారం మొత్తం 185 దేశాల్లోని 116 దేశాలు సాధించిన సగటు వార్షిక వృద్ధి కన్నా ఎక్కువ. ఆయా దేశాల్లో ఆర్థిక, వ్యాపార సేవలు; తయారీ, పౌర సేవలు; రిటైల్, పంపిణీ, రవాణా రంగం సాధించిన వృద్ధి కన్నా ప్రయాణ, పర్యాటక రంగం సాధించిన వృద్ధి అధికం.
- 2017లోనూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సంపద, ఉపాధి కల్పనకు ప్రయాణ, పర్యాటక రంగం దోహదపడగలదని నివేదిక పేర్కొంది. ప్రత్యక్ష ప్రయాణ, పర్యాటక రంగ జీడీపీ వృద్ధి 2016లో 3.1 శాతం కాగా 2017లో 3.8 శాతానికి పెరగగలదని అంచనా. దీర్ఘకాలంలో ఈ రంగంలో పెట్టుబడి, అభివృద్ధి ఇదేవిధంగా కొనసాగితే ప్రయాణ, పర్యాటక రంగంలో వృద్ధి పటిష్టంగా ఉండగలదని నివేదిక స్పష్టం చేసింది.

ప్రపంచ ప్రయాణ, పర్యాటక రంగ ప్రగతి - అంచనాలు

- 2016లో ప్రపంచ జీడీపీకి ప్రయాణ, పర్యాటక రంగం ప్రత్యక్ష వాటాగా 2,306 బిలియన్ డాలర్లను అందించగా జీడీపీలో ఈ రంగం మొత్తం వాటా 7,613.3 బిలియన్ డాలర్లుగా నమోదైంది. విజిటర్ ఎక్స్‌పోర్ట్స్ 1,401.5 బిలియన్ డాలర్లు, వ్యాపార వ్యయం 1,153.6 బిలియన్ డాలర్లు, మూలధన పెట్టుబడి 806.5 బిలియన్ డాలర్లుగా నమోదైంది.
- 2016లో ప్రపంచ స్వదేశీ వ్యయంలో ప్రయాణ, పర్యాటక రంగ వాటా 4.8 శాతం. కాగా లీజర్ స్పెండింగ్‌లో 2.3 శాతం, వ్యాపార వ్యయంలో 0.7 శాతం, మూలధన పెట్టుబడిలో 4.4 శాతం వాటాను ప్రయాణ, పర్యాటక రంగం నమోదు చేసుకుంది.
- 2017లో ప్రపంచ జీడీపీలో ప్రయాణ, పర్యాటక రంగ ప్రత్యక్ష వాటాలో వృద్ధి 3.8 శాతం. జీడీపీలో ఈ రంగం మొత్తం వాటాలో వృద్ధి 3.6 శాతంగా; మొత్తం ఉపాధికి సంబంధించి ప్రత్యక్ష వాటాలో 2.1 శాతంగా; ఉపాధిలో ఈ రంగం మొత్తం వాటాలో వృద్ధి 1.9 శాతంగా నమోదు కాగలదని అంచనా.
- 2017లో ప్రయాణ, పర్యాటక రంగం స్వదేశీ వ్యయంలో 3.7 శాతం. లీజర్ స్పెండింగ్‌లో 3.9 శాతం. వ్యాపార వ్యయంలో 4 శాతం. మూలధన పెట్టుబడిలో 4.1 శాతం వృద్ధిని ఈ రంగం నమోదు చేసుకుంటుందని అంచనా.
- 2027లో ప్రపంచ జీడీపీలో ప్రయాణ, పర్యాటక రంగ ప్రత్యక్ష వాటాలో వృద్ధి 4 శాతం, మొత్తం ఉపాధికి సంబంధించి ప్రత్యక్ష వాటాలో వృద్ధి 2.2 శాతంగా నమోదు కాగలదని అంచనా.
- 2027లో ప్రయాణ, పర్యాటక రంగానికి సంబంధించి స్వదేశీ వ్యయంలో వృద్ధి 3.9 శాతం, లీజర్ స్పెండింగ్‌లో 4.1 శాతం, వ్యాపార వ్యయంలో 3.7 శాతం, మూలధన వ్యయంలో ఈ రంగం 4.5 శాతం వృద్ధిని నమోదు చేసుకుంటుందని అంచనా.
- 2016లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం పెట్టుబడిలో ప్రయాణ, పర్యాటక రంగ పెట్టుబడి 4.4 శాతం (806.5 బిలియన్ డాలర్లు)గా నమోదైంది. 2017లో ఈ రంగం పెట్టుబడిలో 4.1 శాతం, రానున్న పదేళ్ల కాలంలో సగటున 4.5 శాతం పెరుగుదల ఉండగలదని అంచనా.
- మొత్తం ఎగుమతుల్లో విజిటర్ ఎక్స్‌పోర్ట్స్ 2016లో 6.6 శాతం కాగా 2017లో ఈ మొత్తంలో 4.5 శాతం, 2017-27 మధ్య కాలంలో సగటున 4.3 శాతం పెరుగుదల ఉండగలదని అంచనా.
- 2011లో ప్రపంచవ్యాప్తంగా అంతర్గత సందర్శకుల వినియోగం 4143.4 బిలియన్ డాలర్లు కాగా 2016లో 4976.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. 2017లో ఈ మొత్తం 5169.8 బిలియన్ డాలర్లుగా, 2027లో 7635.1 బిలియన్ డాలర్లుగా ఉండగలదని అంచనా.
- 2016లో మొత్తం ఎగుమతుల్లో విజిటర్ ఎక్స్‌పోర్ట్స్ వాటా 6.6 శాతం కాగా 2017లో విజిటర్ ఎక్స్‌పోర్ట్స్‌లో వృద్ధి 4.5 శాతంగా, 2027లో 4.3 శాతంగా ఉండగలదని అంచనా.
- 2011లో ప్రపంచంలోని ప్రభుత్వాల ఉమ్మడి వ్యయంలో వృద్ధి 1.4 శాతంగా, 2016లో 3.7 శాతంగా నమోదైంది. ఈ వ్యయంలో వృద్ధి 2017లో 2.6 శాతంగా, 2027లో 2.5 శాతంగా ఉండగలదని అంచనా.

జనరల్ ఎస్సే ప్రత్యేకం

ఎకానమీ







డా॥ తమ్మా కోటిరెడ్డి
ప్రొఫెసర్, ఐబీఎస్,
హైదరాబాద్.

దేశంలో ప్రయాణ, పర్యాటక రంగ స్థితిగతులు



- ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల స్థూల దేశీయోత్పత్తిలో ప్రయాణ, పర్యాటక రంగం వాటాకు సంబంధించి భారతదేశం ఏడో స్థానం పొందినట్లు నివేదిక వెల్లడించింది.
- నివేదిక గణాంకాల ప్రకారం 2016లో భారతదేశంలో.. ప్రయాణ, పర్యాటక రంగం ద్వారా 14.1 ట్రిలియన్ రూపాయల ఆదాయ కల్పన జరిగింది. ఇది దేశ జీడీపీలో 9.6 శాతానికి సమానం.
- 2016లో ప్రయాణ, పర్యాటక రంగం 40.3 మిలియన్ల మందికి ఉపాధి కల్పించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రయాణం, పర్యాటక రంగ ఉపాధికి సంబంధించి భారతదేశం రెండో స్థానంలో నిలిచింది. దేశంలోని మొత్తం ఉపాధిలో ఈ రంగం వాటా 9.3 శాతంగా నివేదిక వెల్లడించింది.
- జీ 20 దేశాల్లో భారత ప్రయాణం, పర్యాటక రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంగా నిలిచింది. మనదేశానికి సంబంధించి 2016లో ప్రయాణ, పర్యాటక రంగ వృద్ధి 8.5 శాతం కాగా, ఇది 2017లో 6.7 శాతంగా ఉండగలదని అంచనా.
- 2016లో భారత పర్యాటక రంగ రాబడిలో విదేశీ సందర్శకులు చేసిన వ్యయం వాటా 12 శాతం.
- ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ (యూఎన్‌డబ్ల్యూటీవో) ప్రకారం.. 2016లో 90 లక్షల మంది భారత్‌ను సందర్శించారు. ఈ అంశానికి సంబంధించి మనదేశం ప్రపంచంలో 40వ స్థానంలో నిలిచింది.
- విజిటర్ ఎక్స్‌పోర్ట్స్‌కు సంబంధించి భారత్‌కు అధిక సామర్థ్యం ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. 2017లో మనదేశానికి సంబంధించి విజిటర్ ఎక్స్‌పోర్ట్స్‌లో 5.4 శాతం మేర వృద్ధి నమోదైనట్లు నివేదిక అంచనా వేసింది. వీసా ప్రక్రియలో మార్పులు తీసుకొచ్చిన నేపథ్యంలో భారత్‌కు విదేశీ సందర్శకుల సంఖ్య పెరిగే అవకాశముంది.





INDIAN AGRICULTURE: PROBLEMS

కాంపిటీటివ్ గైడెన్స్ ఇండియన్ జాగ్రఫీ



SOIL EROSION

Soil erosion is not only a major cause for decreasing soil fertility but loss of valuable crop land. The indiscriminate felling of trees, cattle grazing, faulty land use practices have greatly accelerated the process of soil erosion and soil degradation. Loss of soil fertility is responsible for the low crop yields.

LACK OF IRRIGATION FACILITIES

India has the largest irrigation area of the cultivated land. But still over 60 per cent of the net cropped area lacks irrigation facilities and is dependent on monsoon. As such, the failure of monsoon is the failure in agriculture.

UNRELIABLE RAINFALL

Indian agriculture is dependent to a large extent on the monsoons, which are uncertain, irregular and unequally distributed. Nearly 70 per cent of the net sown area continues to depend on rainfall rather than irrigation. That is why when rains fail, agricultural production is badly affected, resulting in scarcity of food grains.

METHODS OF CULTIVATION

Though a number of crops are grown in India, their average productivity, as compared to other developed countries is quite low. This is because of old and insufficient methods and techniques of farming, inadequate irrigation facilities and inability of the Indian farmers to purchase good quality seeds and modern equipment because of paucity of funds.

FAULTY CULTIVATION OF CROPS

In India, agriculture is practised by repetitive cultivation of the main two food crops rice and wheat. These two crops deplete the soil fertility. Besides, the intensity of production of these two particular crops indicates the agricultural land use pattern. This type of farming is one of the factors for keeping the Indian farmers poor.

MONOCULTURE OF CROPS

Plantation crops like tea, coffee, rubber, cotton, jute, sugarcane and tobacco provide basic raw materials to industries. Yet, they occupy a small area. Indian farmers have shown great enthusiasm in their production. However, efforts to make them profitable are not adequate.

SMALL LANDHOLDINGS

Majority of land holdings in India are very small. These small and fragmented holdings cannot promote modern agriculture. They do not generate enough income to buy new agricultural inputs or make heavy investment. Therefore no scientific cultivation with improved techniques and seeds can take place. Small sized holdings also lead to waste of time, labour and under-utilization of irrigation facilities.

EXPLOITATION OF FARMERS

Land tenure system is another important reason for low productivity in India. Under the Zamindari system the cultivator was only a tenant who could be turned out of the land. Even though Zamindari system has been abolished but its effects have not been completely wiped out.There are still present a section of landowners who act as absentee landlords and get their cultivation done through tenants and sharecroppers. Besides the tenants, a large number of landless labourers also exist. They are paid paltry sum as wages and have to work as bonded labourers. Thus, neither the owners nor the tenants have the urge to raise production.

SUBSISTENCE AGRICULTURE

Subsistence type of agriculture is mainly practised in India. This is because the per capita cultivable land is a mere one-fourth hectare and the farm produce is just enough to sustain the farmer.

HUMAN ELEMENTS

Farmers are poor, debt-ridden and uneducated. They do not follow the modern techniques of farming, nor can they purchase modern equipment. They have no security against the failure of crops, neither do they have capital to invest in agriculture.

THE GREEN REVOLUTION

The 'Green Revolution' is indeed the greatest revolution in the country which helped to transform the economy from food scarcity to food self-sufficiency. It is the term used for describing the manifold increase in India's farm production and productivity, particularly in the case of the major cereal crops like wheat consequent to the adoption of the 'New Agricultural Strategy' since the late-sixties.

The key elements of this new strategy included the following:

- Use of large capital and technological inputs; adoption of modern scientific methods of farming; use of High Yielding Varieties (HYV) of seeds; extension of irrigation facilities, particularly ground water resources; proper use of chemical fertilizers; improvement in marketing and storage facilities; use of insecticides and pesticides; consolidation of land holdings; supply of agricultural credit, and rural electrification.

The Green Revolution had the following impact on Indian agriculture:

(i) It led to the development of intensive agricultural production system that increased production and paved the way for self-sufficiency in respect of foodgrains.

(ii) The adoption of new technology under Green Revolution created more employment opportunities in agriculture.

(iii) It enabled the farmers to obtain increasing returns from agriculture by greater utilization of agricultural inputs.

N.D. Nagesh
Subject Expert,
Hyderabad.




కాంపిటీటివ్ కౌన్సెలింగ్

పోటీపరీక్షలకు సంబంధించి జీవశాస్త్రం సబ్జెక్ట్‌ను ఏవిధంగా ప్రిపేర్ కావాలి? ఏయే పుస్తకాలు చదవాలి?

- రమేష్, నిజామాబాద్.

వివిధ ఉద్యోగ నియామక పోటీపరీక్షల్లో జీవ శాస్త్రం నుంచి 10 వరకు ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇందులో మన చుట్టూ ఉండే మొక్కలు, జంతువులు, వాటి స్వరూపం, వర్గీకరణ, రకాలు, విస్తరణ, ప్రత్యేక లక్షణాలు, పోలికలు మొదలైన అంశాలపై ప్రధానంగా దృష్టిసారించాలి. మొక్కలు, జంతువులపై అడిగే ప్రశ్నలు కొంత మేరకు గందరగోళానికి గురిచేస్తాయి. ప్రత్యేకించి మొక్కలు, జంతువులు వాటి మధ్య పోలికలు, వర్గం గుర్తించమనే సందర్భంలో ఇటువంటి సందేహాలు ఎక్కువగా



వస్తాయి. కాబట్టి వర్గీకరణ, సాధారణ లక్షణాలు, అవయవ నిర్మాణం, ఆహారపు అలవాట్లు వంటి అంశాలను విశ్లేషణాత్మకంగా చదవాలి. అప్పుడే ఇటువంటి ప్రశ్నలకు సమాధానాన్ని సులభంగా ఇవ్వొచ్చు. మరో ప్రధాన విభాగం.. మానవ శరీర ధర్మ శాస్త్రం. ఎందుకంటే ప్రతి పోటీ పరీక్షలో ఈ అంశం నుంచి తప్పకుండా ప్రశ్నలు ఉంటున్నాయి. కాబట్టి మానవ శరీర నిర్మాణంపై పూర్తి అవగాహన పెంచుకోవాలి. జీవశాస్త్రంలో కీలకమైన అంశం.. పరిశోధనలు. ఈ అంశానికి సంబంధించి ప్రశ్నలు వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి జీవశాస్త్ర పరిశోధనలు, చేపట్టిన శాస్త్రవేత్తల గురించి క్షుణ్నంగా చదువుకోవాలి. పరీక్షలో ఇంటర్మీడియెట్ స్థాయి వరకు ప్రశ్నలు అడుగుతున్నారు. కాబట్టి ప్రిపరేషన్‌ను ఇంటర్మీడియెట్ స్థాయి వరకు సాగించాలి. అంటే పదో తరగతి వరకు ఉండి ఇంటర్మీడియెట్‌లో పునరావృతమయ్యే అంశాలకు మాత్రమే ప్రిపరేషన్‌ను పరిమితం చేయాలి.

ఐబీపీఎస్ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్).. 'ప్రొబేషనరీ ఆఫీసర్ (పీఓ)/ మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎంటీ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ ద్వారా 20 బ్యాంకుల్లో భర్తీ చేయనున్న మొత్తం ఖాళీల సంఖ్య 3,562. ఈసారి నోటిఫికేషన్‌లో ఐబీపీఎస్ పలు కీలక మార్పులు చేసింది. ప్రిలిమ్స్, మెయిన్ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో అక్టోబర్/నవంబర్‌లో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఐబీపీఎస్ పీఓ/ఎంటీ పరీక్షల్లో విజయానికి ప్రిపరేషన్ గైడెన్స్..



ఐబీపీఎస్ పీఓ..
విజయానికి మార్గాలు

పీఓ ఎంపిక మూడంచెల్లో చేపడతారు. ప్రిలిమినరీ పరీక్ష (100 మార్కులు)లోని విభాగాలు.. ఇంగ్లిష్ (30), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35), రీజనింగ్ (35). సమయం గంట. నిర్దేశిత కటాఫ్ మార్కులు పొందినవారిని మెయిన్స్‌కు పిలుస్తారు. మెయిన్స్ ఆబ్జెక్టివ్ విధానంలో 200 మార్కులకు ఉంటుంది. రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు- 60 మార్కులు); జనరల్/ఎకానమీ/బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు-40 మార్కులు); ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు-40 మార్కులు); డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు-60 మార్కులు). ఇదే దశలోని ఇంగ్లిష్ లాంగ్వేజ్ టెస్ట్‌లో లెటర్ రైటింగ్, ఎస్సేకు సంబంధించి 2 ప్రశ్నలు ఉంటాయి. 25 మార్కులకు ఉండే ఈ విభాగాన్ని 30 నిమిషాల్లో పూర్తి చేయాలి. మెయిన్ మార్కుల ఆధారంగా ఇంటర్వ్యూకు పిలుస్తారు. మెయిన్ పరీక్ష, ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. మెయిన్ పరీక్ష, ఇంటర్వ్యూలకు వరుసగా 80:20 నిష్పత్తిలో వెయిటేజీ ఉంటుంది.
- మొత్తంగా.. 100 మార్కుల ఆధారంగా మెరిట్ జాబితా రూపొందిస్తారు.

మారిన మెయిన్ పరీక్ష

- మెయిన్‌లో గతంలో అయిదు విభాగాలు ఉండేవి. ఇప్పుడు నాలుగు చేశారు.
- ఈసారి కంప్యూటర్ నాలెడ్జ్ సెక్షన్‌ను రీజనింగ్‌లో కలిపి కంప్యూటర్ ఆప్టిట్యూడ్‌గా మార్చారు. గతంలో ఈ విభాగంలో 20 ప్రశ్నలుండేవి.
- గత నోటిఫికేషన్‌లో జనరల్ అవేర్‌నెస్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు బ్యాంకింగ్‌గా ఉన్న విభాగాన్ని.. జనరల్, ఎకానమీ, బ్యాంకింగ్ అవేర్‌నెస్‌గా మార్చారు. అప్పుడు 20 నిమిషాల్లో పూర్తి చేయాల్సిన ఈ విభాగానికి ఇప్పుడు 35 నిమిషాల సమయం కేటాయించారు.
- గతంలో ఇంగ్లిష్ విభాగంలో 40 ప్రశ్నలకు 40 మార్కులు ఇచ్చేవారు. అరగంటలో పూర్తిచేయాల్సి వచ్చేది. ప్రస్తుతం ప్రశ్నల సంఖ్యను 35కు తగ్గించి 40 మార్కులు ఇస్తున్నారు. సమయాన్ని 40 నిమిషాలకు పెంచారు.
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌గా పేర్కొన్న సెక్షన్‌ను పూర్తిగా డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (డీఐ) సెక్షన్‌గా మార్చేశారు. 50 ప్రశ్నలతో 50 మార్కులకు ఉండే ఈ విభాగానికి 40 నిమిషాల సమయం కేటాయించేవారు. ఈ సారి డీఐ విభాగంలో 35 ప్రశ్నలే ఉండనున్నాయి. వీటికి 60 మార్కులు, 45 నిమిషాల సమయం ఇచ్చారు.
- రీజనింగ్‌లో కంప్యూటర్ ఆప్టిట్యూడ్‌ను చేర్చారు. ఈ రెండు విభాగాల నుంచి 45 ప్రశ్నలు వస్తాయి. ఈ ఒక్క సెక్షన్‌కే గంట సమయం కేటాయించారు.

ప్రిపరేషన్ గైడెన్స్..

మెయిన్ పరీక్ష స్వరూపాన్ని చూసి ప్రశ్నల క్లిష్టత ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. కాఠిన్యత అధికంగా, ప్రాబ్లమ్ సాల్వింగ్‌కు ఎక్కువ సమయం తీసుకునే విధంగా ప్రశ్నలు ఉంటాయి.

రీజనింగ్ + కంప్యూటర్ ఆప్టిట్యూడ్

రీజనింగ్, కంప్యూటర్ విభాగాల్లోని 45 ప్రశ్నలకే గంట సమయం ఇస్తున్నారు. మార్కులు కూడా 60 కేటాయించారు. రీజనింగ్‌లో భాగంగా హై లెవల్ పజిల్స్, సీటింగ్ అరేంజ్‌మెంట్, స్టేట్‌మెంట్స్- ఆర్గ్యుమెంట్స్, స్టేట్‌మెంట్స్-కోర్స్ ఆఫ్ యాక్షన్, సిలాయిజమ్స్, ఇన్‌ఈక్వాలిటీస్ మొదలైన విభాగాల్లో అత్యంత క్లిష్ట ప్రశ్నలు ఎదురవనున్నాయి. కంప్యూటర్ విభాగం నుంచి సాంకేతిక విజ్ఞానాన్ని పరీక్షించే విధంగా డేటాబేసెస్, నెట్‌వర్క్స్, సెక్యూరిటీ, కమ్యూనికేషన్ సిస్టమ్స్ లాంటి వాటిపై లోతుగా పరీక్షించే వీలుంది. ఎంఎస్ ఆఫీస్, ఆపరేటింగ్ సిస్టమ్స్/సాఫ్ట్‌వేర్ బేసిక్స్, ఇంటర్నెట్, వైరస్/మాల్‌వేర్లు తదితర అంశాలకు సంబంధించిన బేసిక్స్‌ను నేర్చుకోవాలి. షార్ట్‌కట్ కమాండ్స్‌ను తెలుసుకోవాలి. ఈ విభాగంలో ఎక్కువ మార్కులు సాధించాలంటే.. హైలెవల్ రీజనింగ్ ప్రాబ్లమ్స్ సాధన చేయాలి. అనలిటికల్, లాజికల్ స్కిల్స్ పెంచుకునేందుకు ప్రయత్నించాలి. మెయిన్ స్థాయిలో కాకున్నా.. ప్రిలిమినరీలోనూ ప్రశ్నల క్లిష్టత అధికంగా ఉండే అవకాశం ఉంది. రీజనింగ్‌కు సంబంధించి అరేంజ్‌మెంట్స్, స్టేట్‌మెంట్-కన్‌క్లూజన్, కాజ్ అండ్ ఎఫెక్ట్, కోడింగ్-డీకోడింగ్, బ్లడ్ రిలేషన్స్, ర్యాంకింగ్స్, సిరీస్, ఆల్ఫాబెట్ టెస్ట్ తదితర అంశాలపై అధ్యయనం తప్పనిసరి. మొదట బేసిక్ కాన్సెప్టులపై పట్టుకు కృషి చేయాలి. తర్వాత హైలెవల్ ప్రశ్నలను, గణాంకాలు ఎక్కువగా ఉండే వాటిని ప్రాక్టీస్ చేయాలి.

ఉపయుక్తంగా ఉండే పుస్తకాలు

- A Modern Approach to Verbal and Non Verbal Reasoning (S.Chand) by R.S.Agarwal.
- A new approach to Verbal and Non Verbal Reasoning (Arihant) by BS Sijwali.
- Analytical Reasoning by MK Pandey.
- Arihant computer awareness.
- lucent's computer

ఇంగ్లిష్ లాంగ్వేజ్

ఈ విభాగం నుంచి ప్రిలిమ్స్‌లో 30, మెయిన్‌లో 35 ప్రశ్నలుంటాయి. మెయిన్‌లో 35 ప్రశ్నలకు 40 మార్కులు, 40 నిమిషాల సమయం కేటాయించారు. ఎక్కువ సమయం ఇచ్చారు కాబట్టి ప్రశ్నల క్లిష్టత క్యాట్ స్థాయిలో ఉండే అవకాశం ఉంది. ఈ విభాగంలో రీడింగ్ కాంప్రెహెన్షన్, జంబుల్డ్ సెంటెన్సెస్, ఫిల్ ఇన్ ది బ్లాంక్స్, క్లోజ్ ప్యాసేజెస్, ఎర్రర్స్ ఇన్ యూసేజ్, సెంటెన్స్ కరెక్షన్, వొకాబ్యులరీ తదితర అంశాలపై పట్టు సాధించాలి. గ్రామర్ కోసం ఇంగ్లిష్ దినపత్రికలు, ప్రామాణిక పుస్తకాలను ఉపయోగించుకోవాలి. ప్యాసేజ్‌లో ఆర్టికల్స్, ప్రిపోజిషన్స్‌ను గుర్తించగలగాలి. ఈ పరిజ్ఞానాన్ని బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ప్రీవియస్ పేపర్లలోని ప్రశ్నలకు అన్వయిస్తూ సాధన చేయాలి. బేసిక్ గ్రామర్ అంశాలైన పార్ట్స్ ఆఫ్ స్పీచ్, యాక్టివ్-ప్యాసివ్ వాయిస్, డైరెక్ట్, ఇన్ డైరెక్ట్ స్పీచ్, ప్రిపోజిషన్స్, ఆర్టికల్స్ తదితర అంశాల సాధన అవసరం. ఇంగ్లిష్ విభాగానికి మెయిన్ పరీక్షలో డిస్క్రిప్టివ్ పేపర్ కూడా ఉంది కాబట్టి రైటింగ్ స్కిల్స్ పెంచుకోవాలి. అంటే.. ఏకకాలంలో ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ అప్రోచ్ మెరుగుపరచుకోవాలి. జనరల్ ఇంగ్లిష్‌పై ప్రత్యేక దృష్టి అవసరం. ఇప్పటివరకు ఎస్‌బీఐ మెయిన్స్‌లో అడిగిన ఎస్సే, లెటర్ రైటింగ్ ప్రశ్నలను సేకరించుకుని సాధన చేయాలి.

ఉపయుక్తంగా ఉండే పుస్తకాలు

- Word Power made Easy By Norman lewis.
- Objective General English By R.S. Aggarwal and Vikas Aggarwal.
- Descriptive General English by S.P. Bakshi and Richa Sharma.
- High School English Grammar by Wren & Martin.

డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్

- ఐబీపీఎస్ పరీక్షలో మొదటిసారిగా డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ అని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రిలిమ్స్‌లో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, మెయిన్స్‌లో డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్‌గా పేర్కొన్నారు. మెయిన్ పరీక్షలో ప్రాధాన్యత ఉన్న విభాగం కూడా ఇదే. కేవలం 35 ప్రశ్నలకే 60 మార్కులు కేటాయించడంతో ఒక్కో ప్రశ్నకు 1.7 మార్కులు ఇస్తున్నట్లు లెక్క. ఈ సెక్షన్‌కు 45 నిమిషాల సమయం ఉంది కాబట్టి స్కోరింగ్‌కు ఎక్కువ అవకాశం ఉంటుంది. ప్రశ్నల క్లిష్టత మాత్రం క్యాట్ స్థాయిలో ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. టేబుల్స్, డయాగ్రమ్స్, నంబర్ డేటా, లైన్‌గ్రాఫ్, బార్‌గ్రాఫ్ తదితర గ్రాఫ్ ఆధారిత డేటాలలోని సమాధానాన్ని క్రోడీకరించే విధంగా ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి. ఈ విభాగంలో అధిక స్కోరుకు అర్థమెటిక్ ప్రాథమిక అంశాలపై సంపూర్ణ పట్టు ఉండాలి. డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ విభాగంలో అడిగే ప్రశ్నలు అర్థమెటిక్ కాన్సెప్టుల మేళవింపుగా ఉంటాయి. ఇందుకోసం పర్సంటేజెస్, యావరేజెస్, రేషియో చాప్టర్లపై పట్టు సాధించాకే డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ ప్రశ్నలు ప్రాక్టీస్ చేయాలి. అర్థమెటిక్‌కు సంబంధించి పర్సంటేజ్, యావరేజెస్, రేషియో- ప్రపోర్షన్, ప్రాఫిట్-లాస్, సింపుల్- కాంపౌండ్ ఇంట్రెస్ట్, టైమ్ - వర్క్, టైమ్-డిస్టెన్స్, పెర్ముటేషన్స్-కాంబినేషన్స్, ప్రాబబిలిటీ, పార్టనర్‌షిప్ తదితర విభాగాల నుంచి ప్రశ్నలు తప్పనిసరిగా, లోతుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. సగం ప్రశ్నలు కచ్చితంగా గుర్తించినా మంచి మార్కులు స్కోర్ చేయొచ్చన్నది వారి అభిప్రాయం. ప్రాథమిక అంశాల కోసం సింప్లిఫికేషన్స్‌కు బోడ్‌మస్ రూల్స్‌కు సంబంధించి ఎక్కువ ప్రాక్టీస్ చేయాలి. సంఖ్యల వర్గాలు, ఘనాలను గుర్తుంచుకోవాలి.

ఉపకరించే పుస్తకాలు

- ఆర్ఎస్ అగర్వాల్, కిరణ్ ప్రకాశన్, అరిహంత్ పబ్లికేషన్స్ బుక్స్, ఎస్‌బీఐ పీఓ మెయిన్ గత ప్రశ్నపత్రాలు.

జనరల్ అవేర్‌నెస్

జనరల్, ఎకానమీ, బ్యాంకింగ్ అవేర్‌నెస్‌గా ఉండే ఈ సెక్షన్ కేవలం మెయిన్‌లోనే ఉంటుంది. ఈ విభాగంలో మూడు ఉప విభాగాలు, 40 ప్రశ్నలున్నాయి. ఒక్కోదాని నుంచి 15 ప్రశ్నల వరకు వచ్చే అవకాశముంది. ఈసారి ప్రత్యేకంగా ఎకానమీ టాపిక్ చేర్చారు కాబట్టి ఎకనామిక్స్‌కు సంబంధించి బేసిక్స్ టెర్మినాలజీ, వాటి డెఫినేషన్స్ చదవాలి. వీటితోపాటు గత ఆరు నెలల అంతర్జాతీయ, జాతీయ వ్యవహారాల నుంచి ప్రశ్నలు ఉంటాయి. మరీ ముఖ్యంగా దేశీయంగా చోటుచేసుకున్న ఆర్థిక అంశాలపై దృష్టి పెట్టాలి. ఆర్‌బీఐకి సంబంధించిన అంశాలను కరెంట్ అఫైర్స్ కోణంలో అధ్యయనం చేయాలి. బ్యాంకులకు సంబంధించి ఎప్పటికప్పుడు వస్తున్న పథకాలు, ఆధునిక సాంకేతికత ద్వారా అందుతున్న బ్యాంకింగ్ సేవలు తదితరాలపై అవగాహన అవసరం.

ఉపకరించే పుస్తకాలు

- బ్యాంకింగ్ అండ్ ఎకనామిక్స్ అవేర్‌నెస్ బై రాకేశ్ కుమార్.
- అరిహంత్ బ్యాంకింగ్ అవేర్‌నెస్
- మనోహర్ పాండే – జనరల్ నాలెడ్జ్
- ప్రీవియస్ పేపర్లు.

కెరీర్ స్కోప్

- పీఓగా ఎంపికైనవారికి రెండేళ్ల శిక్షణ తర్వాత కన్‌ఫర్మ్ అవుతుంది. ఆ తర్వాత అదే స్కేల్‌లో కన్‌ఫర్మ్‌డ్ అసిస్టెంట్ మేనేజర్ హోదా లభిస్తుంది.
- ఆ తర్వాత బ్రాంచ్ మేనేజర్, చీఫ్ మేనేజర్, ఏజీఎం (అసిస్టెంట్ జనరల్ మేనేజర్), డీజీఎం (డిప్యూటీ జనరల్ మేనేజర్), జీఎం (జనరల్ మేనేజర్) హోదాలు సొంతం చేసుకోవచ్చు. ఇంటర్నల్ పరీక్షల ద్వారా పదోన్నతులు లభిస్తాయి. ప్రతిభకు తగ్గ పదోన్నతులను పొందొచ్చు.

టిప్స్

- అభ్యర్థులు ప్రిలిమ్స్, మెయిన్‌కు వేర్వేరుగా కాకుండా.. ఏకకాలంలో సన్నద్ధమవ్వాలి. అక్టోబర్ మొదటి రెండు వారాల్లో ప్రిలిమినరీ పరీక్షలు ఉంటాయి. అంటే.. 50 రోజులకు పైగా సమయం ఉంది. కాబట్టి అభ్యర్థులు ఇప్పటినుంచి ప్రిపరేషన్ ప్రారంభించినా ఉద్యోగం సాధించవచ్చు.
- మెయిన్‌లో సెక్షన్ వైజ్ టైమ్ ఉంటుంది. ప్రశ్నలు ఎక్కువ అటెంప్ట్ చేయకున్నా ఆత్మవిశ్వాసం కోల్పోకూడదు. సాధ్యమైనన్ని ప్రశ్నలు కచ్చితంగా అటెంప్ట్ చేసినా చాలు.
- డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ విభాగంలో డేటాపై ప్రశ్నలు ఇచ్చినప్పుడు ఒక్కో టేబుల్/ చార్ట్‌ల్లో ప్రతి అయిదు ప్రశ్నల్లో 2 ప్రశ్నలు కఠినంగా ఉంటాయి. వాటిని గుర్తించి వదిలేయాలి. లేకపోతే సమయం వృథాకు అవకాశం ఉంటుంది. తర్వాత సమయం ఉంటే చివర్లో ప్రయత్నించాలి.
- రీజనింగ్‌లో హై లెవల్ ప్రశ్నలే 90 శాతం ఉంటాయనేది నిపుణుల అభిప్రాయం. ఒక్కోసారి లాజిక్ తట్టకపోవచ్చు. అలాంటప్పుడు వాటిని వదిలేసి తర్వాత ప్రయత్నించాలి. రీజనింగ్ సెక్షన్‌లో మొదట అన్ని ప్రశ్నలు ఒకసారి చూసిన తర్వాత తెలిసినవాటితో పరీక్ష రాయడం ప్రారంభించాలి.
- మెయిన్‌లో ఇంగ్లిష్ ఎస్సే, లెటర్ రైటింగ్‌లు కంప్యూటర్‌లో టైప్ చేయాల్సి ఉంటుంది కాబట్టి అభ్యర్థులు టైపింగ్ ప్రాక్టీస్ చేయాల్సిన అవసరం ఉంది.

ఎస్‌బీఐ పీఓ తరహాలో..

ఈ సారి ఐబీపీఎస్ మెయిన్స్‌లో ఎస్‌బీఐ పీఓ స్థాయిలో క్లిష్టంగా, ఎక్కువ సమయం తీసుకునే ప్రశ్నలుంటాయి. అభ్యర్థులు ప్రిలిమ్స్, మెయిన్స్‌లోని మూడు విభాగాలు.. ఇంగ్లిష్, క్వాంట్, రీజనింగ్ సెక్షన్లకు ఒకేసారి ప్రిపరేషన్ ప్రారంభించాలి. ప్రిలిమ్స్ ఫలితాలకు, మెయిన్ పరీక్షకు మధ్య గరిష్టంగా నెల సమయం మాత్రమే ఉండే అవకాశముంది. అప్పుడు కంప్యూటర్, జనరల్ అవేర్‌నెస్‌కు ఎక్కువ సమయం కేటాయించాలి. ముఖ్యంగా ప్రిలిమ్స్‌ను నిర్లక్ష్యం చేయొద్దు. బేసిక్ కాన్సెప్టులపై పట్టు వచ్చాక మాక్ టెస్టులు రాసి ఫలితాలను సమీక్షించుకుంటూ ముందుకు సాగాలి. విభాగాలవారీగా కూడా టెస్టులు రాయడం తప్పనిసరి. మెయిన్ పరీక్షలో డేటా ఇంటర్‌ప్రిటేషన్ విభాగంలో అత్యంత క్లిష్టమైన, ఎక్కువ సమయం తీసుకునే ప్రశ్నలు వస్తాయి. కాబట్టి హైలెవల్ ప్రశ్నలు ప్రాక్టీస్ చేయాలి.

– రవి గార్లపాటి, డైరెక్టర్, ఐరైజ్ అకాడమీ, హైదరాబాద్.

బులెటిన్ బోర్డ్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్‌లో 36 మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులు

- **పోస్టుల పేరు:** మేనేజ్‌మెంట్ ట్రైనీ.
- **విభాగాల వారీ ఖాళీలు:** హెచ్ఆర్ (హ్యూమన్ రీసోర్సెస్)-12; మార్కెటింగ్ (ఎంకేటీజీ)-24.
- **వేతనం:** రూ.16,400-రూ.40,500.
- **అర్హతలు:** సంబంధిత విభాగాలను అనుసరించి 60 శాతం మార్కులతో ఎంబీఏ/పీజీ డిగ్రీ/పీజీ డిప్లొమా/బీఎస్సీ+ఎంఎస్సీ/బీఎస్సీ+పీజీడీబీఎం.
- **వయోపరిమితి:** 2017, ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీల అభ్యర్థులకు నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు ఫీజు:** రూ.735(రూ.700 అప్లికేషన్ ఫీజు+రూ.35 బ్యాంకు చార్జీలు); ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ/ఎక్స్-సర్వీస్‌మెన్/డిపార్ట్‌మెంటల్ కేటగిరీల అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** సెప్టెంబర్ 6, 2017.
- **వెబ్‌సైట్:** www.nationalfertilizers.com

ఓఎన్‌జీసీలో 27 ఖాళీలు

- **పోస్టుల పేరు-ఖాళీలు:** హ్యూమన్ రీసోర్స్ ఎగ్జిక్యూటివ్-20; ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్-5; అఫిషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్-2.
- **వేతనం:** రూ.24,900-రూ.50,500.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులను అనుసరించి 60 శాతం మార్కులతో ఎంబీఏ/పీజీ డిగ్రీ/పీజీ డిప్లొమా/పీజీ. దీంతో పాటు యూజీసీ నెట్ (నవంబర్ 2017) ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 2017, జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనలను అనుసరించి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** విద్యార్హతలు, యూజీసీ నెట్ మార్కులు, ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులు ప్రారంభం:** ఆగస్టు 21, 2017.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** సెప్టెంబర్ 19, 2017.
- **వెబ్‌సైట్:** www.ongcindia.com


సాఫ్ట్ స్కిల్స్

పుస్తక పఠనం.. ప్రగతి సోపానం

> చదువనివాడజ్ఞుండగు
> చదివిన సదసద్వివేక చతురత కలుగున్
> చదువగ వలయును జనులకు
> – బమ్మెర పోతన

వందల ఏళ్ల కిందటే మహాకవి బమ్మెర పోతన చదువు అవసరం.. అనివార్యత.. ప్రాధాన్యం గురించి సరళంగా.. స్పష్టంగా చెప్పారు. 'పుస్తకం హస్త భూషణం' అని కూడా అన్నారు పెద్దలు. ఒకనాటి యువత చేతిలో సాహిత్య, సామాజిక రంగాలకు సంబంధించిన పుస్తకాలు కనిపించేవి. వారు చదివిన పుస్తకాలపై చర్చించుకునేవారు. ప్రస్తుతం సెల్‌ఫోన్ హస్త భూషణమైపోయింది. ఇష్టంగా గ్రంథాలయాలకు వెళ్లి.. సైలెన్స్ ప్లీజ్ బోర్డుల కింద కూర్చుని చదువుకునేంత తీరిక ఎవరికీ ఉండటం లేదు. వేలి కొనలతో బ్రౌజ్ చేసి.. కావల్సినవాటిని క్షణాల్లో డౌన్‌లోడ్ చేసిపెట్టే స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్ల కాలం ఇది. ఈ రోజుల్లోనూ ప్రపంచ వీక్షణకు పుస్తక పఠనం తొలిమెట్టు అని నమ్ముతున్న పలువురు ప్రముఖ మేధావుల గురించి తెలుసుకుందాం..

1. మార్క్ జుకర్‌బర్గ్




ప్రఖ్యాత సోషల్ నెట్‌వర్కింగ్ దిగ్గజం ఫేస్‌బుక్ సీఈవో. ఈయన స్థాపించిన సంస్థ పేరులోనే బుక్ ఉంది. అందుకు తగ్గట్లే పుస్తక పఠనం జుకర్‌బర్గ్ అభిరుచి. ఎంత పని ఒత్తిడిలో ఉన్నా.. కనీసం వారానికొక పుస్తకమైనా చదవాల్సిందే అంటారీయన. 'ఒక్క పుస్తకం ఉంటే చాలు అసమాన జ్ఞానం.. మనసుకి ఉత్సాహం.. మెదడుకి ఉత్తేజం' అని నమ్మే వ్యక్తి. చదవడం, చదివిన దాన్ని అర్థం చేసుకోవడం పద్ధతి ప్రకారం జరగాలన్నది జుకర్‌బర్గ్ భావన. అంశాన్ని పూర్తిగా చదవడం, ముఖ్యమైన విషయాలు.. వాటికి సంబంధించిన విశ్లేషణ, విషయం ఎక్కడి నుంచి మొదలై ఎలా ముగుస్తుందనే రూపాన్ని గమనించడం కీలకమంటారు. టీవీల్లో, సామాజిక మాధ్యమాల్లో వచ్చే పసలేని కార్యక్రమాలకు సమయాన్ని వృథా చేయకుండా ఏదో ఒక పుస్తకం చదడం మేలని సూచిస్తుంటారు.

2. ఫిల్ నైట్




ప్రముఖ దుస్తులు, పాదరక్షల తయారీ సంస్థ 'నైకీ' వ్యవస్థాపకులు. ఈయన కూడా నిత్య విద్యార్థి. ఆఫీసులో కంటే కూడా రోజులో అత్యధిక సమయం సొంత లైబ్రరీలోనే గడుపుతుంటారు. రచయిత రాసిన క్రమంలోనే పుస్తకాన్ని చదవాల్సిన అవసరం లేదన్నది ఫిల్ భావన. పుస్తకంలోని ప్రతి విషయాన్ని సొంత దృక్పథంతో చదవడం ఈయన అలవాటు. అంశంపై అవగాహన పెంచుకోవడం, అవసరమైనవి నోట్స్ రాసుకోవడం చేస్తుంటారు. విషయ సూచికలు, బొమ్మలు, హెడ్డింగ్స్, సబ్- హెడ్డింగ్స్ వంటి అంశాల్లో మరింత సమాచారం ఉంటుందని చెబుతుంటారు.

3. బిల్ గేట్స్



నేటి సాంకేతిక రంగాన్ని శాసిస్తున్న మైక్రోసాఫ్ట్ సామ్రాజ్యానికి రారాజు. ఈ క్రమంలో గేట్స్ పేరు తెలియనివారుండరంటే అతిశయోక్తి కాదు. ఈయన కూడా పుస్తకాల పురుగు. ఏడాదిలో కనీసం 50 పుస్తకాలైనా చదువుతారట. అంటే సుమారు వారానికి ఒకటన్న మాట. పబ్లిక్ హెల్త్, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యాపారానికి సంబంధించిన పుస్తకాలు ఈయన చదివే వాటిలో ఎక్కువగా ఉంటాయి. 'పుస్తకాలు ప్రతిభా పాఠవాలు నేర్పించే గురువులు. తెలియని విషయాలను విశదీకరించే మిత్రులు. పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానంతో పాటు భాషా పరిజ్ఞానం కూడా పెరుగుతుందన్నది' గేట్స్ సలహా.



4. వారెన్ బఫెట్



వ్యాపార ప్రపంచానికి పరిచయం అక్కర్లేని పేరు. విజయవంతమైన వ్యాపారవేత్త మాత్రమే కాదు.. దాతృత్వంలోనూ దిట్ట. ప్రపంచ కుబేరుల జాబితాలో మొదటి వరుసలో ఉండే వ్యక్తి. ఈయన రోజులో అధిక సమయాన్ని పుస్తక పఠనానికే కేటాయిస్తారట. ఉదయం లేవగానే వార్తా పత్రికలు చదవడంతో మొదలయ్యే బఫెట్ దినచర్య.. రోజులో కనీసం 500 పేజీలైనా చదివేదాక సాగుతుంది. తన ఆశయాలు, లక్ష్యాల సాధనలో పుస్తకాలు కీలక పాత్ర పోషించాయని గర్వంగా చెబుతుంటారు.

5. లారీ ఎలిసన్



ఈయన సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజ్ ఒరాకిల్ వ్యవస్థాపకుడిగా సాంకేతిక ప్రపంచానికి పరిచయం. ఈ ఏడాది జనవరి నాటికి లారీ సంపద విలువ 51.9 బిలియన్ డాలర్లు. అంత ధనవంతుడైనా పుస్తక ప్రియుడు. విజ్ఞాన పిపాసి. ఈయన ఎక్కువగా సాంకేతిక, వైజ్ఞానిక విషయాల గురించి చదువుతుంటారు. మేధస్సును పెంపొందించుకునేందుకు, వెనుకబాటుతనం పారదోలేందుకు పుస్తక పఠనం ఎంతో దోహదపడుతుందని బలంగా నమ్మే వ్యక్తి. నవతరం కూడా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచిస్తుంటారు.

పుస్తక పఠనంతో ప్రయోజనాలు

- లక్ష్యాన్ని నిర్దేశించుకునే స్పృహ పెరుగుతుంది.
- కొత్త విషయాలను తెలుసుకోవాలన్న ఆసక్తి కలుగుతుంది.
- ఊహాశక్తిని పెంచుతుంది.
- గమ్యాన్ని చేరుకోవాలనే పట్టుదల అలవడుతుంది.
- సామాజిక సమస్యలపై అవగాహన ఏర్పడుతుంది.
- భిన్నంగా ఆలోచించే శక్తినిస్తుంది.
- క్లిష్టమైన సమస్యలకు సులువైన పరిష్కారం కనుక్కోగలరు.
- ఆకర్షణీయంగా మాట్లాడే నైపుణ్యం సొంతమవుతుంది.
- స్వీయ విశ్లేషణ సామర్థ్యం మెరుగవుతుంది.

'నాన్న'కు సాయం



ప్రకాశ్ కుమార్తెలకు ఆర్థిక సాయం అందిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

ప్రకాశ్ కుటుంబానికి రూ.75 వేలు అందజేత

కోరుట్ల: మానవత్వం పరిమళించింది. 'మా నాన్నను.. ఆదుకోరూ..' శీర్షికన శుక్రవారం 'సాక్షి' మెయిన్‌లో వచ్చిన కథనానికి దాతలు స్పందించారు. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన ఎక్కల్‌దేవి ప్రకాశ్ స్వైన్‌ఫ్లూతో హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చేరారు. 'చికిత్స కోసం రోజుకు రూ.లక్షకు మించి ఖర్చు వస్తోంది. మా ఆర్థిక పరిస్థితి బాగోలేదు.. ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి' అని ఆయన కుమార్తెలు వేడుకుంటున్నారు. ఈ విషయాన్ని సాక్షి' వెలుగులోకి తీసుకురావడంతో దాతలు స్పందించి రూ. 75 వేల ఆర్థిక సాయాన్ని శనివారం వారికి అందించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి ప్రకాశ్ కూతుళ్ల మాధురి, లక్ష్మీప్రసన్నలకు అందించారు. ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి టీవీ శేఖర్ రూ.10 వేలు, వ్యాపారవేత్త మంచాల జగన్ రూ.5 వేలు, డాక్టర్ సుమన్ రూ.5 వేలు, శికారి రామకృష్ణ రూ.5 వేలు, మున్సిపల్ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి రూ.5 వేలు, టీఆర్‌ఎస్ నాయకులు సాయిని రవీందర్ రూ.5 వేలు సేకరించారు. అలాగే, స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎలిమిల్ల రాంనారాయణ రూ.5 వేలు, దావనపల్లి రాజలింగం రూ. 5 వేలు, గుంటక చంద్రప్రకాశ్ రూ.5 వేలు, రవూఫ్ రూ.5 వేలు, మీనా ఫుట్‌వేర్ గోపం రాజు రూ.5 వేలు, డాక్టర్ జగదీశ్వర్ రూ.2,500, చాప కిషోర్ రూ.2 వేలు, బాస రాజగంగాగారం రూ.2 వేలు, బండారి నర్సయ్య రూ.2 వేలు, కటుకం శంకర్ రూ.1,500, కొమ్ము జీవన్‌రెడ్డి రూ.1,500, పిడుగు గుణాకర్‌రెడ్డి రూ.1,500, వనపర్తి చంద్రమోహన్ రూ.1,000, పోతని ప్రవీణ్ రూ.1,000 అందించారు. మానవత్వంతో స్పందించి ఆర్థిక సాయం అందించిన దాతలకు ప్రకాశ్ కూతుళ్లు మాధురి, లక్ష్మీప్రసన్న, మనీషలు ధన్యవాదాలు తెలిపారు.

మా హయాంలోనే ప్రాజెక్టులకు మోక్షం


- భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు
- కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి వదిలేసిందని విమర్శ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్

పెద్దశంకరంపేట (మెదక్): టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం లభించిందని భారీ నీటిపారుదలశాఖ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. శనివారం మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను మంజూరు చేసి వదిలేసిందని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తోందన్నారు. సింగూరు కింద సాగవుతున్న అందోల్, అన్నాసాగర్ చెరువుల ఆయకట్టు కింద పచ్చదనం వెల్లివిరుస్తోందని చెప్పారు. గత యాసంగిలో 35 వేల ఎకరాలకు సింగూరు ద్వారా నీరందించామని, ఈ ఖరీఫ్‌లో 40 వేల ఎకరాలకు నీరందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దీంతోపాటు ఖమ్మంలో పాలెంవాగు, కిన్నెరసాని ప్రాజెక్టును పూర్తి చేశామన్నారు. ఆదిలాబాద్‌లో సైతం ఐదు సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేశామని, మహబూబ్‌నగర్‌లో ఈ ఖరీఫ్‌లో 7 లక్షల ఎకరాలకు సాగు నీరందిస్తున్నామని, కరీంనగర్ మంథనిలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంటలను సాగులోకి తెచ్చామని హరీశ్‌రావు వివరించారు. తెలంగాణలో 34 ప్రాజెక్టులను తమ ప్రభుత్వ హయాంలోనే చేపట్టామన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఐదు ఎత్తిపోతల ప్రాజెక్టులనుత పూర్తి చేశామని చెప్పారు.

సీఎం దళిత వ్యతిరేకి: లక్ష్మణ్



యాదగిరిగుట్ట: సీఎం కె.చంద్రశేఖర్‌రావు దళిత వ్యతిరేకి అని, రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగి పోతున్నా పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో శనివారం నిర్వహించిన దళిత మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి వచ్చారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వెంటనే ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేసి దళితుల హక్కులను కాపాడాలని అన్నారు. సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులను పోలీసులు చిత్రహింసలు పెట్టినా వారిని కేసీఆర్ పరామర్శించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలని ఉద్యమిస్తున్న మోర్చా నాయకులను అరెస్టు చేయడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దళిత వ్యతిరేక విధానాలపై దళిత మోర్చా ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

తలమడుగు(బోథ్): ఆరుగాలం కష్టపడినా అన్నదాతకు అప్పులు, తిప్పలు తప్పడంలేదు. అప్పు తీర్చే మార్గం కానరాక పలువురు అర్ధాంతరంగా తనువులు చాలిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కజ్జర్ల గ్రామానికి చెందిన రైతు మొట్టె మల్లయ్య(50) అప్పుల బాధతో శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. మల్లయ్య తనకున్న నాలుగెకరాలతోపాటు మరో 10 ఎకరాలు కౌలుకు తీసుకుని గతేడాది వేరుశనగ వేశాడు. పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యక్తుల వద్ద రూ.3 లక్షలు, సహకార సంఘంలో రూ.లక్ష అప్పు చేశాడు. ఆశించిన మేర పంట దిగుబడి రాలేదు. అప్పులు తీర్చే దారిలేక శనివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో దూలానికి ఉరేసుకున్నాడు. మల్లయ్యకు భార్య, కుమారుడు ఉన్నారు.

అధిష్టానం చూసుకుంటుంది

- 'కోమటిరెడ్డి బ్రదర్స్' వ్యాఖ్యలపై ఉత్తమ్
- ఉద్యోగాల కల్పనలో సర్కార్ విఫలం



శంషాబాద్ (రాజేంద్రనగర్): 'కోమటిరెడ్డి బ్రదర్స్' వ్యవహారాన్ని అధిష్టానం చూసుకుంటుందని పీసీసీ అధ్యక్షుడు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. కోమటిరెడ్డి సోదరులు ఇటీవల హైకమాండ్‌పై చేసిన వ్యాఖ్యల గురించి విలేకరులు ప్రశ్నించగా ఆయన పైవిధంగా స్పందించారు. ఈ వ్యవహారం ఏఐసీసీ పరిశీలనలో ఉందని, ఈ విషయమై ఇంతకంటే తానేమీ మాట్లాడలేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధిలో ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన రంగారెడ్డి జిల్లా.. టీఆర్‌ఎస్ పాలనలో తిరోగమనంలోకి వెళ్లిందని విమర్శించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఐటీఐఆర్ ప్రాజెక్టు అడ్రస్ లేకుండా పోయిందని అన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టుతో రంగారెడ్డి సిలికాన్ వ్యాలీలా మారేదన్నారు. టీఆర్‌ఎస్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలు లేవు, ప్రైవేటు ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టులు కూడా లేకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో సన్నిహితంగా ఉంటున్న సీఎం.. రాష్ట్రానికి ప్రాజెక్టు సాధించే విషయంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. ఉద్యోగాలు కల్పించే విషయంలో రాష్ట్ర సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నిండా అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. మియాపూర్ భూ కుంభకోణంలో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌ను కలసి సీబీఐ దర్యాప్తు వేయాల్సిందిగా కోరడానికి తాము ప్రయత్నించామన్నారు. కబ్జాదారుల నుంచి భూములు కోల్పోయిన రైతులకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు.

అంతా మీ ఇష్టమేనా...?

- ఏ ఆధారంతో పాఠశాలను మూశారు?
- డీఈవోను నిలదీసిన బ్రాహ్మణపల్లి గ్రామస్తులు



డీఈవోను అడ్డుకున్న బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు

పెద్దపల్లి రూరల్: 'నలభై ఏళ్ల క్రితం శ్రమదానంతో బడిని నిర్మించుకున్నం. ఇంగ్లిష్ మీడియం కావాలని రెండేళ్లుగా అడుగుతున్నం. దానిని నెరవేర్చకపోగా.. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందంటూ బడినే మూసివేస్తున్నారు. బడి మూసేయాలని ఎవరు చెప్పిన్రు..? అంతా మీ ఇష్టమేనా..?'అంటూ పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామస్తులు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరరావును నిలదీశారు. పాఠశాలలో మొత్తం 28 మంది విద్యార్థులు ఉండగా, వీరిలో పదోతరగతి విద్యార్థులు 10 మంది ఉన్నారు. ప్రధానోపాధ్యాయుడితోపాటు 9 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. పాఠశాలను మూసివేయాలని అధికారులు నెల క్రితం నిర్ణయించారు. విద్యార్థులందరికీ టీసీలు ఇచ్చారు. ఇందులో కొందరు విద్యార్థులు టీసీలు తీసుకునేందుకు నిరాకరించారు. ఉపాధ్యాయులను సమీపంలోని రాగినేడు, అప్పన్నపేట పాఠశాలలకు డిప్యుటేషన్‌పై పంపించారు. అప్పటి నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో శనివారం పాఠశాలకు వచ్చి వెళ్తున్న డీఈవోను విద్యార్థులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. రెండు గంటలకుపైగా కదలనీయలేదు. మూసివేయాలన్న ఆదేశాలు లేకున్నా బడి మూయించారని, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఏకాభిప్రాయంతో కోరుతున్నా ఎందుకు తెరవడం లేదని మాజీ సర్పంచ్ గాండ్ల మల్లేశం ప్రశ్నించారు. దీనిపై స్పందించిన డీఈవో వెంకటేశ్వరరావు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే విద్యార్థులను సమీపంలోని రాగినేడు, అప్పన్నపేట పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. పాఠశాల మూసివేయవద్దన్న డిమాండ్‌ను ఉన్నతాధికారులకు నివేదిస్తామని, తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

పాఠశాలను పరిశీలించిన జడ్జీలు

పాఠశాల మూసివేత నిర్ణయాన్ని సవాల్ చేస్తూ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ సోగాల రమేశ్ గతంలో హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి పట్టాభి రామారావు, జూనియర్ సివిల్ జడ్జి రాజేందర్ శనివారం పాఠశాలకు వచ్చి పరిస్థితిని తెలుసుకున్నారు. వసతులపై ఆరా తీశారు. తమ పాఠశాలను అన్యాయంగా మూసివేశారని, తిరిగి తెరిపించి న్యాయం చేయాలని విద్యార్థులు న్యాయమూర్తుల దృష్టికి తీసుకెళ్లారు.

శభాష్ జీఆర్‌పీ పోలీస్!



ఆత్మహత్యకు యత్నించిన మానస, ఆమె కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ వెంకటరత్నం

రైల్వేగేట్: రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుందామని వచ్చిన వివాహితను వరంగల్ జీఆర్‌పీ పోలీసులు కాపాడిన సంఘటన శనివారం వరంగల్ రైల్వేస్టేషన్ వద్ద చోటుచేసుకుంది. వరంగల్‌లోని శివనగర్‌కు చెందిన నాంచారి మానస(19) ఇంట్లో గొడవల కారణంగా ప్లాట్‌ఫామ్-2కు వచ్చి ఆత్మహత్య చేసుకునేందుకు రైలు పట్టాలపై నిలబడింది. గమనించిన కానిస్టేబుల్ శారద, హోంగార్డు చిన్నానాయక్ వెంటనే మానసను ట్రాక్‌పై నుంచి తీసుకొచ్చి జీఆర్‌పీ స్టేషన్‌కు తరలించారు. అక్కడ వివాహిత భర్త, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన సరైంది కాదని, ధైర్యంగా ఉండాలని సీఐ వెంకటరత్నం వివరించారు. మానసను బాగా చూసుకోవాలని ఆమె భర్త రఘుతో కాగితం రాయించుకుని పంపించారు. మానస, రఘు 6 నెలల క్రితమే ప్రేమించి పెళ్లి చేసుకున్నట్లు పేర్కొన్నారు.



రాఫెల్ నాదల్‌కు మళ్లీ షాక్

సోమవారం మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను అందుకోనున్న స్పెయిన్ టెన్నిస్ స్టార్ రాఫెల్ నాదల్‌కు సిన్సినాటి మాస్టర్స్ టోర్నమెంట్‌లో చుక్కెదురైంది. ఆస్ట్రేలియాకు చెందిన నిక్ కిరియోస్‌తో శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో నాదల్ 2–6, 5–7తో ఓడిపోయాడు. రెండు వారాల వ్యవధిలో రెండు మాస్టర్స్ టోర్నీల్లో పాల్గొన్న నాదల్ క్వార్టర్ ఫైనల్‌ను దాటలేకపోయాడు. గతవారం రోజర్స్ కప్‌లో నాదల్ కెనడాకు చెందిన 143వ ర్యాంకర్ షపోవలోవ్ చేతిలో ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ఓడిపోయాడు.

శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌ను సునాయాసంగా 3–0తో క్లీన్ స్వీప్ చేసిన భారత జట్టు ఇప్పుడు వన్డే సిరీస్‌పై దృష్టి పెట్టింది. అయితే భారత్ మాత్రం దీన్ని కేవలం ద్వైపాక్షిక సిరీస్‌గా మాత్రమే చూడటం లేదు. ఎందుకంటే ఇప్పటికే చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ తమ ప్రపంచకప్ సన్నాహకాలు ప్రారంభమైనట్టే అని ప్రకటించారు. ఓ ఏడాదిపాటు రొటేషన్ ప్రకారం తమ యువ ఆటగాళ్ల ప్రదర్శనను అంచనా వేయాలని భావిస్తోంది. ఇప్పటి నుంచే తమ వనరులను సరిచూసుకునేందుకు ఇది ఓ అవకాశంగా తీసుకోనుంది. ఇక సీనియర్ బ్యాట్స్‌మన్ ఎంఎస్ ధోనిపై అందరి దృష్టి నెలకొనడంతో పరిమిత ఓవర్ల మ్యాచ్‌లో తన సత్తా ఏమిటో నిరూపించుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రపంచకప్‌కు నేరుగా బెర్త్ దక్కించుకోవాలంటే శ్రీలంక మరో రెండు విజయాలు సాధించాల్సి ఉంది. అసలే ఆత్మవిశ్వాసం అడుగంటిన వేళ ఈ వన్డే సిరీస్‌లో ఆతిథ్య జట్టు ఏమేరకు రాణించగలదో వేచిచూడాలి.

ప్రపంచకప్ సైన్యం కోసం!



ప్రయోగాల బాటలో భారత్ ◆ ధోనిపైనే అందరి దృష్టి
శ్రీలంకతో నేటి నుంచి ఐదు వన్డేల సిరీస్

మధ్యాహ్నం గం. 2.30 నుంచి సోనీ సిక్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

దంబుల్లా: టెస్టు సిరీస్‌లో దుమ్మురేపిన టీమిండియా వన్డేల్లోనూ మెరుపులు మెరిపించేందుకు ఆతృతగా ఎదురుచూస్తోంది. శ్రీలంకతో ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా నేడు స్థానిక రణగిరి దంబుల్లా అంతర్జాతీయ మైదానంలో తొలి మ్యాచ్ జరగనుంది. మూడు టెస్టుల సిరీస్‌లో శ్రీలంకను చిత్తుకొట్టిన కోహ్లి బృందం ఎనలేని ఆత్మవిశ్వాసంతో ఉంది. అలాగే 2019 వన్డే ప్రపంచకప్ కోసం జట్టును ఇప్పటి నుంచే తయారు చేయాలనే ఆలోచనతో ఉన్న టీమ్ మేనేజిమెంట్ ఆ దిశగా ఈ సిరీస్‌ను ఉపయోగించుకోవాలనుకుంటోంది. బలహీనంగా కనిపిస్తున్న లంకపై యువ ఆటగాళ్లను పరీక్షించనుంది. ఇప్పటికే యువరాజ్ సింగ్‌పై వేటు వేయగా... మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనిపై తాను ప్రపంచ కప్ జట్టులో ఉండాల్సిన ఆటగాడినే అని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఉంది. ఇక ఈ సిరీస్‌కు ముందు జింబాబ్వేపై అవమానకర రీతిలో 2–3 తేడాతో ఓడిన లంక పటిష్ట భారత్‌ను నిలువరించి పోయిన పరువు దక్కించుకోవాలని చూస్తోంది. ప్రస్తుతం వన్డే ర్యాంకింగ్స్‌లో ఎనిమిదో స్థానం (88 పాయింట్లు)లో ఉన్న లంక సెప్టెంబర్ 30 కటాఫ్ తేదీలోపు నేరుగా ప్రపంచకప్ బెర్త్ దక్కించుకోవాలంటే ఈ సిరీస్‌లో కనీసం రెండు మ్యాచ్‌లు గెలవాలి.

నాలుగో స్థానంలో రాహుల్...

వన్డేల కోసం భారత జట్టు మారినా ఫామ్‌కు మాత్రం ఢోకా లేదు. అన్ని విభాగాల్లో జట్టు పటిష్టంగానే కనిపిస్తోంది. గాయం నుంచి కోలుకున్న అనంతరం టెస్టు సిరీస్‌లో బరిలోకి దిగిన ఓపెనర్ లోకేశ్ రాహుల్ భీకర ఫామ్‌ను చాటుకున్నాడు. అయితే వన్డేల్లో అతడిని నాలుగో స్థానంలో బరిలోకి దించనున్నారు. గతేడాది అరంగేట్రంలోనే శతకం బాదిన అతను గాయాల కారణంగా కేవలం ఆరు వన్డేలు మాత్రమే ఆడగలిగాడు. అన్నింట్లోనూ ఓపెనర్‌గానే బరిలోకి దిగాడు. అయితే ఈసారి ఓపెనింగ్ స్లాట్ రోహిత్ శర్మ, శిఖర్ ధావన్‌లతో భర్తీ చేస్తారు. ప్రపంచకప్ అంచనాల్లో రాహుల్ కచ్చితంగా ఉంటాడు కాబట్టి అతడిని బెంచ్‌కే పరిమితం చేయలేరు. అందుకే అతడి స్థానాన్ని మిడిలార్డర్‌కు మార్చనున్నారు. అయితే 2015 వరల్డ్ కప్ నుంచి ఇదే స్థానంలో అజింక్య రహానే మెరుగ్గానే ఆడుతున్నాడు. కానీ రహానే ఇప్పుడు మూడో ఓపెనర్‌గానే ఉండే అవకాశం ఉంది. ఐదో స్థానంలో ధోని రావడం ఖాయమే. ఇక మనీష్ పాండే, హార్దిక్ పాండ్యా ఆ తర్వాత స్థానాల్లో దిగనున్నారు. బుమ్రా, భువనేశ్వర్ పేస్ బౌలింగ్ విభాగంలో కీలకం కానున్నారు. స్పిన్‌లో కుల్దీప్‌తో పాటు అక్షర్ పటేల్, యజువేంద్ర చహల్‌లలో ఒకరికి చాన్స్ దక్కవచ్చు.

4 శ్రీలంకతో ఈ మైదానంలో ఆడిన 11 వన్డేల్లో భారత్ నాలుగు మాత్రమే గెలిచింది.

2 ప్రపంచకప్‌లో నేరుగా అర్హత దక్కించుకునేందుకు శ్రీలంక గెలవాల్సిన మ్యాచ్‌లు.

ఒత్తిడిలో శ్రీలంక...

టెస్టుల్లో వైట్‌వాష్ అనంతరం వన్డే సిరీస్ ఆడబోతున్న లంక తీవ్ర ఒత్తిడిలో ఉంది. తమ అభిమానులను తిరిగి ఆకట్టుకోవాలంటే ఈ జట్టు తమ స్థాయికి మించి ప్రదర్శన చేయాల్సిందే. కొత్త కెప్టెన్ ఉపుల్ తరంగ నేతృత్వంలో నూతనోత్తేజంతో బరిలోకి దిగాలని భావిస్తోంది. ఇరు జట్ల మధ్య జరిగిన చివరి వన్డే (చాంపియన్స్ ట్రోఫీ)లో తామే గెలవడం లంకేయులకు కొద్దిగా ఊరటనిచ్చే విషయం. తరంగ, మాథ్యూస్, చండిమాల్ బ్యాటింగ్ ఆర్డర్‌కు వెన్నెముకలా నిలవనున్నారు. లెఫ్టార్మ్ స్పిన్నర్ పుష్పకుమార అరంగేట్రం ఖాయమే. బౌలింగ్‌లో సీనియర్ పేసర్ లసిత్ మలింగ, ఫెర్నాండోలపై ఎక్కువగా ఆధార పడనుంది.

జట్లు: (అంచనా)

భారత్: కోహ్లి (కెప్టెన్), ధావన్, రోహిత్, రాహుల్, ధోని, పాండే/జాదవ్, పాండ్యా, కుల్దీప్, భువనేశ్వర్, చహల్, బుమ్రా.

శ్రీలంక: తరంగ (కెప్టెన్), గుణతిలక, మెండిస్, డిక్‌వెలా, మాథ్యూస్, కపుగెదెర, హసరంగా, పెరీరా, ఫెర్నాండో, మలింగ, సందకన్.

పిచ్, వాతావరణం

ఈ ఏడాది జరిగిన రెండు మ్యాచ్‌ల్లో ఇక్కడ 300కు పైగా పరుగులు నమోదయ్యాయి. ఈ మ్యాచ్‌లోనూ అలాంటి పరిస్థితే ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మధ్యాహ్నం చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.



సెమీస్‌లో సానియా జంటకు నిరాశ

ఒహాయో: సిన్సినాటి ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత క్రీడాకారుల పోరాటం ముగిసింది. మహిళల డబుల్స్‌లో సానియా మీర్జా–షుయె పెంగ్ (చైనా) జంట సెమీఫైనల్లో నిష్క్రమించగా... పురుషుల డబుల్స్‌లో రోహన్ బోపన్న–ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా) జోడీ క్వార్టర్ ఫైనల్లో ఓడిపోయింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌ల్లో సానియా–షుయె పెంగ్ జంట 4–6, 6–7 (4/7)తో సు వీ సెయి (చైనీస్ తైపీ)–మోనికా నికెలెస్కూ (రొమేనియా) ద్వయం చేతిలో ఓడిపోయింది. గంటా 33 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సానియా–షుయె పెంగ్‌లకు తమ ప్రత్యర్థి సర్వీస్‌ను 6 సార్లు బ్రేక్ చేసే అవకాశం లభించినా ఒక్కసారి మాత్రమే సఫలమయ్యారు. సానియా జంటకు 37, 278 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 23 లక్షల 91 వేలు)తోపాటు 350 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. బోపన్న–డోడిగ్ జోడీ 1–6, 7–6 (7/5), 7–10తో లుకాజ్ కుబోట్ (పోలాండ్)–మార్సెలో మెలో (బ్రెజిల్) ద్వయం చేతిలో పరాజయం పాలైంది. బోపన్న జంటకు 37, 250 డాలర్ల (రూ. 23 లక్షల 90 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 180 ర్యాంకింగ్ పాయింట్లు దక్కాయి.

దక్షిణాఫ్రికా ‘ఎ’ 258/5

పోట్చెఫ్‌స్ట్రూమ్: భారత్ ‘ఎ’ జట్టుతో శనివారం మొదలైన రెండో అనధికార టెస్టు మ్యాచ్‌లో తొలిరోజు దక్షిణాఫ్రికా ‘ఎ’ జట్టు రాణించింది. స్టీఫెన్ కుక్ (205 బంతుల్లో 98; 9 ఫోర్లు, 1 సిక్స్), ఎయిడెన్ మార్క్రమ్ (145 బంతుల్లో 74; 6 ఫోర్లు, 1 సిక్స్) కుదురుగా ఆడటంతో ఆట ముగిసే సమయానికి 91 ఓవర్లలో 5 వికెట్లకు 258 పరుగులు చేసింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్రస్తుతం క్రీజులో రమేలా (39 బ్యాటింగ్), ఫెలుక్‌వాయో (15 బ్యాటింగ్) ఉన్నారు. భారత స్పిన్నర్లు షాబాజ్ నదీమ్, కృష్ణప్ప గౌతమ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.

విండీస్ ఫాలోఆన్

బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో విండీస్ క్రికెట్ జట్టు కష్టాల్లో పడింది. ఓవర్‌నైట్ స్కోరు 44/1తో మూడో రోజు శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన విండీస్ జట్టు 47 ఓవర్లలో 168 పరుగులకే కుప్పకూలింది. బ్లాక్‌వుడ్ (76 బంతుల్లో 79 నాటౌట్; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీ సాధించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో అండర్సన్ మూడు వికెట్లు పడగొట్టగా... స్టువర్ట్ బ్రాడ్, రొలాండ్ జోన్స్ రెండేసి వికెట్లు తీసుకున్నారు. 346 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం పొందిన ఇంగ్లండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించకుండా... విండీస్ జట్టును ఫాలోఆన్ ఇన్నింగ్స్ ఆడాలని కోరింది. ఫాలోఆన్ ఇన్నింగ్స్ మొదలుపెట్టిన విండీస్ కడపటి వార్తలు అందే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 23 ఓవర్లలో 3 వికెట్లకు 64 పరుగులు చేసింది.



ముంబా రైడర్ అనూప్‌ను పట్టేసిన టైటాన్స్ ఆటగాళ్లు

టైటాన్స్ గెలిచిందోచ్

లక్నో: ప్రొ కబడ్డీ లీగ్‌లో 8 మ్యాచ్‌ల తర్వాత తెలుగు టైటాన్స్ జట్టు ఖాతాలో మరో విజయం చేరింది. ఈ లీగ్‌లోని తొలి మ్యాచ్‌లో నెగ్గిన టైటాన్స్... ఆ తర్వాత ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. ఇందులో ఏడింట ఓడిపోగా, ఒక మ్యాచ్ టైగా ముగిసింది. తాజాగా శనివారం జరిగిన పోరులో తెలుగు టైటాన్స్ 37–32 స్కోరుతో యు ముంబాపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టైటాన్స్ జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. డిఫెండర్ సోంబిర్ ప్రత్యర్థి రైడర్లను వణికించాడు. 8 టాకిల్ పాయింట్లు సాధించాడు. రైడింగ్‌లో రాహుల్ చౌదరి అదరగొట్టాడు. 20 సార్లు రైడింగ్‌కు వెళ్లిన అతను 13 పాయింట్లు చేశాడు. వీరిద్దరి ప్రతిభతో టైటాన్స్ జట్టు యు ముంబాను రెండు సార్లు ఆలౌట్ చేసింది. మిగతా వారిలో నీలేశ్ సాలుంకే, విశాల్ భరద్వాజ్ చెరో 3 పాయింట్లు సాధించారు. యు ముంబా జట్టులో రైడర్ అనూప్ కుమార్ (9) రాణించాడు. అనంతరం జరిగిన మరో మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్ 36–29తో యూపీ యోధ జట్టుపై విజయం సాధించింది. **నేడు జరిగే మ్యాచ్‌ల్లో పట్నా పైరేట్స్‌తో పుణేరి పల్టన్, యూపీ యోధతో జైపూర్ పింక్ పాంథర్స్ తలపడతాయి. ‘స్టార్ స్పోర్ట్స్–2’ చానల్ ఈ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.**

హోరాహోరీ పోరు జరగాలని...

సునీల్ గావస్కర్

టెస్టు మ్యాచ్‌ల్లో అలవోకగా ఓడిన శ్రీలంక జట్టు నుంచి వన్డేల్లో మాత్రం గట్టి పోటీ లభిస్తుందని భారత జట్టు భావిస్తోంది. తెల్ల బంతులతో బౌలర్లకు మ్యాచ్ ఆరంభంలో మినహా మిగతా ఓవర్లలో అంత మద్దతు ఉండే అవకాశాలు లేవు. ఫలితంగా బౌలర్లు వికెట్లు తీయడంకంటే పరుగులను నియంత్రించడంపైనే దృష్టి సారిస్తారు. కెప్టెన్లు కూడా బౌలర్ల సూచనలకు అనుగుణంగా ఫీల్డింగ్‌ను పెడతారు. కఠిన నిబంధనల కారణంగా బౌలర్లు ఎక్కువ బౌన్సర్లు వేయడానికి కూడా వెనుకాడతారు. ఈ అంశాలన్నీ టెస్టు మ్యాచ్‌లతో పోలిస్తే విభిన్న వ్యూహాలతో వన్డేల్లో ఆడాల్సి ఉంటుందని సూచిస్తాయి. బౌండరీలు కూడా దగ్గరగా ఉండటంతో గురి తప్పిన షాట్‌లు కూడా సిక్సర్లుగా వెళతాయి. వన్డేల్లో బ్యాట్స్‌మన్ వికెట్లకు దూరంగా జరిగి పేస్ బౌలింగ్‌లో షాట్‌లు ఆడినా ఎవరూ ఏమీ అనరు. అదే టెస్టుల్లో ఇలా చేస్తే మాత్రం పేస్ బౌలింగ్‌ను ఎదుర్కోలేకే ఆ బ్యాట్స్‌మన్ పక్కకు జరిగి ఆడాడని విమర్శలు చేస్తారు.

భారత్‌తో చివరిసారి చాంపియన్స్ ట్రోఫీలో వన్డే ఆడినపుడు శ్రీలంక 320 పరుగులకంటే ఎక్కువ లక్ష్యాన్ని కేవలం మూడు వికెట్లు కోల్పోయి అధిగమించి అద్భుత విజయం సాధించింది. ఆ మ్యాచ్ స్ఫూర్తితో వన్డే సిరీస్‌లో శుభారంభం చేయాలని లంక జట్టు భావిస్తోంది. టెస్టు సిరీస్‌తో పోలిస్తే వన్డే సిరీస్‌లో టీమిండియా పలు బౌలింగ్ మార్పులతో బరిలోకి దిగనుంది. అనుభవజ్ఞుడైన జస్‌ప్రీత్ బుమ్రాతోపాటు ఇతర బౌలర్లపై భారత్ ఆధారపడాల్సి ఉంటుంది. మళ్లీ భారత బ్యాట్స్‌మెన్ నుంచి భారీగా పరుగులు రావాల్సిన అవసరం ఉంది. టెస్టుల్లో ఓపెనర్‌గా వచ్చిన లోకేశ్ రాహుల్ వన్డేల్లో నాలుగో నంబర్ స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడని సెలక్టర్లు తెలిపారు. దీంతో బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు ఏమైనా చేయాలంటే కెప్టెన్ కోహ్లి ఆలోచించాలి. ఉదాహరణకు టాప్–3 బ్యాట్స్‌మెన్ అద్భుతంగా ఆడాక చివరి ఆరు ఓవర్లు మిగిలినపుడు అవుటైతే రాహుల్‌ను పంపించాలా? ధోనిని పంపించాలా? అనే విషయం కోహ్లి తేల్చుకోవాలి. రెండో వికెట్ పడ్డాక ఎవరు రావాలనే విషయంపై కోహ్లి నిర్ణయం తీసుకుంటాడా లేక చీఫ్ సెలక్టర్ ఆదేశాలను పాటిస్తాడా వేచి చూడాలి. మొత్తానికి టెస్టు సిరీస్ మాదిరిగా ఏకపక్షం కాకుండా వన్డే సిరీస్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగాలని కోరుకుంటున్నాను. టెస్టు సిరీస్‌లోనైతే లంక అన్ని విభాగాల్లో తేలిపోయింది. వన్డే సిరీస్‌లో ఎలా ఆడతారో చూడాలిక!

ఆనంద్‌కు ఎనిమిదో స్థానం

న్యూఢిల్లీ: సెయింట్ లూసియా ఓపెన్ బ్లిట్జ్‌చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ ఎనిమిదో స్థానంలో నిలిచాడు. పది మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య 18 రౌండ్‌ల పాటు అమెరికాలో జరిగిన ఈ టోర్నీలో ఆనంద్ ఒక గేమ్‌లో గెలిచి, 12 గేమ్‌లను ‘డ్రా’ చేసుకొని, మిగతా ఐదు గేముల్లో ఓడిపోయాడు. రష్యా దిగ్గజం గ్యారీ కాస్పరోవ్ తొమ్మిది పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచాడు. 13.5 పాయింట్లతో సెర్గీ కర్జాకిన్ (రష్యా) టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.

హారిక ఖాతాలో మూడో ‘డ్రా’

న్యూఢిల్లీ: అబుదాబి అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక మూడో ‘డ్రా’ నమోదు చేసింది. శుక్రవారం విశ్రాంతి దినం తర్వాత శనివారం ఒకే రోజు ఐదు, ఆరో రౌండ్ గేమ్‌లు జరిగాయి. ఇషా కరవాడే (భారత్)తో జరిగిన ఐదో గేమ్‌ను హారిక 16 ఎత్తుల్లో... ఆంటోనియో పజోస్ (స్పెయిన్)తో జరిగిన ఆరో గేమ్‌ను 20 ఎత్తుల్లో ‘డ్రా’గా ముగించింది.

ఒక్క ‘ద్రోణుడు’ తగ్గాడు!

- మిగతా అందరికీ కేంద్ర క్రీడా శాఖ ఆమోదం
- చివర్లో వచ్చిన బోపన్న, సంజితలకు నో చాన్స్
- ఈనెల 29న జాతీయ క్రీడా పురస్కారాల అందజేత



సాకేత్ మైనేని



జ్యోతి సురేఖ

న్యూఢిల్లీ: క్రీడా పురస్కారాల కమిటీ ప్రతిపాదనలకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. అయితే ఈ జాబితా నుంచి క్రిమినల్ కేసు ఎదుర్కొంటున్న పారా స్పోర్ట్స్ కోచ్ సత్యనారాయణను ద్రోణాచార్య నామినీ నుంచి తప్పించింది. రియో పారాలింపిక్స్ చాంపియన్, హైజంపర్ మరియప్పన్ తంగవేలు కోచ్ అయిన సత్యనారాయణ (కర్ణాటక) క్రిమినల్ పరువు నష్టం కేసు విచారణను ఎదుర్కొంటున్నారు. ఇదొక్కటి మినహా సీకే ఠక్కర్ నేతృత్వంలోని కమిటీ సిఫారసులన్నింటికీ కేంద్రం ఆమోదముద్ర వేసింది. దీంతో ‘అర్జున’ అవార్డు కోసం టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న మరో ఏడాది నిరీక్షించక తప్పదు. అఖిల భారత టెన్నిస్ సంఘం (ఐటా) నుంచి ఆలస్యంగా వచ్చిన అతని దరఖాస్తును, వెయిట్‌లిఫ్టర్ సంజిత చాను సిఫారసును క్రీడా శాఖ పక్కన బెట్టింది. నిజానికి నిర్ణీత గడువులోగా తమ పరిశీలనకే రాని వీరిద్దరిని అవార్డుల కమిటీ కూడా నామినేట్ చేయలేదు. అయితే బోపన్న కంటే జూనియర్ అయిన హైదరాబాదీ స్టార్ సాకేత్ మైనేని ‘అర్జున’కు ఎంపికవడంపై స్వల్ప వివాదం రేగినా... క్రీడా శాఖ భారత్ తరఫున 2014 ఇంచియోన్ ఆసియా క్రీడల్లో స్వర్ణం, రజతం నెగ్గిన సాకేత్ ఎంపికనే సమర్థించింది. ఆ మెగా ఈవెంట్ సమయంలో బోపన్న దేశానికి కాకుండా ఏటీపీ టూర్లకే ప్రాధాన్యమివ్వడంతో మూల్యం చెల్లించుకున్నాడు. కేంద్ర క్రీడాశాఖ కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ దీనిపై వివరణ ఇస్తూ ‘సాకేత్ దేశం గర్వించే విజయాలు సాధించాడు. బోపన్న కంటే తక్కువేమీ కాదు’ అని స్పష్టం చేశారు. ఈనెల 29న నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం రోజు ఈ అవార్డులను అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న: దేవేంద్ర జజారియా, సర్దార్ సింగ్.

అర్జున అవార్డీలు: జ్యోతి సురేఖ (ఆర్చరీ), సాకేత్ మైనేని (టెన్నిస్), ఖుష్బీర్ కౌర్, రాజీవ్ (అథ్లెటిక్స్), ప్రశాంతి (బాస్కెట్‌బాల్), దేవేంద్రో సింగ్ (బాక్సింగ్), పుజారా, హర్మన్‌ప్రీత్ కౌర్ (క్రికెట్), ఓయినమ్ బెంబెం దేవి (ఫుట్‌బాల్), చౌరాసియా (గోల్ఫ్), సునీల్ (హాకీ), జస్వీర్ సింగ్ (కబడ్డీ), ప్రకాశ్ నంజప్ప (షూటింగ్), ఆంథోనీ అమల్ రాజ్ (టేబుల్ టెన్నిస్), మరియప్పన్ తంగవేలు, వరుణ్ భటి (పారా అథ్లెటిక్స్), సత్యవర్త్ కడియన్ (రెజ్లింగ్).



లోధా సిఫారసులు అమలు చేయరా?

హెచ్‌సీఏ తీరుపై అజహరుద్దీన్ విమర్శలు

సాక్షి, హైదరాబాద్: లోధా కమిటీ సిఫారసులను హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అమలు చేయడం లేదని భారత మాజీ కెప్టెన్ మొహమ్మద్ అజహరుద్దీన్ మండిపడ్డారు. హెచ్‌సీఏలో నిత్యకృత్యమైన ఆర్థిక అవకతవకలు, నిధుల దుర్వినియోగంపై ఆయన విమర్శలు గుప్పించారు. మొయినుద్దౌలా గోల్డ్‌కప్ క్రికెట్ టోర్నీ కోసం ఎంపిక చేసిన హైదరాబాద్ జట్లలో ప్రతిభ గల కుర్రాళ్లను పక్కన బెట్టడం దారుణమన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అజహరుద్దీన్ మాట్లాడుతూ ‘ఇది చాలా విచారకరం. హెచ్‌సీఏ ‘ఎ’ డివిజన్ రెండు రోజుల లీగ్‌లలో మూడేసి సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌ను, ఐదేసి వికెట్లు తీసిన బౌలర్లను హైదరాబాద్ ఇరు జట్లకు ఎంపిక చేయలేదు. లోధా ప్యానెల్ సిఫారసుల ప్రకారం సెలక్టర్లుగా నియామకమైనవారికి కనీసం 25 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉండాలి. కానీ దీన్ని హెచ్‌సీఏ పాటించట్లేదు. పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయిన హెచ్‌సీఏను ప్రక్షాళన చేయాల్సిందే. సర్వోన్నత న్యాయస్థానం నియమించిన ‘లోధా’ సిఫారసులను అమలు చేయాలి’ అని అజహరుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ జనవరిలో జరిగిన హెచ్‌సీఏ ఎన్నికల బరిలోకి దిగేందుకు ఆయన విఫలయత్నం చేశారు. అయితే ఈ భారత మాజీ కెప్టెన్ వేసిన నామినేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. మరోవైపు అజహర్ విమర్శలపై హెచ్‌సీఏ అధ్యక్షుడు జి.వివేకానంద్‌ను సంప్రదించగా... ‘లోధా సిఫారసుల అమలు విషయాన్ని బోర్డు పరిపాలక కమిటీ (సీఓఏ) చూసుకుంటుంది. ఇది ఇప్పుడు కోర్టు పరిధిలోని అంశం. దీనిపై ఇంకా ఎక్కువ ఏమీ మాట్లాడలేను. ఆయన (అజహర్)కు ఏమైనా అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టుకు వెళ్లవచ్చు’ అని అన్నారు.


సాక్షి రౌండప్

హైదరాబాద్

ఆదివారం । ఆగస్టు । 20 । 2017


www.sakshi.com

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం, 2016 నాటికి దేశ వ్యాప్తంగా ఉన్న అనాథ బాలల సంఖ్య **1.1 కోట్లు.**



జ్వరానికి 'చేప మందు'

- మలేరియా వంటి వ్యాధులకు ఆరోగ్య శాఖ విరుగుడు
- దోమల గుడ్లను తినే గంబూషియా చేప
- మురికి కుంటలు, కాల్వల్లో పెంపకం
- ఇప్పటికే కొన్ని జిల్లాల్లో అమలు చేస్తున్న అధికారులు



సాక్షి, హైదరాబాద్: వర్షాకాలం వచ్చిందంటే చాలు జ్వరాలు పంజా విసురుతాయి. అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా డెంగీ, చికున్ గున్యా, మలేరియా జ్వరాలు విజృంభిస్తూనే ఉన్నాయి. దోమలను అరికట్టడమే ఈ సమస్యకు పరిష్కారమని భావించిన అధికారులు నూతన విధానాలను ఆచరణలో పెట్టనున్నారు. దోమల లార్వాల(గుడ్ల)ను తినే గంబూషియా చేపలను వైద్యారోగ్య శాఖ పెంచి, మురికి కుంటల్లో, కాలువల్లో వదులుతు న్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో దీన్ని అమల్లోకి తెచ్చింది. త్వరలోనే అన్ని జిల్లాల్లో అమలు చేసేందుకు చర్యలు చేపడుతోంది.

ఏటా 3,500 మలేరియా కేసులు..

రాష్ట్రంలో ఏటా 3,500 మలేరియా కేసులు నమోదవుతున్నాయి. 2017లో జనవరి నుంచి ఆగస్టు 19 వరకు 1,472 మలేరియా కేసులు నమోదయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే 400 కేసులు నమోదయ్యాయి. భూపాలపల్లి, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి.

ఎప్పటి నుంచో..

దోమల నివారణకు చేపలను వినియోగించడం మన దేశంలో 1928లో మొదలైంది. గంబూషియాను దోమల చేప (మస్కిటో ఫిష్)గా పిలుస్తారు. మురికి గుంటలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఇవి జీవిస్తాయి. ఒక గంబూషియా చేప తన జీవిత కాలంలో 1,200 గుడ్లు పెడుతుంది. మలేరియా విభాగం అంచనా ప్రకారం ప్రతి చేప రోజులో 360 గుడ్లు, లార్వాలను తింటుంది. దోమల గుడ్లు, లార్వాలు చేపలకు ఆహారం కావడం వల్ల కొత్త దోమలు వృద్ధి చెందవు. గంబూషియాలు అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ బతుకుతాయి. వర్షాకాలం మురికి గుంటలు, కాల్వల్లో ఉంటూ దోమల లార్వాలను తినేస్తూ మానవులకు మేలు చేస్తాయి.



తినడానికి పనికిరాని చేపలు..

గంబూషియా చేపలు చాలా చిన్నగా ఉంటాయి. ఆహారంగా తీసుకునే సైజులో ఉండవు. పర్యావరణ పరంగా గంబూషియా చేపలతో మేలు ఎక్కువ. ఈ చేపలు గరిష్టంగా మూడు అంగుళాలకు మించి పెరగకపోవడం వల్ల వీటిని ఆహారంగా తీసుకునేందుకు ఎవరూ ఇష్టపడరు. ఈ చేపల వల్ల దోమలకు తప్ప ఇతర జలచరాలకు ఎలాంటి నష్టం ఉండదు.

రాష్ట్రంలో మలేరియా కేసులు..	
2015	11,880
2016	3,575
2017 (ఆగస్టు 19 వరకు)	1,472



శ్రీవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

సాక్షి, తిరుమల: తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్పీ భట్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో ఆయన ఆలయానికి విచ్చేశారు. ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకున్నారు. తర్వాత శ్రీవారిని, వకుళమాతను దర్శించుకుని.. హుండీలో కానుకలు సమర్పించారు. జస్టిస్ భట్ వెంట చిత్తూరు జిల్లా జడ్జి దుర్గా ప్రసాద్, ప్రొటోకాల్ జడ్జి సన్యాసినాయుడు ఉన్నారు.

సాంకేతిక లోపంతో ఎయిర్ ఇండియా విమానం మళ్లింపు

శంషాబాద్ (రాజేంద్రనగర్): చెన్నై నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మళ్లించారు. శనివారం ఉదయం 10.10 గంటలకు చెన్నైలో బయలుదేరిన ఏఐ 430 విమానంలో సాంకేతిక లోపాన్ని గుర్తించడంతో విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మళ్లించారు. ఉదయం 11.45 గంటలకు శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానానికి మరమ్మతుల అనంతరం తిరిగి సాయంత్రం 4.40 గంటలకు ఇక్కడి నుంచి ఢిల్లీకి బయలుదేరింది. సుమారు నాలుగు గంటలకు పైగా ప్రయాణికులు శంషాబాద్ విమానాశ్రయంలోనే గడిపారు.

నేడు హైదరాబాద్ మారథాన్

- పీపుల్స్ ప్లాజా నుంచి బాలయోగి స్టేడియం వరకు
- 20 వేల మందికి పైగా రన్నర్స్ పాల్గొనే అవకాశం
- మారథాన్‌ను ప్రారంభించనున్న కేటీఆర్
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు



సాక్షి, హైదరాబాద్: ప్రతిష్టాత్మక హైదరాబాద్ మారథాన్‌కు సర్వం సిద్ధమైంది. ప్రజల్లో సమైక్యతా భావాన్ని, సామాజిక దృక్పథాన్ని, ఆరోగ్య స్పృహను పెంపొందించే లక్ష్యంతో తలపెట్టిన ఈ మారథాన్‌ను ఆదివారం నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజాలో నిర్వహించనున్నారు. జాతీయ, అంతర్జాతీయ రన్నర్స్‌తోపాటు వేలాది మంది హైదరాబాదీలు, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు పాల్గొనే ఈ వేడుకకు రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై పరుగును ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి పాల్గొంటారు. జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించే మారథాన్ ముగింపు కార్యక్రమంలో సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్య, హైదరాబాద్ మారథాన్ రేస్ డైరెక్టర్ అభిజీత్ మధ్నూకర్ పాల్గొంటారు. కార్పొరేట్ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ నిపుణులతో పాటు సుమారు 20 వేల మంది యువతీ, యువకులు మారథాన్‌లో పాలుపంచుకోనున్నారు. జీవితాన్ని ఉత్తేజితం చేసే, ఉత్సాహభరితంగా మార్చే ఈ పోటీల్లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని ప్రజల్లో స్ఫూర్తి నింపనున్నారు. అలాగే తాము ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించిన విజేతలు, నిజజీవిత హీరోలు మారథాన్‌కు సరికొత్త సొబగులు అద్దనున్నారు. మరోవైపు 40కి పైగా స్వచ్ఛంద సంస్థలు తమ లక్ష్యాలను మారథాన్ ద్వారా ప్రజలకు తెలియజేయనున్నాయి. అలాగే పలు రంగాల్లో సేవలందజేస్తున్న స్వచ్ఛంద సంస్థల సందేశాన్ని తెలుపుతూ పలువురు రన్నర్స్ మారథాన్‌లో ప్లకార్డులను ప్రదర్శిస్తారు. మారథాన్‌లో గెలుపొందే స్త్రీ, పురుషులకు మూడు విభాగాల నుంచి రూ.7.2 లక్షల ప్రైజ్‌మనీని అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరోవైపు మారథాన్ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.



మూడు విభాగాల్లో మారథాన్..

మారథాన్‌లో రకరకాల ఈవెంట్స్ ఉంటాయి. ఫుల్ మారథాన్, హాఫ్ మారథాన్, 10కే రన్‌గా మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. మొదట 42.2 కి.మీ. ఫుల్ మారథాన్ ఉదయం 5 గంటలకు ప్రారంభమవుతుంది. పీపుల్స్ ప్లాజా వద్ద మంత్రి కేటీఆర్ దీనిని ప్రారంభిస్తారు.

ఫుల్ మారథాన్ సాగేదిలా..

పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమయ్యే ఫుల్ మారథాన్.. ఎన్టీఆర్ రోడ్, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్, రాజ్‌భవన్ రోడ్, పంజాగుట్ట ఫ్లైఓవర్, బంజారాహిల్స్ రోడ్–2, కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, జూబ్లీహిల్స్ రోడ్–36, మాదాపూర్ పోలీస్‌స్టేషన్, సైబర్‌టవర్స్, మైండ్‌స్పేస్ సర్కిల్, బయోడైవర్సిటీ పార్క్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, ట్రిపుల్‌ఐటీ జంక్షన్, విప్రో సర్కిల్, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి జంక్షన్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మీదుగా జీఎంసీ బాలయోగి స్టేడియానికి చేరుకుని అక్కడ ముగుస్తుంది.

హాఫ్ మారథాన్ దారి ఇదీ..

ఇక 21.1 కి.మీ. మేర సాగే హాఫ్ మారథాన్ ఉదయం 6 గంటలకు పీపుల్స్‌ప్లాజా వద్ద ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి నెక్లెస్ రోడ్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్, రాజ్‌భవన్ రోడ్, పంజాగుట్ట ఫ్లైఓవర్, బంజారాహిల్స్ రోడ్–2, కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, జూబ్లీహిల్స్ రోడ్–36, మాదాపూర్ పోలీస్‌స్టేషన్, సైబర్‌టవర్స్, మైండ్‌స్పేస్ సర్కిల్, బయోడైవర్సిటీ పార్క్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, ట్రిపుల్‌ఐటీ జంక్షన్ నుంచి బాలయోగి స్టేడియానికి చేరుకుని ముగుస్తుంది.

హైటెక్స్ నుంచి 10 కె రన్..

హైటెక్స్ ఎక్స్‌పో గ్రౌండ్ వద్ద ఉదయం 7 గంటలకు 10కె రన్ ప్రారంభమవుతుంది. ఇక్కడి నుంచి సైబర్‌టవర్స్, మైండ్‌స్పేస్ సర్కిల్, బయోడైవర్సిటీ పార్క్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, ఐఐఐటీ జంక్షన్ మీదుగా బాలయోగి స్టేడియానికి చేరుకుంటుంది.

ఇక సులువుగా బీఎస్ఎన్ఎల్ సిమ్ యాక్టివేషన్

హైదరాబాద్: వినియోగదారుల సౌకర్యార్థం బీఎస్ఎన్ఎల్ సరికొత్త అవకాశాన్ని కల్పించనుంది. దేశంలో ఎక్కడ ఉన్నా కేవలం ఆధార్ నంబర్‌తో సిమ్ కార్డును యాక్టివేట్ చేసుకునే అద్భుత అవకాశాన్ని అందిస్తుంది. ఇతర రాష్ట్రాలకు చెందిన వినియోగదారులు ఆధార్ నంబర్‌తో ఈ– కేవైసీ ద్వారా సులువుగా కొత్త సిమ్ కార్డ్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

విక్రమ్‌గౌడ్‌కు బెయిల్



హైదరాబాద్: కాల్పుల డ్రామా ఆడి పోలీసులకు దొరికిపోయి చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి ముఖేశ్‌గౌడ్ తనయుడు విక్రమ్‌గౌడ్‌కు నాంపల్లి కోర్టు శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో విక్రమ్‌గౌడ్ శనివారం జైలు నుంచి విడుదలయ్యాడు.

సూర్యగ్రహణంతో భూకంపాలు.. సునామీలు



సాక్షి, విశాఖపట్నం: ఈ నెల 21వ తేదీన ఏర్పడబోయే సంపూర్ణ సూర్యగ్రహణం వల్ల భూకంపాలు, సునామీలు, టోర్నడోలు ఏర్పడే ప్రమాదముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. 1979 సంవత్సరం తర్వాత ఏర్పడనున్న అతి పెద్ద సూర్యగ్రహణం ఇదేనని వారు చెబుతున్నారు. ఈ సూర్యగ్రహణం అమెరికా, యూరప్, ఆఫ్రికా దేశాల్లో తప్ప భారత్‌లో కనిపించదని తెలిపారు. అమెరికాలో 21న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అంటే.. దాదాపు ఆరు గంటలపాటు ఈ గ్రహణం కొనసాగనుంది. సుదీర్ఘంగా గ్రహణం ఏర్పడటం వల్ల ఉపరితలంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు, మూడు డిగ్రీలు తగ్గుతాయని ఇప్పటికే వాతావరణ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇలా తగ్గినప్పుడు ఆయా ప్రాంతాల్లో టోర్నడోలు, భూకంపాలు, సునామీలకు ఆస్కారం ఉంటుందని వారు అంచనా వేస్తున్నారు. ఈ సంపూర్ణ సూర్యగ్రహణం అమెరికా తదితర ప్రాంతాల్లో పగటిపూట ఏర్పడటం వల్ల మనదేశంలో ఆ సమయానికి రాత్రి అవుతుంది. అందువల్ల ఈ సూర్యగ్రహణం మనకు కనిపించదని రిటైర్డ్ వాతావరణ అధికారి రాళ్లపల్లి మురళీకృష్ణ 'సాక్షి'కి చెప్పారు. అంతేగాక ఈ సూర్యగ్రహణ ప్రభావం మన దేశంపై ఉండబోదన్నారు. అందువల్ల పుకార్లను నమ్మవద్దని సూచించారు. దీని ప్రభావం అమెరికా, యూరప్‌లపైనే ఉండే అవకాశముం దన్నారు. ఇలాంటి సుదీర్ఘ సూర్యగ్రహణం మళ్లీ 2,500 సంవత్సరంలోనే ఏర్పడుతుందన్నారు. సోమవారం ఏర్పడబోయే సంపూర్ణ సూర్యగ్రహణం ప్రభావం మనుషులు, జంతువులు, వాతావరణంపై ఎలా ఉంటుందోనని నాసా పరిశోధనలు చేస్తోంద న్నారు. ఇప్పటికే అమెరికాలో సూర్యగ్రహణ ప్రభావంతో టోర్నడోల ప్రభావం మొదలైందని చెప్పారు.

హైదరాబాద్‌లో 7 కిలోల గంజాయి పట్టివేత

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఇద్దరు అనుమానాస్పద వ్యక్తుల నుంచి ఏడు కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు.. అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీబీఎస్ బస్టాండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరగడంతో వారిని పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వారివద్ద ఉన్న బస్తాలోంచి 7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ జ్ఞానేందర్‌రెడ్డి తెలిపారు. నిందితులు షేక్ మహ్మద్, ఇర్ఫాన్ అహ్మద్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా నల్లగొండ నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్నట్లు తెలిపారన్నారు. కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల అదుపులో మాజీ మావోయిస్టు శ్రీరాముల శ్రీనివాస్



శ్రీరాముల శ్రీనివాస్

కీసర: అక్రమ ఆయుధాల సరఫరా కేసులో మాజీ మావోయిస్టు శ్రీరాముల శ్రీనివాస్ అలియాస్ సుదర్శన్‌ను శనివారం సిద్దిపేటపోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. శ్రీనివాస్ తన భార్య విమలతో కలసి మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారంలోని ఇందిరా ప్రియదర్శిని కాలనీలో మూడేళ్లుగా నివాసం ఉంటున్నారు. మూడేళ్ల క్రితం ఖమ్మం జిల్లా వైరా వద్ద ఆ దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విడుదలైన అనంతరం నాగారంలో ఉంటూ కోర్టు వాయిదాలకు ఖమ్మం, తదితర ప్రాంతాలకు వెళ్లివస్తున్నారు. గతంలో అక్రమ ఆయుధాల సరఫరాకు సంబంధించి శ్రీనివాస్‌పై సిద్దిపేటలో కేసు నమోదైనట్లు సమాచారం. తాజాగా ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తన భర్తను సివిల్ డ్రస్‌లో వచ్చిన వ్యక్తులు తీసుకెళ్లారని, ఎందుకు తీసుకెళ్తున్నారని ప్రశ్నిస్తే పాత కేసు ఉందన్నారని విమల చెప్పారు. తన భర్తను పోలీసులే తీసుకున్నారా లేక ఇంకెవరైనా తీసుకెళ్లారా.. అనే విషయం అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె కోరారు. పోలీసులు అరెస్టు చేస్తే వెంటనే కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు.

ప్రేమోన్మాది ఘాతుకం

- ప్రేమను నిరాకరించిందని నిప్పంటించిన యువకుడు
- యువతి సజీవ దహనం.. రక్షించబోయిన తమ్ముడూ ఆస్పత్రిలో మృతి
- రైలుకింద పడి నిందితుడి ఆత్మహత్య.. ఏపీలోని విశాఖ జిల్లాలో దుర్ఘటన

మధురవాడ/భీమునిపట్నం (భీమునిపట్నం) : ఓ ప్రేమోన్మాది ఘాతుకం యువతి నూరేళ్ల జీవితాన్ని బుగ్గిపాలు చేసింది. ప్రేమకు నిరాకరించిందని పెట్రోలు పోసి తగులబెట్టిన యువకుడు ఆ తర్వాత రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కను రక్షించబోయిన మృతురాలి తమ్ముడు సైతం 80 శాతం కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మరణించాడు. ఈ దుర్ఘటన ఏపీలోని విశాఖపట్నం జిల్లా భీమిలి రూరల్ మండలం టి.నగరప్పాలెంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, భీమిలి పోలీసులు తెలిపిన వివరాలు..



రూప (ఫైల్)

మృతురాలు పొట్నూరు రూప (17) తగరపువలసలోని బాసర కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతోంది. అదే గ్రామానికి చెందిన పతివాడ హరిసంతోష్ ఆరు నెలలుగా ఆమె వెంట పడి ప్రేమించమని వేధిస్తున్నాడు. వేధింపులు మరీ ఎక్కువ కావడంతో రూప పెద్దలకు చెప్పింది. వారు వచ్చి సంతోష్‌ని హెచ్చరించి లెటర్ కూడా రాయించుకున్నారు. అయినా, మళ్లీ వెంట పడుతుండడంతో మూడు నెలల నుంచి కళాశాలకు వెళ్లడం మానేసింది. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటి దగ్గరకు వచ్చి ప్రేమించమని వాదనకు దిగాడు. రూప నిరాకరించడంతో పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యాడు. రూప అక్కడికక్కడే కాలి బూడిద కాగా.. రక్షించబోయిన రూప సోదరుడు ఉపేంద్ర (14) సైతం తీవ్రంగా గాయపడడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. 80 శాతం గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో మరణించాడు. మృతురాలి తండ్రి పొట్నూరు సూరిబాబు మొదటి భార్య చనిపోవడంతో రెండో వివాహం చేసుకున్నాడు. రూప, ఉపేంద్ర మొదటి భార్య పిల్లలు. వీరిద్దరూ నాన్నమ్మ అప్పచ్చమ్మ, తాత ఎల్లయ్య, చిన్నాన్నల దగ్గర ఉంటున్నారు. తండ్రి ట్రాన్స్‌పోర్టు లేబర్‌గా పనిచేస్తున్నాడు.

రైలుకింద పడి ప్రేమోన్మాది ఆత్మహత్య



హరి సంతోష్

ప్రేమించలేదని రూపపై పెట్రోల్ పోసి నిప్పంటించిన హరి సంతోష్ (19) అనంతరం భయాందోళనతో విజయనగరంలో రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను విజయనగరం కోర్టు సమీపంలో ఉండేవాడు. బతుకుదెరువు కోసం అతని కుటుంబం ఏడాది క్రితం తగరపువలస వచ్చింది. తండ్రి రమణ పరుపులు కుట్టే షాపులో పనిచేస్తున్నాడు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034,
Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Survey No. 127, Plot No. 12, Mallapur Village, Nacharam, Medchal District. Editor: V. Murali, Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.